www.ninadam.co.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం
21-1-2024
సంపుటి : 20 సంచిక : 132
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## రానున్న బడ్జెట్‌లో అయోధ్యకు పెద్దపీట

### ప్రత్యేక నిధులు కేటాయించే అవకాశం?



**న్యూఢిల్లీ,జనవరి 20 (నినాదం న్యూస్):** అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవం కోసం యావత్ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. జనవరి 22న ఆలయంలో రామ్ లల్లా విగ్రహ ప్రతిష్ఠాపనకు సన్నాహాలు తుది దశలో ఉన్నాయి. దాదాపు వారం రోజుల తర్వాత మోడీ ప్రభుత్వ 2

## అయోధ్యలో భద్రత కట్టుదిట్టం

ఉగ్రమూకల హెచ్చరికలతో మూడంచెల భద్రత



అయోధ్యలో రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం కోసం యావత్ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ప్రపంచమంతా ఆసక్తిగా గమనిస్తోంది. ప్రధాని మోదీ చేతుల మీదుగా 22న మధ్యాహ్నం ప్రాణ ప్రతిష్ఠ జరగనుంది. 2

# అయోధ్యకు కానుకల వెల్లువ

- అఫ్గాన్ కుబా నది నుంచి నీరు
- కాశ్మీర్ నుంచి కుంకుమపువ్వు
- అయోధ్యకు పలు దేవాలయాల నుంచి సహకారం
- మధుర, వారణాసి, ఉజ్జయినిల నుంచి ప్రసాదాలు
- ఇప్పటికే తిరుమల లడ్డూ ప్రసాదం చేరిక
- కంటోన్మెంట్ నుంచి ప్రత్యేక లడ్డు
- పంపించిన క్యాటరింగ్ యజమాని



రాముడి ప్రాణప్రతిష్ఠకు సర్వం సిద్ధమైంది. రామ్‌లల్లా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం నేపథ్యంలో తిరుమల, ఉజ్జయిని, వారణాసి ఆలయాలు కీలక నిర్ణయం తీసుకున్నారు. భక్తుల కోసం స్పెషల్ లడ్డులను సరఫరా చేస్తున్నాయి. ప్రస్తుతం అయోధ్య నగర ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఎక్కడ చూసిన ఒకటే మాటా.. ఒకటే బాటా. అందరి చూపు అయోధ్యలో కొలువుతీరబోతున్న ఆ రామయ్య మీదే ఉంది. ఈనెల 22న అయోధ్య రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ప్రారంభోత్సవానికి ఇప్పటికే అయోధ్య రామ మందిరం ముస్తాబైంది. ➤ మిగతా 2వ పేజిలో..

**అయోధ్య:** హైదరాబాద్‌లో తయారు చేసిన భారీ లడ్డూ అయోధ్యకు చేరుకుంది. హైదరాబాద్ కంటోన్మెంట్ పికెట్ ప్రాంతానికి చెందిన శ్రీరామ క్యాటరింగ్ సర్వీసెస్ యజమాని నాగభూషణం రెడ్డి, కృష్ణకుమారి దంపతులు శ్రీరాముడి కోసం ప్రత్యేకంగా 1265 కేజీల బరువు ఉన్న భారీ లడ్డును తయారు చేసిన సంగతి తెలిసిందే. ఈ లడ్డూ శనివారం తెల్లవా రుజామున అయోధ్యకు చేరుకుంది. క్యాటరింగ్ వ్యాపారంపై, తన ఫ్యామిలీపై రాముడి ఆశీస్సులు ఉన్నాయని, బ్రతికి ఉన్నంత కాలం రాముడి కోసం ప్రతి రోజు ఒక కేజీ లడ్డూ తయారు చేయాలని నిర్ణయించుకున్నట్లు నాగభూషణం తెలిపారు. తాము తయారు చేసిన లడ్డూలు నెల రోజులు వరకు పాడవకుండా ఉంటాయని తెలిపారు. ఈనెల 17వ తేదీన హైదరాబాద్ తాడుబంద్ లోని శ్రీ రామాంజనేయస్వామి దేవాలయం నుంచి శోభాయాత్రతో ప్రత్యేక వాహనంలో లడ్డూ అయోధ్యకు బయలుదేరింది. ఈ లడ్డూ యాత్రను హైదరాబాద్ లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు.

## రాష్ట్రంలో కరెంట్ బిల్లులు ఎవరూ కట్టవద్దు



- వందమీటర్ల లోతు పాతిపెట్టుడు సంగతి తరవాత
- ముందు వందరోజుల్లో హామీలు అమలు చేయండి
- సోనియా ఇంటికి బిల్లులు పంపండి
- డబుల్ ఇంజన్ అంటే అదానీ, ప్రధాని
- హైదరాబాద్, సికింద్రాబాద్ సమీక్షల్లో కెటిఆర్

**కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పినట్లుగానే ఉచిత విద్యుత్ కోసం డిమాండ్ చేయాలి. కరెంటు బిల్లులు అడిగితే అధికారులకు ముఖ్యమంత్రి మాటలను చూపించాలి. సోనియా గాంధీ బిల్లు కడుతుందని ముఖ్యమంత్రి ఎన్నికల అప్పుడు చెప్పిండు. కరెంటు బిల్లు ప్రతులను సోనియా గాంధీ ఇంటికి,10 జన్‌పథ్‌కు పంపించాలి. హైదరాబాద్ నగరంలో ఉన్న ప్రతి ఒక్క మీటర్‌కి గృహజ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ అందించాలి. గృహ జ్యోతి కార్యక్రమాన్ని వెంటనే అమలు చేయాలి.. ఇందులో కిరాయి ఇండ్లలో ఉండే వాళ్లకు కూడా ఉచిత విద్యుత్ ఇవ్వాలి.** ➤ 2వ పేజిలో..

బీఆర్‌ఎస్‌ను వందమీటర్ల లోపల బొంద పెడ్తానన్న సీఎం రేవంత్ రెడ్డిపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విరుచుకుపడ్డారు. తెలంగాణ తెచ్చినందుకా.. తెలంగాణను అభివృద్ధి చేసినందుకా లేక మిమ్మల్ని, మీ దొంగ హామీలను ప్రశ్నిస్తున్నందుకా అని నిలదీశారు. వందమీటర్ల లోపల బీఆర్‌ఎస్‌ను బొంద పెట్టే సంగతి తర్వాత చూసుకుందాం కానీ, వంద రోజుల్లో నెరవేరుస్తామన్న హామీల సంగతేంటి రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు.

## కెసిఆర్ పులి కాదు.. దాక్కున్న పిల్లి

- కెటిఆర్ ఫ్యామిలీ పోటీచేసినా ఒక్క సీటు గెల్వరు
- టికెట్లు అమ్ముకున్న చరిత్ర బిఆర్ఎస్‌ది
- మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆరోపణలు



2

## పులి బయటకు వస్తే...
# బోనులో పడేస్తాం

- బిఆర్ఎస్‌ను బొందపెట్టి తీరుతాం
- కెటిఆర్ వ్యాఖ్యలపై రేవంత్ గట్టి కౌంటర్
- సకల సమస్యలకు ప్రజాస్వామ్యమే పరిష్కారం
- భారతీయ మూలాలున్న ఎంపీలతో రేవంత్ భేటీ
- పలు సమస్యలపై వారితో చర్చించిన సిఎం



**వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను మరింతగా బొందపెట్టడం ఖాయమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్కసీటు కూడా నెగ్గే ఛాన్స్ లేదని లండన్ పర్యటనలో ఉన్నారు. అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి గట్టి కౌంటర్ ఇచ్చారు. పులి బయటికొస్తుందని ఇటీవల వ్యాఖ్యలు చేసిన కేటీఆర్‌కు రేవంత్ రెడ్డి తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. పులి బయటికి వస్తే బోనులో వేసి చెట్టుకు వేళాడదీస్తామని రేవంత్ వ్యాఖ్యలు చేశారు.**

**హైదరాబాద్, జనవరి 20 (నినాదం న్యూస్) :** తెలంగాణకు పెట్టుబడులు తీసుకురావడంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతం లండన్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలోనే శుక్రవారం పలు కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఆ తర్వాత అక్కడ ఉన్న తెలంగాణ వ్యక్తులు, కాంగ్రెస్ అభిమానులతో రేవంత్ భేటీ అయ్యారు. ఆ నేపథ్యంలోనే రేవంత్ రెడ్డి లోక్‌సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ చుద్దామన్నా కూడా కనిపించదని వ్యాఖ్యా నించారు. అంతేకాదు వచ్చే అసెంబ్లీ ఎన్నికల సమయానికి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ గుర్తే ఉండదని రేవంత్ అన్నారు. కేసీఆర్‌ను పులితో పోల్చిన కేటీఆర్ వ్యాఖ్యల నేపథ్యంలో రేవంత్ రెడ్డి లండన్ వేదికగా స్పందించారు. ఒక్క ఎన్నిక విషయంలోనే బీఆర్ఎస్ నేతలు బొక్కబోర్లా పడ్డారని ఎద్దేవా చేశారు. అయినప్పటికీ బీఆర్ఎస్ నేతలకు మాత్రం ఆహంకారం తగ్గలేదన్నారు. వారి గర్వం, అహంకారం తగ్గించే బాధ్యత తనదేనని రేవంత్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమిపాలైన తర్వాత వారికి భయం పట్టుకుని ఇలా మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. లండన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి భారతీయ మూలాలున్న బ్రిటిష్ పార్ల మెంట్ మెంబర్లను కలుసుకున్నారు. చారిత్రాత్మకమైన వెస్ట్ మినిస్టర్ ప్యాలెస్ లో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'భారత్, బ్రిటన్ మధ్య బలమైన బంధాలలో ఒకటైన ప్రజా స్వామ్యం. ఇప్పుడు ప్రపంచం ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్యాన్ని పటిష్టపరచడమే అత్యవసరం...'అన్నారు. వెస్ట్ మినిస్టర్ ప్యాలెస్ ను యునెస్కో 1016 సంవత్సరంలోనే ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తించింది. ఈ చారిత్రక భవనంలో జరిగిన సమావేశంలో లేబర్ ఎంపీ వీరేంద్ర శర్మతో పాటు మరో ఏడుగురు ఎంపీలు, ఉన్నత స్థాయి అధికారులు పాలొ న్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, నేడు ప్రపంచం అనేక సవాళ్లను ఎదుర్కొం టోంది. హింస, ఉగ్రవాదం, ప్రజల హక్కుల హరణ, ప్రజాస్వామ్యంపై దాడి లాంటి సమస్యలను ప్రపంచం ఎదుర్కొంటోంది. కేవలం ప్రజాస్వామ్యం ద్వారా ప్రజలను శక్తిమంతులను చేయటమే అసలైన పరిష్కారం అని అన్నారు. ఇరు దేశాల మధ్య చారిత్రక సంబంధాలను ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు. 'ఒకప్పుడు మీ దేశం మా దేశాన్ని పరిపాలించింది. మా కాంగ్రెస్ పార్టీనే మీకు వ్యతిరేకంగా పోరాడింది. అప్పుడు మహాత్మగాంధీ ఎంచుకున్న సత్యం, అహింస, న్యాయ పోరాటమే మీ దేశానికైనా మా దేశానికైనా ఇప్పటికీ మార్గదర్శకాలు...అన్నారు. 'నాది గ్రామీణ ప్రాంతం.నేను సామాన్య రైతు బిడ్డను. కేవలం ప్రజాస్వామ్యం వల్లనే నేను ఈ స్థాయికి చేరుకున్నాను. నేనున్న కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య భావనను నరనరాన జీర్ణించుకున్న పార్టీ. నాకు ఈ అవకాశం వచ్చినట్లే.. దేశంలో ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందే అవకాశం ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేస్తేనే సాధ్యమవుతుందని అన్నారు.

## ఈనెల 25న జాతీయ ఓటరు దినోత్సవం

- అదేరోజు జెఎన్‌టియులో అవగాహన సదస్సు
- ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ తమిళిసై హాజరు
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ వెల్లడి



**హైదరాబాద్, జనవరి 20 (నినాదం న్యూస్) :** రాష్ట్రంలో ఈనెల 25 వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం జరపడానికి తగిన ఏర్పాట్లు చేయాలని అన్ని రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులను, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారులను, జిల్లాల ఎన్నికల అధికారులను కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. 14 వ జాతీయ ఓటర్ల ➤ 2వ పేజిలో..

## భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రింగ్‌రోడ్డు

- వివిధ శాఖలకు బడ్జెట్ కేటాయింపులపై సమీక్ష
- వార్షిక బడ్జెట్ సన్నాహక సమావేశాల్లో భట్టి వెల్లడి



2

## కాంగ్రెస్ వైపు ఎంఐఎం మొగ్గు ?

- లండన్‌లో సిఎం రేవంత్‌తో అక్బరుద్దీన్ భేటీ
- రాజకీయ చర్చకు దారితీస్తోన్న సమీకరణాలు



**హైదరాబాద్, జనవరి 20 (నినాదం న్యూస్) :** పార్లమెంట్ ఎన్నికలకు ముందు తెలంగాణ రాజకీయాలు మారుతున్నాయి. లండన్ పర్యటనలో ఉన్న సిఎం రేవంత్‌రెడ్డిని ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ కలవడం రాజకీయంగా చర్చకు దారితీస్తోంది. సీఎం రేవంత్ రెడ్డితో అక్బరుద్ధిన్ భేటీ కావడం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. లండన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డిని అక్బరుద్ధిన్ కలవడం పట్ల రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. బొటాబోటీ మెజార్టీ ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడైనా కూలిపోవచ్చంటూ ప్రతిపక్షాలు హెచ్చరిక ➤ మిగతా 2వ పేజిలో..

## తమిళనాడులో ప్రధాని ఆలయ సందర్శన

### శ్రీరంగంలో గజరాజు ఆశిస్సులు తీసుకున్న మోడీ



**చెన్నై:** ప్రధాని మోడీ తమిళనాడు పర్యటనలో పలు ఆలయాలను సందర్శించారు. తమిళనాడులోని తిరుచిరాపల్లిలో ప్రధాని మోదీ పర్యటనలో ఇవాళ ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. జనవరి 22న అయోధ్య రాములోరి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ముందు తిరుచిరాపల్లిలోని శ్రీ రంగనాథ స్వామి ఆశీర్వాదానికి వచ్చా రు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అక్కడే ఉన్న ఆండాళ్ అనే గజరాజుకి ప్రధాని మేత తినిపించారు. అనంతరం గజరాజు ప్రధానిని ఆశీర్వదించింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## ప్రజలకు ఏం కావాలో తెలుసుకునే ప్రయత్నం

- ప్రజాపాలన దరఖాస్తులను అందుకే తీసుకుంటున్నాం
- కలెక్టరేట్‌లో అభివృద్ధి పనులపై మంత్రుల సమీక్ష



**హనుమకొండ, జనవరి 20 (నినాదం న్యూస్) :** ప్రజలకు ఏం కావాలో తెలుసుకునేందుకే ప్రజాపాలన దరఖాస్తులను తీసుకున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అభివృద్ధి పనులపై నియోజకవర్గాల వారీగా చర్చించారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖలతో కలిసి కలెక్టరేట్‌లో వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేపట్టిన ప్రాజెక్టులపై చర్చించామన్నారు. ప్రభుత్వ హామీలు, వాటి స్టేటస్‌పై అధికారులతో సమీక్షించినట్లు తెలిపారు. ప్రధానంగా ఇరిగేషన్‌పై దృష్టి సారించామన్నారు. డబుల్ బెడ్రూం స్కీమ్ ➤ 2వ పేజిలో..

## రాష్ట్రంలో కొనసాగిన ఆలయాల పరిశుభ్రత

- హనుమాన్ ఆలయంలో తమిళసై శుభ్రత
- భాగ్యలక్ష్మి ఆలయంలో కిషన్ రెడ్డి సతీమణి పరిశుభ్రత



**హైదరాబాద్, జనవరి 20 (నినాదం న్యూస్) :** అయోధ్య ప్రతిష్టాపన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని మోడీ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రంలో ఆలయాల శుభ్రత కొనసాగుతోంది. ఇప్పటికే బిజెపి నేతలు ఆలయాలను శుభ్రం చేశారు. తాజాగా ➤ 2వ పేజిలో..

### ప్రాజెక్టులు అప్పగిస్తామని
## ఎక్కడా చెప్పలేదు

మరోమారు స్పష్టం చేసిన మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్, జనవరి 20 (నినాదం న్యూస్) :** కేఆర్ఎంబీ బోర్డుకి ప్రాజెక్టులు ఇస్తామని తామెక్కడా చెప్పలేదని మరోమారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రాజెక్టుల విషయంతో తప్పు చేసినట్లు బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తుందని విమర్శించారు. పదేళ్లలో కృష్ణా రివర్ వాటర్ రాష్ట్రానికి ఎందుకు తగ్గిందని ప్రశ్నించారు. తెలగాణకు గ్రావిటీ ద్వారా రావాల్సిన నీటిని బీఆర్ఎస్ డైవర్ట్ చేసిందన్నారు. కృష్ణా నీటిని ఏపీ తరలించుకుపోతే బీఆర్ఎస్ నోరు మెదపలేదన్నారు. 8 నుంచి 10 టీఎంసీల నీటిని ఏపీ తరలించుకు పోతే ఎందుకు స్పందించలేదన్నారు. కేవలం 2 టీఎంసీల నీటి కోసం ప్రభుత్వం ➤ 2వ పేజిలో..

# మహిళల సంక్షేమానికి సంపూర్ణ సహకారం

**33 మంది మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ**
**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**సంగారెడ్డి ప్రతినిధి జనవరి 20 (నినాదం న్యూస్):** పటాన్ చెరువు నియోజకవర్గ పరిధిలోని మహిళల ఆర్థిక అభ్యున్నతికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని 10వార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ సొంత నిధులతో కొనుగోలు చేసిన 33 కుట్టుమిషన్లను మహిళలకు పంపిణీ చేశారు. స్థానిక మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి సొంత నిధులతో కొనుగోలు చేసిన 3ఆటోలను యువకులకు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలోఎమ్మెల్యే గూడెం



మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి నియోజకవర్గ ఎమ్మెల్యేగా విజయం సాధించామన్నారు. ప్రజల ఆశ యాలు ఆకాంక్షలకు అనుగుణంగా కార్యక్ర మాలు రూపొందిస్తున్నామని తెలిపారు. మహిళా సంక్షేమానికి హామీలు గుప్పించి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ వాటి అమలుకు సత్వరమే చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కౌన్సిలర్ శ్రీశైలం, బి ఆర్ ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, సీనియర్ నాయకులు మల్లా రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీపాల్, చెన్న రెడ్డి, వడ్డెర సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో అంతర్గత శక్తులను వెలికి తీయడమే టాలెంట్ టెస్ట్ ఉద్దేశం

**బండారు నరేందర్**



**కేసముద్రం జనవరి 20 (నినాదం న్యూస్)** శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వల యందు తెలంగాణ గణిత ఫోరం,విద్యాశాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ గణిత ఫోరం కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు తండ సదానందం అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా కల్వల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ హాజరై ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించారు. మండలంలోని మోడల్ స్కూల్ మరియు ఎనిమిది ఉన్నత పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్నారు. ఈ టాలెంట్ టెస్టులో తెలుగు మీడియం ప్రథమ స్థానం జి చరణ్ జడ్పిహెచ్ఎస్ తాళ్లపూస పెల్లి, ద్వితీయ స్థానం డి.సాయి చరణ్ జెడ్పిహెచ్ఎస్ పెనుగొండ మరియు తృతీయ స్థానం బి నందిని జెడ్పిహెచ్ఎస్కే సముద్రం స్టేషన్ పొందారు. ఇంగ్లీష్ మీడియం నుండి. ప్రథమ స్థానం ఏ. ఆశ్రిత జడ్.పి.హెచ్.ఎస్ కేసముద్రం స్టేషన్ ద్వితీయ స్థానం కే హారిణి జడ్పిహెచ్ఎస్ కల్వల మరియు తృతీయ స్థానం జై వర్షిత జడ్పిహెచ్ఎస్ పెనుగొండ పొందారు . వీరికి బహుమతి ప్రధానోత్సవం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో నరేందర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఉపయోగపడే విధంగా టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు గణితం పట్ల ఆసక్తితో ఇష్టపడి సాధన చేస్తే జీవితంలో రాణించగలుగుతారని, చక్కటి ప్రణాళికతో చదువుకోవాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో టిఎంఎఫ్ కోశాధికారి ఆకుల మధు, ఉపాధ్యక్షులు కె రమేష్ , సలహాదారుడు ఎం ఏకాంబరం, ఎం బీముడు, అరుణ కుమారి, జి వెంకటగిరి మరియు సీనియర్ పాఠశాల ఉపాధ్యాయులు వెంకటరమణ నర్సయ్య పాఠశాల ఉపాధ్యాయ బృందం, సి ఆర్ పి ఉదయ్, ఆఫీస్ సబార్డినేట్ యు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ పార్థివదేహానికి మాజీమంత్రి ఎర్రబెల్లి నివాళి

**అన్ని విధాల సురేష్ కుటుంబానికి అండగా ఉంటా.**





**పాలకుర్తి (తొర్రూరు) జనవరి 20 (నినాదం న్యూస్):** తొర్రూరు డివిజన్ కేంద్రంలో గత పది సంవత్సరాలుగా నిరుపేదల సమస్యలను తన కలంతో బహిర్గతం చేస్తూ నిరుపేదల పక్షపాతిగా, నిస్వార్థ సేవకు నిదర్శనంగా, మృదుస్వభావిగా పేరు గడించిన తొర్రూరు వర్కింగ్ జర్నలిస్ట్ బోగోజు సురేష్ శనివారం గుండెపోటుతో అకాల మరణం చెందగా పలువురు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి బోగోజు సురేష్ పార్థివదేహాన్ని తొర్రూరు పట్టణ కేంద్రంలో మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సందర్శించి పూలమాలతో ఘన నివాళి అర్పించారు. మాజీ మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ.. బోగోజు సురేష్ నిత్యం ప్రజా సమస్యలపై వెనుకంజ వెయ్యకుండా తన కలంతో గలమెత్తిన నిస్వార్థ విలేఖరి అని కొనియాడారు. అతని అకాల మరణం నిస్వార్థ వర్కింగ్ జర్నలిస్టులకు, నిరుపేద ప్రజలకు తీరని లోటని, సురేష్ అకాల మరణం తనను కలచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీమంత్రి దయన్న సురేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, అకాల మరణం పొందిన సురేష్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ.. వారి కుటుంబ సభ్యులకు నా పరంగా, బిఆర్ఎస్ పార్టీ పరంగా ఎల్లవేళలా అండగా ఉంటామని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో జెడ్పి ఫ్లోర్ లీటర్ మంగళపల్లి శ్రీనివాస్, ఎంపీపీ అంజయ్య, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, నాయకులు తదితరులు ఉన్నారు.

# మనసు నియంత్రణతోనే జీవితంలో విజయం

**ఐఐటి ప్రొఫెసర్ గజేంద్రనాథ్ చౌదరి**






**సదాశివపేట డిసెంబర్ 20(నినాదం న్యూస్):** మనసు నియంత్రణతోనే జీవితంలో విజయం సాధిస్తారని హైదరాబాద్ ఐఐటి ప్రొఫెసర్ డాక్టర్ గజేంద్రనాథ్ చౌదరి అన్నారు. శనివారం ఎంజి బ్యాంకేట్ హాల్లో ఉజ్వల కళాశాల విద్యార్థిని విద్యార్థులకు పీస్ ఆఫ్ మైండ్, గోల్ సెట్టింగ్ అనే అంశంపై వ్యక్తిత్వ వికాస సూచనల కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి గజేంద్రనాథ్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మనసు నియంత్రణ మన అలవాట్లు, మనం చేసే సాంగత్యమే మన జీవిత గమ్యాన్ని నిర్ణయిస్తుందని, విద్యార్థులు ఎప్పుడు ఒకరితో మరొకరిని పోల్చుకోకూడదన్నారు. విద్యార్థి దశలోనే కలలను ఏర్పంచుకోవాలన్నారు, పలు సలహా సూచనలు చేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు రఘు వర్ధన్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, నీలకంఠం, కరస్పాండెంట్ పోల వెంకటేశం, లెక్చరర్లు చంద్రశేఖర్, గంగయ్య, సునీత,వరలక్ష్మీ, ప్రియాంక, రాజు, శ్రీకాంత్, ప్రవీణ్, సంగమేశ్వర్ రెడ్డి, నర్సింలు, గడిల గణేశం, ముస్కాన్ పాల్గొన్నారు.

# క్రీడాకారులకు సముచిత గౌరవం దక్కాలి

**ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు**

**సిర్పూర్, జనవరి 19(నినాదం న్యూస్):** క్రీడాకారులకు సముచిత గౌరవం దక్కాలని సిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని కాగజ్నగర్ మండలం ఈజ్ గాం విలేజ్ నంబర్ – 13 లో శుక్రవారం సాయంత్రం ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాబంధు పాల్వాయి పురుషోత్తం రావు స్మారక క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లా దుతూ సమాజంలో క్రీడాకారులకు ప్రోత్సాహం అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. యువకులు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉన్నత చదువుతో పాటు ఉద్యోగాలలో రాణించి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని సూచించారు. ఈ పోటీలలో విలేజ్ నంబర్ – 13 టీం ప్రథమ, విలేజ్ నంబర్ – 2 టీం ద్వితీయ స్థానాలలో



గెలుపొందగా విజేతలకు ఎమ్మెల్యే బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
మంగమ్మతోట బ్రాంచ్-04723, కోర్ట్ వెనుక, మంగమ్మతోట, సిద్దిపేట్, తెలంగాణ-502103

**జప్తు చేయబడిన కార్ల ఇ-వేలం**

క్రింద తెలిపిన మా రుణగ్రహీతల కార్లను "ఎక్కడ ఎలా ఉన్నదో అది అలానే, అక్కడ ఏమున్నదో అదే మరియు అక్కడ ఏది ఉంటే అదే" నిబంధనపై ఇ-వేలము వేయుట కొరకు ఇ-కొటేషన్లు కోరబడుతున్నారు. రుణగ్రహీతలు నెలసరి వాయిదాలు చెల్లించుటలో విఫలమైనందున బ్యాంకు వారు కార్లను జప్తు చేసి వాటిని **తేది: 25.01.2024న ఆన్‌లైన్** ద్వారా వేలం నిర్వహించబడును.

| క్ర. సం. | రుణగ్రహీత పేరు ఖాతా నెం. & బ్రాంచ్ పేరు | కార్ల వివరణ, రిజిస్ట్రేషన్ నెంలు./ మోడల్/తిరిగిన కి.మీ.లు | రిజర్వుధర & ధరావత్తు | వేలము సమయం | కార్లవివరములు సంప్ర. నెంలు. |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీమతి రవింద్ర కృష్ణవేణి ఖతా నెం. 35957376294 బ్రాంచ్: మంగమ్మ తోట | RENAULT DUSTER RXZ DCI-85 PS (HSRAWE) BSIV/ TS360013/2016/ DIESEL/ Chassis No: MEEHSRAWEG6004953 | రూ. 2,80,000/- & రూ. 28,000/- | 11.30 AM To 12.00 PM | 9553204444 హస్విత మేనేజిమెంట్ సర్వీసెస్ |

ఇ-వేలము యొక్క నియమనిబంధనలు: 1) పైన తెలిపిన ఇ-వేలమును "ఎక్కడ ఎలా ఉన్నదో అది అలానే", "అక్కడ ఏమున్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే పద్ధతిన" "ఆన్‌లైన్" ద్వారా నిర్వహించబడును. సదరు వేలమును బ్యాంకు వారి ఆమోదిత సర్వీసు ప్రొవైడరు మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ ధరణి కృష్ణ (9948182222) వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా ఇ-వేలం నిర్వహించబడును. ఆన్‌లైన్ ఇ-వేలము బిడ్ ఫారమ్ (అనుబంధము-2, అనుబంధము-3) డిక్లరేషన్ ఆన్‌లైన్ వేలం అమ్మకం సాధారణ నిబంధనలు మరియు షరతులు కలిగిన ఇ-వేలము టెండరు డాక్యుమెంట్ https://www.bankeauctions.com నందు లభించును. 2) అధీకృత అధికారికి తెలిసిన సమాచారం ప్రకారము చరాస్తులపై ఎటువంటి తాకట్టు రుణభారములు లేవు అయినప్పటికీ ఔత్సాహిక బిడ్డర్లు చరాస్తి యొక్క రుణమునకు సంబంధించి బిడ్ దాఖలుకు పూర్వమే చరాస్తులపై ప్రభావితముగు క్లెయిములు/హక్కులు/బకాయిలపై వారంతట వారే క్షుణ్ణంగా విచారించుకొనవలెను. ఇందుకు సంబంధించి ఇ-వేలము ప్రకటనపై బ్యాంకు వారు ఎటువంటి హామీలకు కట్టుబడరని గమనించగలరు లేదా ఎటువంటి వినతులకు తావులేదు. బ్యాంక్‌కు తెలిసి లేక ప్రస్తుతమున్న మరియు భవిష్యత్ రుణములతో చరాస్తులు అమ్మబడును. అయినప్పటికీ ఏవైన థర్డ్ పార్టీ క్లెయిములు/హక్కులు/బకాయిలపై అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ బాధ్యత వహించరు. 3) రిజర్వు ధరలో 10% మొత్తమును **"బిఎం ఎస్‌బిఐ మంగమ్మ తోట, సిద్దిపేట్"** వారి పేరున **తేది: 24.01.2024న సా. 04.00 గం॥లలోగా (డిడి) డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించవలెను.** విజయవంతమైన బిడ్డరు మిగిలిన మొత్తమును పైన తెలియజేయబడిన ఖాతాకు అదే రోజున వేలము ముగిసిన వెంటనే అమ్మకం ధరను చెల్లించవలెను. లేనిచో ఇప్పటికే చెల్లించిన బయానాను స్వాధీనము చేసుకొనబడును మరియు సదరు చరాస్తిని తిరిగి వేలం వేయుటకు బ్యాంక్‌కు పూర్తి స్వేచ్ఛ కలిగియుండును. 4) సదరు అమ్మకము బ్యాంకు వారు సూచించిన రూల్స్/నిబంధనలకు లోబడి అంతేగాక మందస్తుగా ఎటువంటి కారణం తెలుపకుండా అన్నియు/ఏదైనా ఆఫర్లను స్వీకరించుట లేదా నిరాకరించుటకు బ్యాంకుకు పూర్తి హక్కు కలదు. 5) ఎటువంటి కారణం తెలుపకనే విజేత బిడ్డర్‌ను ప్రకటించే ముందు ఏ సమయంలోనైనా వేలం ప్రక్రియను/టెండరును రద్దు చేయు స్వేచ్ఛ బ్యాంక్‌కు కలదు. 6) అన్ని అవసరమైన పత్రములను విజేత బిడ్డరుకు అతని పేరు మీద బ్యాంక్ వారు వాహనమును బదిలీ చేయుదురు. 7) **వాహనములను తేది: 24.01.2024 వరకు ప్రదర్శించబడును.** 8) రిజర్వు ధర రూ. 5,00,000/- వరకు బిడ్ ఇంక్రిమెంట్ రూ. 2,000/-గా ఉండును & రిజర్వు ధర రూ. 5,00,000/- మించినచో బిడ్ ఇంక్రిమెంట్ రూ. 5,000/-గా ఉండును. 9) వేలము యొక్క వ్యవధి అరగంట సమయముతో ప్రతి 5 ని॥లకు ఒకసారి అపరిమితంగా పొడిగించబడును. 10) వేలములో పాల్గొనుటకు వినతి పత్రము/కెవైసి పత్రములు/ధరావత్తు చెల్లింపు ధృవీకరణ పత్రములు మొ॥నవి దాఖలు/అప్‌లోడింగ్ **కొరకు తేది: 24.01.2024న సా. 04.00 గం॥లలోగా** దాఖలు చేయవలెను.
**గమనిక: పార్కింగ్ చార్జీలు కొనుగోలుదారులు మాత్రమే (రూ. 60,000/-) భరించవలెను.**

తేది: 20.01.2024, ప్రదేశం: సిద్దిపేట్, సం/- బ్రాంచ్ మేనేజర్; స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్
2వ అంతస్తు, టిఎస్ఆర్టిసి బిల్డింగ్, కమ్యూటర్స్ ఎమినిటీ సెంటర్, కోఠి, హైదరాబాద్-500095, తెలంగాణ, టెలిఫోన్: 040-24651352/1325, ఇ-మెయిల్: sbi.05172@sbi.co.in

**స్వాధీనతా నోటీసు (రూల్)-8 (1)**
**స్థిరాస్తి కొరకు**

**రుణగ్రహీత/హామీదారు పేరు & చిరునామా: 1) శ్రీ సుగ్గాల సాయి కుమార్, తండ్రి: శ్రీ సుగ్గాల శేఖర్ రావ్, చిరునామా:** వెస్టన్ ప్లాజా, ఎ-208, ఓయు కాలనీ, గోల్కొండ, హైదరాబాద్-500008. **ఆఫీసు:** ఇ.నెం. 8-4-544/1/13, శంకర్‌లాల్‌నగర్, ఎర్రగడ్డ, హైదరాబాద్-500018. **ఆస్తి చిరునామా:** ఫ్లాట్ నెం. 209, వెంకట కళ్యాణ రెసిడెన్సీ, ఫ్లాట్ నెంబర్లు 1,2,3 & 4, సర్వే నెం. 50/2, హైదర్‌నగర్ గ్రా॥, కూకట్‌పల్లి మం॥, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఫోన్ నెం. 8801044886, 9849378664. **(2) శ్రీమతి గంగిశెట్టి లక్ష్మి లావణ్య, భర్త: సుగ్గాల సాయి కుమార్, చిరునామా:** వెస్టన్ ప్లాజా, ఎ-208, ఓయు కాలనీ, గోల్కొండ, హైదరాబాద్-500008. **ఆఫీసు:** బిఎ కంటినమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, బిల్డింగ్ 5ఎ, రహేజ ఐటి పార్క్, మైండ్ స్పేస్, హైటెక్‌సిటీ, మాదాపూర్, హైదరాబాద్-500081. **ఆస్తి చిరునామా:** ఫ్లాట్ నెం. 209, వెంకట కళ్యాణ రెసిడెన్సీ, ఫ్లాట్ నెంబర్లు 1,2,3 & 4, సర్వే నెం. 50/2, హైదర్‌నగర్ గ్రా॥, కూకట్‌పల్లి మం॥, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఫోన్ నెం. 8801044886, 9849378664.

కాగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్ రికవరీ బ్రాంచ్, హైదరాబాద్ యొక్క దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నం.3 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్షన్ 13 (12) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో సంక్రమించిన అధికారాలను ఉపయోగించడం ద్వారా, **తేది 14.11.2023** నాటికి మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర వర్తించే ఖర్చులు & ఛార్జీలు, పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు, నోటీసులో పేర్కొన్న మొత్తం **రూ. 35,26,471/- (రూపాయలు ముప్పై ఐదు లక్షల ఇరవై ఆరు వేల నాలుగు వందల డెబ్బై ఒక్కటి మాత్రమే)** తిరిగి చెల్లించాలని **14.11.2023** తేదీన డిమాండ్ నోటీసును జారీ చేయడం జరిగింది.

రుణగ్రహీత/గ్యారంటీదారులు ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యొక్క 8వ నిబంధనతో చదవబడిన రూల్స్, 2002 క్రింద తనకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకొని దిగువ సంతకం చేసిన అధీకృత అధికారి, దిగువ వివరించిన ఆస్తిని **జనవరి 19వ తేదీ 2024**న స్వాధీనం చేసుకున్నట్లుగా రుణగ్రహీత/గ్యారంటీదారులకు మరియు సాధారణ ప్రజలకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ముఖ్యంగా రుణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజలు ఇట్టి ఆస్తితో వ్యవహరించవద్దని, ఎటువంటి లావాదేవీలు జరుపరాదనీ హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తికి సంబంధించిన ఏదైనా లావాదేవీలు జరిపిన ఎడల **19.01.2024** తేదీ నాటికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన రుణ బకాయి మొత్తం **రూ. 35,96,510/- (రూపాయలు ముప్పై ఐదు లక్షల తొంభై ఆరు వేల ఐదు వందల పది మాత్రమే)** మరియు ఇతర వర్తించే ఖర్చులు మరియు ఛార్జీలకు లోబడి ఉంటుందని ఈ నోటీసు ద్వారా తెల్పడమైనది.

రుణగ్రహీతలు/గ్యారంటీదారులు తమ సురక్షితమైన ఆస్తులను తిరిగి పొందడానికి, తమకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను చదువుకొని ఉపయోగించుకోవచ్చునని తెలుపనైనది.

**స్వాధీనం చేసుకున్న స్థిర ఆస్తుల వివరణ**

ఎస్.ఆర్.ఓ. కూకట్‌పల్లి వద్ద **శ్రీ సాయి కుమార్ సుగ్గాల, తండ్రి: శ్రీ ఎస్. శేఖర్ రావ్** పేరున నమోదైన రిజిస్టర్డ్ సేల్‌డీడ్ నెం. 88/2018, తేది: 04 జనవరి, 2018 ప్రకారం తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కూకట్‌పల్లి మున్సిపాలిటీ, కూకట్‌పల్లి మం॥, హైదర్‌నగర్ గ్రా॥, సెవెన్ హిల్స్ ఏరియా వద్ద సర్వే నెం. **50/2లో** గల (మొత్తం 2000 చ॥గ॥లలో గల) ఫ్లాట్ నెంలు. 1,2,3 &4 లలో 40.00 చ॥గ॥ల విస్తీర్ణము గల భూమి అవిభ్యావాటాగా కలిగిన 1100 చ॥అ॥ల బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాతో కలుపుకొని) కలిగిన "వెంకట కళ్యాణ్ రెసిడెన్సీలో" 2వ అంతస్తులో గల ఫ్లాట్ నం. 209 భాగము యావదాస్తి. **సరిహద్దులు: భూమి సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి ఆస్తి, **దక్షిణం:** 60-0" వెడల్పు రోడ్డు, **తూర్పు:** పొరుగువారి భూమి, **పడమర:** రోడ్డు. **ఫ్లాట్ యొక్క సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** కారిడార్ & ఖాళీ ప్రదేశం, **పడమర:** కారిడార్ & ఖాళీ ప్రదేశం.

తేదీ: 19.01.2024, స్థలం: హైదరాబాద్, సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB

# ఓటరు నమోదులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**ఓటర్ల మార్పులు ఉంటే త్వరగా పూర్తి చేయండి**
**పటేల్ గూడ పంచాయతీని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**



**సంగారెడ్డి ప్రతినిధి జనవరి 20 (నినాదం న్యూస్):** ఓటరు నమోదు, మార్పులు చేర్పులు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుం టామని అదనపు కలెక్టర్మా ధురి హెచ్చరించారు. శనివారం సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మం డలంలోని పటేల్ గూడా గ్రామపంచా యతీని అదనపు కలెక్టర్ మాధురి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా నూతనంగా నమోదు చేసుకున్న అప్లికేషన్లు, చిరునామా, పెరు,తదితర అప్లికేషన్ వివరాలను తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల మార్పులు,కొత్త ఓటర్లు ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరిం చాలని అదనపు కలెక్టర్ మాధురి తెలిపారు.ఓటరకు అవగా హన కల్పించడంలో విఫలమైన సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసారు.త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నూతనంగా ఓటరు కార్డు,చిరునామా, పెరు,తదితర అంశాల మార్పులు చేర్పులకు సంబంధించి నమోదు పక్రియ జరుపుతున్నామన్నారు. నూతన ఓటర్లు ఫారం 6, మార్పులు చేర్పులకు ఫారం 8 ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు. ఓటర్ నమోదులో సిబ్బంది పూర్తి బాధ్యత తీసుకొని పూర్తి చేయాలని సూచించారు.

# అధ్వానంగా మర్కోడు -రేగళ్ల రోడ్డు మార్గం

- **మేడారం జాతరకు వెళ్లే భక్తులకు ప్రయాణికులకు ఇబ్బందులు**
- **గుట్ట బాటలపై ప్రయాణించలేక ప్రజల ఇబ్బందులు**
- **అనుమతులు లేవని రోడ్డు మార్గాన్ని నిలిపివేసిన అటవీశాఖ**
- **ఇకనైనా పినపాక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆళ్లపల్లి మండల ప్రజల వేడుకోలు**

**ఆళ్లపల్లి జనవరి 19 (నినాదం న్యూస్):** అటవీశాఖ అనుమతులు లేక 22 ఏళ్లుగా మర్కోడు-రేగళ్ల రోడ్డు నిలిచిపోవడంతో ఆ రహదారి రాత మారడం లేదు రహదారి లేక దశాబ్దాలుగా అక్కడి ప్రజల గోస వెళ్లబోస్తున్నారు అయినవారి వేదన అరణ్య రోదనగా మిగులుతుంది అటవీ శాఖ అధికారుల కేసులతో 22 సంవత్సరాలుగా ఆ రహదారికి మోక్షం లభించడం లేదు ప్రతి ఎన్నికల ముందు రోడ్డు పూర్తి చేస్తామని నేతలు చెబుతున్న మాటలు నీటి మూటలు గాని మిగిలిపోతున్నాయి రోడ్డుకు అటవీ కష్టాలు వచ్చి పడ్డాయి ఇటువైపు రోడ్డుకు అటువైపు రోడ్డుకు మధ్యన అటవీ ప్రాంతం ఉంది ఆ రెండు రోడ్డును కలపాలంటే ఆ అటవీ ప్రాంతం నుంచి రోడ్డు వేయాలి. ఇందుకు అటవీశాఖ అనుమతి ఇవ్వడం లేదు. దీంతో రాకపోకలకు



**కొత్తవారికి మరో సమస్య... ఆన్లైన్ రూట్ మ్యాప్‌తో ఇబ్బందులు**

మర్కోడు- రేగళ్ల రోడ్డు లేకపోయినా ఆన్లైన్ రూటు (లోకేషన్ )మ్యాప్ లో మాత్రం రోడ్డు ఉన్నట్టు చూపిస్తుండడంతో వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇల్లందు, మహబూబాద్, వరంగల్, నుంచి కరకగూడెం, పినపాక మేడారం వెళ్లాలనుకునే వారికి ఈ రేగళ్ల దారి మార్గం దగ్గర దారి అవుతుంది గూగుల్ మ్యాప్ కూడా ఈ రహదారి మార్గాన్ని చూపిస్తున్నది దీంతో అక్కడి నుంచి ఇల్లందు మహబూబాద్ వరంగల్ వచ్చేవారు మర్కోడు వరకు చేరుకొని అక్కడే ఆగిపోతున్నారు ఇక్కడి నుంచి అంత అటవీ ప్రాంతమే అడవి మార్గం కాలిబాట అని ఈ విషయం తెలుసుకొని ఉసురు మంటూ వెనుదిరిగి కొత్తగూడెం మీదుగా మణుగూరు వైపు వెళ్తున్నారు ఇటీవలే పినపాక మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు మర్కోడు-రేగళ్ల రోడ్డు మార్గంలో కల్వర్టులు గుట్ట మార్గంపై సీసీ రోడ్డుకు 3.50 లక్షలతో పనులకు శంకుస్థాపన చేశారు ఐతే ఆయా పనులకు సైతం అటవీశాఖ అనుమతులు లేకపోవడంతో రహదారి మార్గం నిలిచిపోయింది అసలే ఇప్పుడు మేడారం జాతర వచ్చే నెల ఫిబ్రవరి 21 నుంచి 24వరకు మేడారం జాతర అటవీ మార్గం వెళ్లాలంటే ప్రయాణికులకు తప్పని తిప్పలు స్థానిక పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవ తీసుకొని రహదారులు లేక అడవి బిడ్డలు పడుతున్న ఇబ్బందులు చూసి నిధులు మంజూరు చేయించి కనీసం అడవి మార్గానికి గ్రావెల్ రహదారి పునర్మాణం చేపట్టి మేడారం వెళ్లే భక్తులకు ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా అధ్వానంగా ఉన్న రహదారిని గ్రావెల్ రహదారిగా మార్చాలని మండల ప్రజలు ముక్తకంఠంతో విజ్ఞప్తి చేస్తున్నారు

ప్రయాణికులకు ఇబ్బంది ఏర్పడుతున్నది ఆళ్లపల్లి మండలంలోని మర్కోడు-రేగళ్ల మధ్య దూరం అటవీ మార్గం 14 కిలోమీటర్లు ఉంటుంది ఇదంతా అటవీ శాఖ పరిధిలో ఉంది ఇందులో నుంచి రోడ్డు వేసేందుకు అటవీశాఖ అనుమతి ఇవ్వడం లేదు ఈ రోడ్డు నిర్మిస్తే.. ఆళ్లపల్లి గుండాల మండల ప్రజలు మణుగూరు పినపాక నియోజకవర్గం వెళ్లేందుకు దగ్గర దారి 45 కిలోమీటర్లు అవుతుంది ప్రస్తుతానికి అడవి మార్గం మీద ఈ రోడ్డు లేక పోవడంతో ప్రయాణికుల ఇబ్బందులు వర్ణాతీతం కరకగూడెం మణుగూరు వెళ్లాలంటే అడవి మార్గం పట్టాల్సిందే లేకపోతే గమ్యం చేరలేకపోతున్నారు మండల కేంద్రం నుంచికొత్తగూడెం మీదుగా మణుగూరు వెళ్లాల్సి వస్తుంది ఇలా దూర భారం కాస్త ఎక్కువ అయిపోతుంది 120 కిలోమీటర్లు అవుతున్నది ఓపిక ఉండి తప్పదనుకున్న వాళ్లు మాత్రం అడవి నుంచి కాలిబాట మీదుగా రాకపోకలు ప్రయాణికులు సాగిస్తున్నారు.

**IN THE COURT OF HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT:: MALKAJGIRI**

O.S.No. 972 OF 2023

**BETWEEN:**

**Sri. Rayapuraju Ramachander Rao** & Another

**Ö PLAINTIFFS**

**AND**

**1) The Tahsildar, AlwalMandal,**
2) All Concerned

**ÖDEFENDANTS**

**To,**

All Concerned

**NOTICE**

Please take notice that the Plaintiffs have filed the above suit for Declaration to declare the Plaintiff's as legal heirs of **Late Rayapuraju Surya Kumari** consequently declare the plaintiffs as owners of the Suit Schedule Property against you and others. You are hereby summoned to appear before the above court on 22-01-2024 at 10.30 A.M. either in person or through an advocate failing which you will be set-exparte and the case will be determined in your absence in favour of the plaintiffs. Hence take notice.

**// BY ORDER OF THE COURT //**

**M/S C.RAVINDRANATH REDDY,**
ADVOCATES

# సంపాదకీయం

## అయోధ్యపై అపశకునాలకు తావులేదు !

రామో విగ్రహవాన్ ధర్మః..అంటే మూర్తీభవించిన ధర్మస్వరూపుడు రామచంద్రుడు...రామయణం మొత్తం ధర్మపాలన, ధర్మబద్ధత గురించే చెబుతుంది. మనిషి నడవడిక మొదలు..ఎవరు ఎలా నడచుకోవాలో చెబుతుంది. రామయణం రాసిన వాల్మీకి మహర్షి నిజంగా గొప్పవాడు. రాముడు నడయాడిన అయోధ్య ఇప్పుడు పావన అయోధ్యగా మారుతోంది. ముష్కరుల దాడిలో భారీతీయ హైదంవాన్ని దెబ్బతీసినా.. శతాబ్దాలుగా చేస్తున్న పోరాటలకు చరమగీతం పడింది. జగదానంద కారకా..జయ జానకి ప్రాణ నాయక ..శుభ స్వాగతం..ప్రియా పరిపాలక మంగళకరం నీరాక..మా జీవనమే పావనమవుగాక..అంటూ భక్తకోటి ఆశ్రీరాముడ్ని తలచుకుని పాడుతోంది. భవ్యరామమందిరంలో మన రామయ్య కొలువయ్యేనాటికి ఎన్నో అద్భుతాలు సాత్కారించబోతున్నాయి. ఆ అద్భుత మహాయజ్ఞంలో ప్రతి ఒక్కరి ఘనతా ఉంది. అది ఓ ఆలయానికి సంబంధించిన గట్టం కాదు. మన తరతరాల సంస్కృతికి, వారసత్వ సంపదకు చిహ్నం. దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది. మనమంతా వెలుగుదివ్వెల్లా ముందుకు సాగాల్సిన సమయమిది.

అయోధ్యలో భవ్యమందిర నిర్మాణం జరిగింది. 22న మనమంతా ఎదురు చూస్తున్న మహాక్రతువు ప్రారంభం కానుంది. మన ధర్మాన్ని మనం నిలబెట్టుకుని సగర్వంగా ఆచరించే శుభ ఘడియగా దీనిని భావించాలి. ఇక్కడ తర్కాలకు, విమర్శలకు తావు లేదు. అయోధ్య ముహూర్తం సరైనదా కాదా అన్న వివాదాలకు సమయం కాదిది. ఎవరు ఈ కార్యక్రమాన్ని చేస్తున్నారన్న రాజకీయాలకు వేదిక కాదు. భారీతీయులు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హైందవులంతా ఒక్కటై పిక్కటిల్లేలా రాముడికి వందనం చేయాల్సిన సమయమిది. ధర్మాన్ని కాపాడుతామని ప్రతిన చేయాల్సి సమయమిది. ఇక్కడ పండిత విమర్వలకు, రాజకీయ కుసంస్కారాలకు ఆస్కారం లేదు. శతాబ్దాల కింద ముష్కరుల దాడిలో ధ్వంసమైన హైందవాన్ని పునరుద్దరించుకునే సమయం మాత్రమే. దీనికి మీనమేషాలు లెక్కించాల్సిన అవసరం లేదు. నిత్యం మనమంతా ఉదయం కోసం ఎదురు చూస్తాం. ఎదురు చూడాలి. ఈరోజుకంటే రేపు గొప్పది... ఎదురు చూడటంలో నమ్మకం ఉంది. ఆశ ఉంది.

మనోబలం ఉంది. శ్రద్ధ ఉంది. ఇష్టం ఉంది. అపారమైన ప్రేమ ఉంది. బతకాలన్న కోరిక మెండుగా ఉంది. వసంతం కోసం కోయిల, కోయిల కోసం వసంతం ఎదురు చూస్తాయి. ఎంతో కష్టపడి తాను పోగుచేసిన తేనెను, మనిషి కోసం తేనెటీగ త్యాగం చేస్తుంది. ఆ సహజత్వంలో అపారమైన ప్రకృతి ప్రేమ ఉంది. కారణజన్ములను కన్న తల్లులు కూడా తొమ్మిది నెలలు తమ గర్భంలో మోసి వారి రాకకోసం ఎదురుచూస్తారు. ఈ 'రోజు' వెళ్లిపోతుంది. 'రేపు' చిరునవ్వులతో మనముందు సాక్షాత్కరిస్తుంది. కొత్త ఆశలు రెక్కలు తొడుక్కుని వస్తాయి. కొత్త చిగుళ్లతో చెట్లు ముస్తాబవుతాయి. కొత్త సూర్యుడు బంగారు పూలరథంమీద వస్తాడు. భవిష్యత్తులో జరగబోయే అద్భుతాల కోసం మనమంతా విధిగా ఎదురుచూడాలి. ఎందుకంటే రామాయణంలో గుహుడు ఎదురుచూశాడు. శబరి అలాగే ఎదురుచూసింది. కౌసల్య ఎదురు చూసింది. దశరథుడు ఎదురుచూశాడు. అయోధ్య ఎదురుచూసింది కూడా శ్రీరాముడి జననం కోసం. అలాగే ఇప్పుడంతా ప్రపంచమంతా అయోధ్య రాముడి ఆలయం కోసం ఎదురు చూస్తోంది. శతాబ్దాల స్వప్నం సాకారం అయ్యే ఘడియలు సమీపిస్తున్నాయి. ప్రపంచంలోని ప్రముఖులంతా హాజరుకాబోతున్న ఈ మహా సంబురం వేళ అయోధ్య సరికొత్తగా తనను తాను ఆవిష్కరించుకుంటోంది. విశ్వ ఆధ్యాత్మిక నగరిగా విరాజిల్లుతున్న అయోధ్యలో ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక పరిమళాలతో విరాజిల్లబోతోంది. లక్షలమంది హాజరయ్యే భవ్య రామమందిర మహా సంరంభ వేడుకకు నభూతో నభవిష్యత్ అన్నరీతిలో ఏర్పాట్లు జరిగాయి. ఈ మహాత్కార్యంలో తామూ భాగస్వాములయ్యేందుకు భక్తజనం ఉవ్విళ్లూరుతోంది.

22న రామ్‌లల్లా విగ్రహా ప్రతిష్టాపన..భవ్య కార్యక్రమానికి దివ్య ముహూర్తం నిర్ణయమైంది. ఆ రోజు మధ్యాహ్నం సరిగ్గా 12 గంటల 29 నిమిషాల 8 సెకన్ల నుంచి 12 గంటల 30 నిమిషాల 32 సెకన్ల శుభ ముహుర్తాన విగ్రహ ప్రతిష్టాపన జరగనుంది. అంటే శతాబ్దాల యావత్ హిందువుల కల 84 సెకన్లలో పరిపూర్ణమవుతుంది. మేషలగ్నంలో అభిజిత్ ముహూర్తంలో శ్రీరాముడి ప్రాణప్రతిష్ట కార్యక్రమం జరగ నుంది. ఆ పవిత్ర సమయంలో గురు ఉచ్చస్థితి ఉండవల్ల రాజయోగం కలుగుతుంది. సాధారంగా 5 గ్రహాలు అనుకూలంగా ఉంటే అది అత్యంత శుభముహుర్తంగా పరిగణిస్తారు. రామ్‌లల్లా ప్రాణప్రతిష్ట సమయంలో ఆరు గ్రహాలు అనుకూలంగా ఉండడం మరో విశేషం.


భూకంపాలు..సునామీ..ఎలాంటి ప్రళయాలు వచ్చినా సరే..అయోధ్య రీవీ ఇసుమంత కూడా చెక్కు చెదరకుండా అయోధ్య భవ్య రామమందిరం నిర్మాణం సాగింది. ఈ అర్కిటెక్చర్‌ను చూసి ప్రపంచం అబ్బురపడుతోంది. ఇక కొందరిలో మరో శంక కలుగుతోంది. దీనిపైనా రాజకీయాలు నడుస్తున్నాయి. విగ్రహ ప్రతిష్టాపన జరుగకుండానే...పూజలు చేయకుండానే అక్షతలు ఎలా వచ్చాయి అని చాలా మందికి సందేహం కలిగింది. చాలామంది ఇదే వారి సందేహమని అన్నారు. మనకు పంపిణీ చేస్తున్న అక్షింతలు విగ్రహ పూజకి సంబంధించినవి కావు. వాటిని అక్కడి పురోహితులు విజయ 'అక్షతలు'అని వర్ణించారు. 500 సంవత్సరాల పోరాటం తరువాత రాముని ఆలయ నిర్మాణానికి మనకు అవకాశం దక్కింది కనుక, ఆలయ నిర్మాణాన్ని విజయంగా భావించి, నిర్మాణం జరిగిన తరువాత, బాల రాముని సన్నిధిని కలిగిన ఆలయ ప్రాంగణంలో, విజయ అక్షతలను బియ్యమూ,పసుపూ ఆవునెయ్యిలతో వేద మంత్రోచ్చారణ చేస్తూ కలిపి ఇంటింటికీ పంపించాలని సంకల్పించారు. రాముడు వనవాసం తరువాత అయోధ్యకి తిరిగి వస్తుండగా అందరూ అక్షతలూ పూలూ చేతులలో పట్టుకుని ఆయన రాగానే వాటిని చల్లి.. ఆహ్వానం పలికారట. అలాగే మరల అయోధ్య లో రాముని ప్రతిష్ఠ జరిగినప్పుడు ఆ ఆలయంలో ముందుగా తయారైన ఈ 'విజయ అక్షతలు' మనం ఇంట్లో పూజకు వాడి శిరస్సున ధరించా లని ఉద్దేశ్యం. అక్షయమైనవి అక్షింతలు. క్షయము లేనివి, రామ రాజ్యము అక్షయముగా ఉండాలని కోరుతూ మనందరం విగ్రహ ప్రతిష్ఠ రోజున అయోధ్య దగ్గరలో ఉండి అక్షతలు వేయలేకపోయినా ఇంట్లోనే ఉండి ఆలయ ప్రాంగణంలో తయారైన విజయ అక్షతలతో పూజ చేసుకుని వాటిని శిరస్సున ధరించవచ్చు. క్రింద పడితే తొక్కుతామనే సందేహం ఉంటే పూజలో వాడిన అక్షింతలని నైవేద్యం కోసం వాడుకోవచ్చు.

ఇకపోతే అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో భాగంగా సంప్రోక్షణ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. గురువారం గర్భగుడి లోపల విగ్రహం ఉంచిన ఫొటోలు విడుదల కాగా.. ఆ విగ్రహం తలపై పసుపు గుడ్డ కప్పి ఉంచారు. ఈ విగ్రహం బాల రాముడి ముఖంతో పాటు బంగారు విల్లు, బాణాన్ని పట్టుకున్నట్లు చూపిస్తోంది. ఐదు ఏళ్ల ప్రాయంలో రామచంద్రుడు బంగారు విల్లు, బాణం పట్టుకుని నిలబడి ఉన్న భంగిమలో దర్శనం ఇస్తున్నాడు. మొత్తంగా మనమంతా అయోధ్య సంకల్పంతో ముందుకు సాగాల్సిన సమయమిది. ధర్మరక్షణకు మనమంతా కట్టుబడి ఉంటామని ప్రతిన చేయాల్సిన తరుణమిది.

# దేశప్రజల చూపంతా అయోధ్య వైపు..

## అయోధ్యలో మహాఘట్టానికి సర్వం సిద్ధం

**కోట్లాది మంది భారతీయుల కల., అయోధ్యలో శ్రీరామ మందిరం... ఆ కల నెరవేరేందుకు ఇంకొన్ని గంటల సమయం మాత్రమే ఉంది. యావత్ భారత దేశం ఎదురుచూస్తున్న రామ మందిర ప్రారంభోత్సవానికి.. అయోధ్య సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. జనవరి 22న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. రామ మందిరాన్ని ప్రారంభించనున్నారు. వాస్తవానికి ఈ రామ మందిరం చాలా ప్రత్యేకం. రాముడి జన్మభూమిగా భావించే చోట, రామ మందిరాన్ని నిర్మించడం కోసం ఎన్నో పోరాటాలు జరిగాయి. మరెన్నో వివాదాలు ఈ ప్రాంతాన్ని చుట్టుముట్టాయి...**




ఆధ్యాత్మిక విశ్వనగరి అయోధ్య రామ మందిరం అందంగా ముస్తాబవుతోంది. మరికొన్ని రోజుల్లోనే భారతదేశంలోనే అత్యద్భుతమైన రామాలయం ప్రారంభం కానుంది. రామ జన్మభూమిలో జరిగే ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని కళ్లారా చూసేందుకు యావత్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది... రాముడి వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పేందుకు ఈ ఆలయాన్ని నిర్మించారు.

### ప్రాణ ప్రతిష్ట అంటే....

సనాతన ధర్మంలో ఏ విగ్రహం అయినా చాలా ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది. అందుకే విగ్రహ ప్రతిష్టాపన సమయంలో ప్రాణ ప్రతిష్ట చేస్తారు. ఏదైనా విగ్రహ ప్రతిష్టాపన సమయంలో ఆ విగ్రహాన్ని సజీవంగా చేసే విధానాన్ని ప్రాణ ప్రతిష్ట అంటారు. ప్రాణం అంటే ప్రాణ శక్తి అని, ప్రతిష్ట అంటే స్థాపన అని అర్థం. ప్రాణ ప్రతిష్ట లేకుండా ఏ విగ్రహం కూడా పూజకు అర్హమైనదిగా పరిగణించబడదు. అందుకే ప్రాణ ప్రతిష్ట ద్వారా విగ్రహంలోకి ప్రాణశక్తి ప్రసరింపబడి, విగ్రహం దేవుడిగా మారుతుందని నమ్ముతారు..

### అయోధ్య రామ మందిరం లక్షణాలు...

అయోధ్యలో రామ మందిరాన్ని సంప్రాదయ నగర శైలిలో నిర్మించారు. మందిరం పొడవు 380 అడుగులు. వెడల్పు 250 అడుగులు. ఎత్తు 161 అడుగులు.ఆలయంలో మూడంతస్థులు ఉంటాయి. ఒక్కోటి 20 అడుగుల ఎత్తు ఉంటుంది. మొత్తం మీద 392 స్తంభాలు, 44 డోర్లు ఉంటాయి.ప్రధాన గర్భగుడిలో.. శ్రీ రామ్ లల్లా (రాముడి బాల్యం) విగ్రహం ఉంటుంది. మొదటి అంతస్తులో శ్రీ రామ్ దర్బార్ ఉంటుంది.నృత్య, రంగ్, సభా, ప్రార్థన, కీర్తన పేర్లతో ఐదు మండపాలను కూడా నిర్మించారు.ఆలయంలోని స్తంభాలు, గోడలకు దేవుళ్ల విగ్రహాలు, ఇతిహాసాల కథలను . ఏర్పాటు చేశారు.ఆలయం నాలుగు మూలల.. నాలుగు ఇతర ఆలయాలు ఉంటాయి. అవి.. సూర్యుడు, దేవీ భగవతి, గణేశుడు, శివాలయం. అంతేకాకుండా శ్రీరామ జన్మభూమి కాంప్లెక్స్‌లో మరో 5,6 ఆలయాలు కట్టాలని ప్రతిపాదన ఉంది. ఆలయ నిర్మాణంలో ఒక్క ఇనుప ముక్కను కూడా వాడలేదు. ఎన్ని భూకంపాలు వచ్చినా, ఎన్ని ప్రకృతి విపత్తులు వచ్చినా చెక్కు చెదరకుండా ఉండే విధంగా.. రామ మందిరానికి ఆర్సీసీ (రోల్ కాంపాక్టెడ్ కాంక్రీట్)తో ఫౌండేషన్ వేశారు.




### అయోధ్య చారిత్రక పరిమాణం...

అయోధ్య యొక్క చారిత్రక పరిణామం అయోధ్యను సాకేతపురమని కూడా అంటారు. అయోధ్య భారతదేశంలోని అతిపురాతన నగరాలలో ఒకటి. విష్ణువు శ్రీరాముడిగా అవతరించిన ప్రదేశం అయోధ్య. రామాయణ మహాకావ్య ఆవిష్కరణకు మూలం అయోధ్య.. పురావస్తు మరియు సాహిత్య ఆధారాల ప్రకారం, బి.సి లో ఈ ఆలయం ఐదవ లేదా ఆరవ శతాబ్దానికి చెందినదిగా చెబుతారు. ఈ అందమైన అయోధ్య దేవాలయం ఉత్తర భారతదేశంలోని ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో సరయు నది ఒడ్డున ఉండటం గమనార్హం. రాబోయే కాలంలో, అయోధ్య ఆలయం మతపరమైన మరియు సాంస్కృతిక ప్రాముఖ్యతకు కేంద్ర బిందువుగా ఉంది మరియు యాత్రికులు, చరిత్రకారులు మరియు పర్యాటకులకు స్వర్గధామం.ఈ ఆలయం భారతీయ పర్యాటకులను మాత్రమే కాకుండా విదేశీ పర్యాటకులను కూడా ఆకర్షిస్తుంది. భవిష్యత్తులో ఇది మన అతిపెద్ద చారిత్రక చిహ్నంగా మారుతుందనడంలో సందేహం లేదు. ఆలయ వైభవం మరియు దాని చారిత్రక పురాణాలు సందర్శకులను ఎంతగానో ఆకర్షిస్తున్నాయి.

### అయోధ్య వివాదంపై సుప్రీంకోర్టు తీర్పు...

సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల ధర్మాసనం 9 నవంబర్ 2019న తన తీర్పును ఏకగ్రీవంగా ప్రకటించింది.అయోధ్య వివాదంలో తుది తీర్పును ప్రకటించింది. ఏమనగా అంటే., రామజన్మభూమిలో (హిందువుల ఆరాధ్య దైవం, రాముడి జన్మస్థలం) ఆలయాన్ని నిర్మించేందుకు వివాదాస్పద భూమిని (2.77 ఎకరాలు) ట్రస్టుకు అప్పగించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. కూల్చివేసిన బాబ్రీ మసీదుకు బదులుగా మసీదు నిర్మించేందుకు ఉత్తరప్రదేశ్ సున్నీ సెంట్రల్ వక్ఫ్ బోర్డుకు మరో స్థలంలో 5 ఎకరాల భూమిని ప్రత్యామ్నాయంగా ఇవ్వాలని కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది.

అయోధ్య రామమందిరం కేవలం దేవాలయం మాత్రమే కాదు, విశ్వాసం, ఐక్యత మరియు సాంస్కృతిక వారసత్వానికి చిహ్నం. ఆలయ నిర్మాణం భారతదేశ చరిత్రలో ఒక మైలురాయి, ఇది సత్యం, న్యాయం మరియు ధర్మం యొక్క విజయాన్ని సూచిస్తుంది. ఈ ఆలయం హిందూ సమాజం యొక్క శాశ్వతమైన స్ఫూర్తికి మరియు రాముడి పట్ల వారి అచంచలమైన భక్తికి నిదర్శనం.అయోధ్య రామమందిరం భారతదేశంలో చాలా కాలంగా మత మరియు రాజకీయ వివాదానికి కేంద్రంగా ఉంది. అయితే, రామజన్మభూమి ఆలయ నిర్మాణంతో, వివాదం సద్దుమణిగింది మరియు స్థలం దాని నిజమైన యజమానులకు పునరుద్ధరించబడింది. ఈ ఆలయం విశ్వాసం యొక్క శక్తిని మరియు మానవ ఆత్మ యొక్క బలాన్ని మనకు గుర్తుచేస్తూ, ఆశ మరియు ప్రేరణ యొక్క వెలుగు.భారతదేశం అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న తరుణంలో, ఈ ఆలయం ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక మేల్కొలుపు స్థలంగా వాగ్దానం చేస్తుంది. ఇది భారతదేశం యొక్క గొప్ప సాంస్కృతిక మరియు మతపరమైన వారసత్వానికి ఒక స్మారక చిహ్నం మరియు భగవంతుడు శ్రీరాముని శాశ్వత వారసత్వానికి నిదర్శనం.



**రాగిపని బ్రహ్మాచారీ**
**ఏం.ఏ ఎకనామిక్స్**
**నల్గొండ జిల్లా..**
**9542464082**

# అయోధ్యకు పలు దేవాలయాల నుంచి సహకారం

### మధుర, వారణాసి, ఉజ్జయినిల నుంచి ప్రసాదాలు

### ఇప్పటికే తిరుమల లడ్డూ ప్రసాదం చేరిక

**అయోధ్య,జనవరి20(నినాదం న్యూస్)::** రాముడి ప్రాణప్రతిష్ఠకు సర్వం సిద్ధమైంది. రామ్‌లల్లా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం నేపథ్యంలో తిరుమల, ఉజ్జయిని, వారణాసి ఆలయాలు కీలక నిర్ణయం తీసుకున్నారు. భక్తుల కోసం స్పెషల్ లడ్డులను సరఫరా చేస్తున్నాయి. ప్రస్తుతం అయోధ్య నగర ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఎక్కడ చూసిన ఒకటే మాటా.. ఒకటే బాటా. అందరి చూపు అయోధ్యలో కొలువుతీరబోతున్న ఆ రామయ్య మీదే ఉంది. ఈనెల 22న అయోధ్య రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ప్రారంభోత్సవానికి ఇప్పటికే అయోధ్య రామ మందిరం ముస్తాబైంది. సోమవారం మధ్యాహ్నం ఈ కార్యక్రమం ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా అర్చకులు, వేదపండితులు వైభవంగా నిర్వహించనున్నారు. దేశ వ్యాప్తంగా ప్రజలు అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం కోసం వెయ్యి కళ్లతో ఎదుచూస్తున్నారు. రామ్ లల్లా విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. అయోధ్యకు లక్ష తిరుమల శ్రీవారి లడ్డులను పంపిస్తుంది. 25 గ్రాములతో కూడిన లక్ష లడ్డులను ప్యాక్ చేసింది. వీటిని ప్రత్యేక విమానంలో అయోధ్యకు పంపనుంది. తిరుమలలోని శ్రీవారి సేవాసదన్-1లో శ్రీవారి సేవకులు..ఒక్కో కవర్‌లో రెండు చిన్న లడ్డూలను ప్యాకింగ్ చేశారు. ఈ విధంగా మొత్తం



350 బాక్సులను సిద్ధం చేశారు. 350 మంది శ్రీవారి సేవకులు భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. మొత్తంగా దాదాపు 3 వేల కేజీల బరువు ఉన్న శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని రేణిగుంట విమానాశ్రయం నుంచి అయోధ్యకు తరలించేందుకు పాలక మండలి సభ్యుడు ప్రత్యేక విమానం ఏర్పాటు చేశారు. అయోధ్య రామ మందిర ప్రారంభం నేపథ్యంలో ఇప్పటికే దేశవ్యాప్తంగా వివిధ రకాల బహుమతులు రామయ్య చెంతకు చేరుతున్నాయి. తాజాగా మధ్య ప్రదేశ్ నుంచి 5 లక్షల లడ్డూలు వెళ్లాయి. సుమారు 5 ట్రక్కుల లడ్డుల వెహికల్స్‌ను రాష్ట్ర సీఎం మోహన్ యాదవ్ జెండా ఊపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రముఖ పుణ్యక్షేత్రం ఉజ్జయిని మహాకాళేశ్వర్‌లో 5 రోజులు శ్రమించి ఈ లడ్డూలను తయారు చేశారు. మరోవైపు మధురలోని శ్రీ కృష్ణ జన్మస్థాన్ సేవా సంస్థాన్ కూడా 200 కిలోల లడ్డూలను నైవేద్యంగా పంపుతుంది. ఇదిలా ఉంటే .. వారణాసి లార్డ్ విశ్వనాథ్ అండ్ మహాకాల్ కోర్టుల నుండి లడ్డూల పంపిణీకి పూనుకుంది. కాశీ విశ్వనాథ ఆలయం 3 లక్షల లడ్డూలను ఉత్పత్తి చేయడానికి సిద్ధంగా ఉంది. కాశీ విశ్వనాథ ఆలయం ద్వారా మొత్తం 3 లక్షల లడ్డూలను పంపిణీ చేయడానికి సిద్ధం చేశారు. అయోధ్యలో రామ్ లల్లా పవిత్రోత్సవం.. విశ్వనాథ భగవానుడి భోగ్ ఆరతితో పాటు మధ్యాహ్నం 12:30 గంటలకు షెడ్యూల్ చేయబడింది. ఆరతి, లడ్డూల పంపిణీ ప్రారంభమై రాత్రంతా కొనసాగుతుం దని.. కాశీ దేవాలయాల ద్వారా కూడా మహకాల్ లడ్డూలను పంపిణీ చేస్తామని అధికారులు తెలిపారు. దాదాపు 100 దేవాలయాలు ఒక్కొక్కటి 1,100 లడ్డూలను పంపిణీ చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తుంది.

## నేను ఓడిపోలేదు

నీ కంటి పాపపై నా ఛాయా చిత్రం
మెరుపు తీగై మాయమైన క్షణాలు
ఎలా మరువగలను ప్రియతమా

మత్తుగా గమ్మత్తుగా నీ చూపుల
మన్మధబాణాలు నాకంటిలో
చిక్కిన ఆనంద బాష్పాలు

ఒక సారి నీ రూపం నా మదిలో
నిక్షిప్తితం అయ్యాక మరో రూపం
మసక బారిపోయింది సుమా

ఏ జంటను ఎలా ముడివెయ్యాలో
ఎప్పుడో రాసి పెట్టేత్తాడు అనుకుంటా
చూపుల కలసిన శుభవేళ లో
నిర్ధారణ అయిపోయింది కధా

అదే కథ మన ఇద్దరి కథ
అపురూపమైన బంధం
విడదీయలేని సంబంధం

ఇప్పటికైనా ఒప్పుకుంటావా
నీ ప్రేమ లో జీవిస్తున్నానని
నేను ఓడిపోలేదని

**గాదిరాజు రంగరాజు**
**న్యూ జెర్సీ, అమెరికా**

# అయోధ్యలో భద్రత కట్టుదిట్టం

## ఉగ్రమూకల హెచ్చరికలతో మూడంచెల భద్రత

**అయోధ్య,జనవరి20(ఆర్ఎన్ఎ):** అయోధ్యలో రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం కోసం యావత్ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ప్రపంచమంతా ఆసక్తిగా గమనిస్తోంది. ప్రధాని మోదీ చేతుల మీదుగా 22న మధ్యాహ్నం ప్రాణ ప్రతిష్ఠ జరగనుంది. వేలాది మంది అతిథులు హాజరవనున్నారు. అయోధ్యలో ఉగ్రదాడి జరగొచ్చనే నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీంతో ఉత్తరప్రదేశ్ పోలీసులు అప్రమత్తం అయ్యారు. ఆలయం వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. అయోధ్య రాములోరి ఆలయం వద్ద స్పెషల్ సెక్యూరిటీ ఫోర్స్ (ఎస్ఎస్ఎఫ్), సీఆర్పీఎఫ్, ప్రొవిన్షియల్ ఆర్మ్‌డ్ కాన్‌స్టబ్యూలరీ (పీఏసీ), ఉత్తరప్రదేశ్ సివిల్ పోలీసులు విధుల్లో ఉంటారు. ప్రాణప్రతిష్ఠ జరిగే సోమవారం 100 మంది ఎస్ఎస్ఎఫ్ కమాండోలు విధుల్లో ఉంటారు. వీరికి నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్‌జీ) శిక్షణ అందించారు. ఎస్ఎస్ఎఫ్ గార్డులు ఉగ్రవాద వ్యతిరేక వ్యూహాలను తిప్పికొట్టడంలో నిష్ణాతులు. 1990 నుంచి రామజన్మభూమి ప్రాంతంలో సీఆర్పీఎఫ్ సిబ్బంది భద్రత కల్పించారు. ఇప్పుడు ప్రధాన ఆలయం వెలుపల విధులు నిర్వహించనుంది. రెడ్ జోన్‌లో పీఏసీ, యూపీ పోలీసులు, ఎస్ఎస్ఎఫ్ మొత్తంగా 1400 మందిని మోహరించామని ఎస్ఎస్ఎఫ్ మీడియా సెల్ ఇంచార్జ్ వివేక్ శ్రీ వాస్తవ తెలిపారు. ఎల్లో జోన్‌లో పీఏసీ, యూపీ సివిల్ పోలీసులు విధుల్లో ఉంటారు. ఆలయ




పరిసరాల్లో కొందరు ఎస్ఎస్ఎఫ్ సిబ్బంది పెట్రోలింగ్ చేస్తారు. అదనపు బలగాల సాయం కూడా తీసుకుంటారు. డ్రోన్లు, సీసీటీవీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా నిరంతరం భద్రతను పర్యవేక్షిస్తారు. భద్రతా విధుల్లో స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ కూడా పాల్గొంటుందని వివేక్ శ్రీ వాత్సవ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొంటున్న సంగతి తెలిసిందే. ప్రధాని భద్రత ఏర్పాట్లను ఎస్పీజీ పర్యవేక్షిస్తోంది. రామాలయ భద్రత విధుల్లో ఎస్పీజీ సిబ్బంది పాల్గొంటారు.

# భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగొద్దు

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద
- అమ్మవారి జాతర వేడుకలకు హాజరైన ఎమ్మెల్యేకు ఘన స్వాగతం, సత్కారం

**కుత్బుల్లాపూర్, జనవరి 20 (నినాదం న్యూస్):** శ్రీ చిత్తారమ్మ దేవి జాతర బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు జనవరి 20 శనివారం పలు విధాలైన హోమాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ వివేకానంద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించుటకు హాజరైనారు. అమ్మవారిని దర్శించుకొనుటకు వచ్చిన ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ ఫౌండర్ అండ్ చైర్మన్ కూన అంతయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శి ఆర్ బాలరాజు ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో, పూర్ణకుంభముతో ఘనంగా స్వాగతించి సత్కరించారు. అమ్మవారికి సమర్పించవలసిన పట్టు వస్త్రాలను ఎమ్మెల్యే తన తలపై మూసుకొని వెళ్లి అమ్మవారికి సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే చే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేతో పాటు అమ్మవారిని దర్శించుటకు వచ్చిన పార్టీ ముఖ్య నేతలు అందరిని శాలువాలతో పూలదండలతో ఘనంగా సత్కరించారు. అనంతరం చిత్తారమ్మ దేవాలయంలో చిత్తారమ్మ జాతర ఏర్పాట్లపై ఎమ్మెల్యే అధ్యక్షతన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో అత్యంత వైభవంగా జరిగే జాతరలల్లో చిత్తారమ్మ దేవి జాతర కూడా ఒకటని, ఈ జాతరలో అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం



కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి, బాలానగర్ డిసిపి ఎస్.శ్రీనివాసులు, ఇతర అధికారులు, పాక్స్ డైరెక్టర్ పరిస శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు విజయ రాంరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, రషీద్ బేగ్, జగద్గిరి గుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పి శంకర్ రెడ్డి, డి ఇంద్రసేనారెడ్డి, ఏ ఇంద్రసేన గుప్తా, ఎం పెంటారెడ్డి, జీ నర్సింహ, ఆర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మిక సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రవికుమార్



**సదాశివపేట, జనవరి 20(నినాదం న్యూస్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చేనేత విభాగం సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా సదాశివపేట మున్సిపల్ కౌన్సిలర్ గుండు రవికుమార్ నియామకమయ్యారు. ఈ మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం జిల్లా చైర్మన్ ప్రవీణ్ బాలే చేతుల మీదుగా గుండు రవికుమార్ నియామక పత్రం అందుకున్నారు. సందర్భంగా గుండు రవికుమార్ మాట్లాడుతూ జిల్లాలో చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత బీఆర్ఎస్ పాలనలో చేనేతల జీవన ప్రమాణాల్లో ఆశించిన ఫలితాలు కనిపించలేదన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి (నేత- వృత్తి) చేనేత సంక్షేమం కోసం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నారని గుండు రవికుమార్ పేర్కొన్నారు. టిపిసిసి చేనేత విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా తనను నియమించినందుకు గుండు రవికుమార్ ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి, రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించాలి

- బిజెపి రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 20 నినాదం న్యూస్):** ఈనెల 22 సోమవారం అయోధ్యలో శ్రీరాముని పాలన ప్రతిష్ట సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని బిజెపి రాష్ట్ర నాయకులు, అయోధ్య శ్రీరామ మందిర్ దర్శన్ అభియాన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండాపురం జగన్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ఆయన మాట్లాడుతూ అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని, తెలంగాణ ప్రభుత్వం కూడా ఈనెల 22న సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. దేశమంతా పండుగ వాతావరణం నెలకొందని శ్రీరాముని ప్రాణప్రతిష్ట కార్యక్రమం ప్రజలందరూ భక్తితో పాల్గొనే విధంగా స్కూల్లకు, ప్రభుత్వ కార్యాలయం సెలవు దినం ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.

# పేటలో సామాజిక తనిఖీ ప్రజావేదిక

- 29 గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పథకం ఆడిట్
- ఉపాధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు
- అదనపు డీఆర్డిఓ వామన్ రావు

**సదాశివపేట జనవరి 20(నినాదం న్యూస్):** మండలంలోని 29 గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులపై శనివారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో అడిషనల్ డిఆర్డిఓ వామన్ రావు ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా మార్చ్ 2022 నుంచి మార్చ్ 2023 వరకు చేపట్టిన రూ. 4 కోట్ల ఖర్చుతో వివిధ రకాల పనులు చేసినట్లు అధికారులు వెల్లడించారు. పనుల్లో అవకతవకలను వెల్లడించారు. అడిషనల్ డిఆర్డిఓ వామన్ రావు మాట్లాడుతూ గ్రామ పంచాయితీల్లో చేపట్టిన పనుల్లో అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. పలు పనుల్లో తేడాలు కనిపించడంతో నిర్లక్ష్యం




వహించిన వారిపై పెనాల్టీతో పాటు రికవరీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పూజ, ఎంపీ ఓ నారాయణ, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రజలు ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- శిబిరాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 20( నినాదం న్యూస్):** 18 సంవత్సరాల నిండిన ప్రతిఒక్కరు ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలని ప్రత్యేక హోదా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పిలుపునిచ్చారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు-చేర్పులకు అవకాశం కల్పిస్తూ పోలింగ్ బూత్ ల పరిధిలో శని, ఆది వారాలలో ( 20, 21 తేదీలలో) ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి శనివారం పలు పోలింగ్ బూత్ లను సందర్శించి పరిశీలించారు. సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓ ట రు నమోదు శిబిరాల నిర్వహణ తీరుతెన్నులు పరిశీలించారు. ఆయా బి ఎల్ ఓల వద్ద గల ఓటరు జాబితాలను పరిశీలించారు. ప్రత్యేక శిబిరంలో అప్పటి వరకు ఎంత మంది కొత్త ఓటర్లు నమోదు చేసుకున్నారు? ఎన్ని ఫారమ్ - 6, ఫారం -8 వచ్చాయని ఆరా తీసారు. ఆయా పోలింగ్ బూత్ లకు సంబంధించి ఓటర్ జాబితాలను పరిశీలిస్తూ చనిపోయిన, డూప్లికేట్ ఓటర్లకు సంబంధించి ఎన్ని వచ్చాయి? చనిపోయిన ఓటర్ల పేర్లు తొలగించారా? అంటూ ఆరా తీశారు. సంబంధిత బిఎల్వోలు చెప్పిన మేరకు ఓటర్ జాబితాలో ఆయా వివరాలను పరిశీలించారు. కొత్త ఓటర్ నమోదు ఉన్నాయా, ఇప్పటివరకు ఫారం - 6 ఎన్ని వచ్చాయి అన్న వివరాలను ఆయా బిఎల్ఓలను అడిగి తెలుసుకున్నారు. తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విధులకు ఆలస్యంగా వచ్చిన బిఎల్ఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయపాలన పాటించాలని, బాధ్యతగా పనిచేయాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో శనివారం,ఆదివారం అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10



గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక క్యాంపులను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఓటర్ జాబితాలో చనిపోయిన వారెవరూ ఉండకూడదని, వారి పేర్లను జాబితా నుండి తొలగించాలని, ఆయా నిబంధనలను పాటించాలని బి ఎల్ ఓ లకు సూచించారు. ప్రత్యేక శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జనవరి1,2024 నాటికి 18 సంవత్సరాలు నిండినయువతీ,యువకులు తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేలా చొరవ చూపాలన్నారు. అనంతరం తారా డిగ్రీ కళాశాలను సందర్శించారు. కళాశాల ప్రిన్సిపల్ కలెక్టర్ ను సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కళాశాలలో ఎంతమంది విద్యార్థులున్నారు? అందరూ ఓటరు గా నమోదయ్యారా? ఈ రెండు రోజులు ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నామని, ఇంకా అర్హత ఉండి ఓటరుగా నమోదు కాని విద్యార్థులు ఓటరుగా నమోదయ్యేలా ప్రోత్సహించాలని సూచించారు.కలెక్టర్ వెంట ఆర్డీఓ ,తహశీల్దార్లు, తారా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, తదితరులు ఉన్నారు.

# చిత్తారమ్మ దేవి బ్రహ్మోత్సవాల్లో చండీ హోమం, పూర్ణాహుతి

- భక్తిశ్రద్ధలతో హోమాలు బలి ప్రధానం నిర్వహించిన ఆలయ కమిటీ

**కుత్బుల్లాపూర్, జనవరి 20 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారావు గ్రామంలో దశాబ్దాల క్రితం భక్తుల పాలిట కొంగుబంగారంగా వెలసిన శ్రీ చిత్తారమ్మ దేవి బ్రహ్మోత్సవాల వేడుకల్లో భాగంగా శనివారం ప్రత్యేక హోమాలు, బలి ప్రధానం వంటి ప్రత్యేక వేడుకలు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా శనివారం ఉదయం ఆలయ అర్చకులు వేద పండితుల సమక్షంలో గవంత పూజలు మూల మంత్ర జపం ఆవహీయా దేవతా హోమాలు చండీ హోమం పూర్ణాహుతి బలి ప్రధానం రుత్విక్ సన్మానం వంటి ప్రత్యేక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఆలయ కమిటీ ఫౌండర్ అండ్ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆర్ బాలరాజు, ఇతర సభ్యులందరికీ కలిసి చండీ హోమం పూర్ణాహుతి బలి ప్రధానం వంటి శాస్త్రోక్త పద్ధతిలో దిగ్విజయంగా నిర్వహించారు. శనివారం నిర్వహించిన ప్రత్యేక హోమ కార్యక్రమాలలో కమిటీ సభ్యులందరూ వేద పండితుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు.



సాయంత్రం ఐదు గంటలకు పూలఘటం ఊరేగింపు ప్రత్యేక వేడుకలు గాజులరామారం గ్రామం నుండి ప్రారంభమై శ్రీ చిత్తారమ్మ దేవి ఆలయం వరకు వందలాది మంది భక్తుల కోలోహల మధ్య ఆనందోత్సాహంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన మూడవరోజు ఆదివారం శ్రీ చిత్తారమ్మ దేవి జాతర ప్రత్యేక కార్యక్రమాలను నిరాటంకంగా నిర్విఘ్నంగా జరిపించుటకు కావలసిన చర్యలు చేపట్టినట్లు ఆలయ కమిటీ చైర్మన్ అంతయ్య గౌడ్ వివరించారు.

# అన్నిదానాల కన్నా అన్నదానం గొప్పది

**అల్వాల్, జనవరి20 (నినాదం న్యూస్):** స్వర్గీయ చంద్ర రెడ్డి జ్ఞాపకార్థం కుమారులు కుసుగుండ్ల మల్లారెడ్డి . పాపిరెడ్డి ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిపించారు. .అంతకుముందు శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సునీత, మంజుల, దేవిక, గోపాల్ రెడ్డి ,మహిపాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, భాస్కర్. శ్రీనివాసరావు ,పాల్గొన్నారు.








## బాలికల విద్యారక్షణపై అవగాహన

**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 20 (నినాదం న్యూస్):** జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని వారోత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా శనివారం పట్టణంలోని గవర్నమెంట్ న్యూ హై స్కూల్, గ్రామసభల్లో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా బాల్య వివాహాలు లింగ వివక్షత లింగ సమానత్వం గురించి చట్టాలు, హెల్ప్ లైన్ నంబర్స్ గురించి వివరించారు. ఇందులో భాగంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి గారు మాట్లాడుతూ బాలికల విద్యా రక్షణ ప్రాముఖ్యతను వివరించారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమాలను ప్రయోజనాలను తెలిపారు. అనంతరం గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫసల్వాది సర్పంచి నిర్మలాదేవి, కులబ్గూర్ సర్పంచ్ ఆశం ఆలీ, పంచాయతీ సెక్రటరీలు,గ్రామస్తులు గవర్నమెంట్ న్యూ హైస్కూల్ షహనాజ్ ఫాతిమా, జెడ్పిహెచ్ఎస్ ఫసల్వాది హెచ్ ఎం సయ్యద్ వహీద్ పాషా పాల్గొన్నారు.

## నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ...

**సదాశివపేట, జనవరి 20(నినాదం న్యూస్):** సదాశివపేట పట్టణ పురవీధుల్లో, దేవాలయల పరిసరాల్లో ఫుట్ పాత్ పై పడుకుంటున్నా నిరుపేదలకు శుక్రవారం సదాశివపేట గవర్నమెంట్ హైస్కూల్ 1993-94 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు , ప్రధానోపాధ్యాయుడు పోల శ్రీనివాస ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. చలికాలంలో రోడ్లపై నిద్రించే వారికి పోల శ్రీనివాస్ సహకారంతో దుప్పట్లు అందజేసి మానవత్వం చాటుకున్నారు. వివిధ ప్రాంతాల్లో రహదారులపై నిద్రిస్తున్న వృద్ధులు, నిరాశయులు, అభాగ్యులు, అనాధలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాండురంగారెడ్డి, ప్రకాష్ రావు పాల్గొన్నారు.



## ప్రధాని నరేంద్ర మోడీ పథకాలపై ప్రచారం




**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 20 (నినాదం న్యూస్):** దేశ ప్రధాని నరేంద్ర మోడీ పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలనుప్రజలకు వివరించారు.శనివారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర లో భాగంగా సంగారెడ్డి పట్టణంలో ఐబి ప్రాంగణంలో ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాల్లో పేదల కోసం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎల్ఈడి ఎల్ఈడి వీడియోల ద్వారా ప్రజలకు చూపారు. ఈ సందర్భంగా కొండాపురం జగన్ మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అనేక పథకాలను ప్రజలకు వివరించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం ప్రభుత్వ డాక్టర్లు, వైద్య సిబ్బంది ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వికసి భారత్ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, కెనరా బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ రాజు, వికసిత్ భారత్ జిల్లా కోఆర్డినేటర్ కొండాపురం జగన్, కౌన్సిలర్ రమేష్, పట్టణ అధ్యక్షుడు రవిశంకర్, మురళీధర్ రెడ్డి, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని ఆదరించారు.. మరింత అభివృద్ధి చేపడతా..

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



**కుత్బుల్లాపూర్, జనవరి 20 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 9:30 సంవత్సరాలు చేపట్టిన అభివృద్ధిని ప్రజలందరూ గమనించి ఎన్నికల్లో తన ఆదరించి రాష్ట్రంలోని అత్యధిక మెజార్టీ అందించి గెలిపించారని, రానున్న కాలంలో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేపట్టి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ 4వ డివిజన్ నందు ఎమ్మెల్యే పార్టీ ముఖ్య నేతలతో కలిసి కృతజ్ఞతా యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత తొమ్మిదేళ్లలో చేపట్టిన అభివృద్ధి గుర్తుంచుకొని, తర్వాత ఐదేళ్లలో చేపట్టే అభివృద్ధిని ఆశించి మీలో ఒకడిగా, మీ ప్రజా ప్రతినిధిగా నన్ను ఎన్నుకొని ఇంతటి అఖండ విజయాన్ని అందించినందుకు కుత్బుల్లాపూర్ ప్రజానీకానికి ధన్యవాదాలు తెలియజేసేందుకు ఈ కృతజ్ఞత యాత్ర చేపట్టానన్నారు. మీ ఓటుతో నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు ,కో ఆప్షన్ సభ్యులు, ఆయా డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సంక్షేమ సంఘం నాయకులు, సభ్యులు, పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులో రాష్ట్రస్థాయి నృత్య పోటీలు

- పోస్టర్ విడుదల చేసిన ఎమ్మెల్యే..



**ఇల్లందు,జనవరి 20(నినాదం న్యూస్):** ఈనెల 26న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ డాన్సర్స్ అసోసియేషన్,ఇల్లందు బ్లూ మూన్స్ డాన్స్ స్టూడియో ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి నృత్య పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శ్యామ్,శ్రీకాంత్,రవితేజలు తెలిపారు.శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే కోరం కనకయ్య క్యాంపు కార్యాలయంలో డాన్స్ పోటీలకు సంబంధించిన పోస్టర్ ను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర స్థాయి నృత్య పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు.ఔత్సాహిక నృత్య కళాకారులను ప్రోత్సహిస్తున్న బ్లూ మూవీస్ డాన్స్ స్టూడియో ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ పోటీలకు అన్ని విధాల తమవంతు కృషి ఉంటుందని భరోసా కల్పించారు.అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ..జూనియర్ సీనియర్ విభాగాల్లో ఫోక్,వెస్టర్న్,క్లాసికల్ సోలో క్యాటగరిల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రతిభ కనబరిచి గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు అందజేస్తామని తెలిపారు.ఆసక్తి గల కళాకారులు 9949397834, 95502255636, 9949849832 నెంబర్లను సంప్రదించాలని కోరారు.మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు,టిడిపి ఇల్లందు కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ,కాంగ్రెస్ నాయకులు సాంబమూర్తి,సూర్యం,పింగళి నరేష్,హరినాథ్,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## దర్గాలో అయోధ్య రాముని విగ్రహ ప్రతిష్ట సంబరాలు

- 22న పట్టాభిరాముని ఊరేగింపు..
- ఇంటిటికి అక్షింతలు,ప్రసాదాలు..





**ఇల్లందు,జనవరి20(నినాదం న్యూస్):** రాముని జన్మ స్థలమైన అయోధ్యలో రామ మందిర నిర్మాణం పూర్తి అయింది.ఈ నేపథ్యంలో జనవరి 22 వ తేదీన శ్రీ రాముని ప్రాణప్రతిష్ట కార్యక్రమం నిర్వహించేందుకు ముహూర్తం కూడా ఖరారు చేశారు.ఈ సందర్భంగా పట్టణంలోని స్థానిక సత్యనారాయణపురం హజరత్ నాగుల్ మీరా దర్గాలో ముందుగానే సంబురాలు మొదలయ్యాయి. దర్గాలో మహిళలు ప్రత్యేకంగా రకరకాల ప్రసాదాలను సైతం తయారు చేయడంతో పండుగ వాతావరణం నెలకొంది.అయోధ్యలో విగ్రహ ప్రతిష్ట అనంతరం సత్యనారాయణపురం ఏరియాలో దర్గాలోని పట్టాభి రామున్ని వెండి ఉయ్యాలలో ఊరేగిస్తూ అక్షింతలను,అయిదు రకాల ప్రసాదాలను ఇంటింటికి పంపిణీ చేయడం జరుగుతుందని దర్గా కమిటీ సభ్యులు తెలిపారు.అదేవిధంగా సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి గెలుపొందిన భక్తులకు,కళాకారులకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.

## సీఆర్పీ ప్రమీలకు ఉపాధ్యాయుల సహాయం

- యాక్సిడెంట్లో గాయాలైన ప్రమీలకు ఎంఈఓ, ఉపాధ్యాయులు చేయూత...



**కారేపల్లి, జనవరి 20 (నినాదం న్యూస్):** ద్విచక్ర వాహనంపై వెళుతూ రోడ్డు ప్రమాదంలో గాయాలైన సిఆర్పి ప్రమీల కు శుక్రవారం ఎంఈఓ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు నగదు సహాయాన్ని అందించారు.కారేపల్లి మండల విద్యాశాఖ ఆఫీసులో ఔట్సోర్సింగ్ లో విధులు నిర్వహిస్తున్న సిఆర్పి ప్రమీలకు ఇటీవల బైక్ యాక్సిడెంట్ జరిగి ఇంటి వద్ద చికిత్స పొందుతున్నారు. సమాచారం తెలుసుకున్న టీఎస్ టీటీఎఫ్ (తెలంగాణ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్) నాయకులు ఆర్థిక సహాయంగా పద్నాలుగు వేలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అసలే చాలీచాలని జీతంతో కుటుంబం గడుపుతున్న ప్రమీల కు టీఎస్ టిటిఎఫ్ సింగరేణి మండల శాఖ తన వంతు సహాయం అందజేస్తుందని అన్నారు. తన వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం చేయడం సంతోషకరమన్నారు. అనంతరం ఆమెను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. టిఎస్ టిటిఎఫ్ సంఘం ఎప్పుడూ ఉపాధ్యాయ సమస్యలే మీద కాకుండా సేవా కార్యక్రమంలో కూడా ఎప్పుడు ముందు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల విద్యాశాఖ అధికారి దుగ్గిల జయరాజు, టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బానోత్ శ్యామ్ లాల్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ మంగ్యా నాయక్, జిల్లా గౌరవ అధ్యక్షులు కేలోత్ రాములు నాయక్, సింగరేణి మండల అధ్యక్షులు, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ అజ్మీర వీరు నాయక్, మండల గౌరవ అధ్యక్షులు బానోత్ మంగీలాల్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# నేడు సిద్ధార్థ యోగ విద్యాలయంలో ఆరోగ్య సమ్మేళనం

- తొమ్మిది రాష్ట్రాల నుండి 3000 మంది ప్రతినిధులు హాజరు
- 100 రకాల భారతీయ దేశవాళీ విత్తనాలు ప్రదర్శన
- ప్రకృతి వైద్యులు డాక్టర్ వై రామచంద్ర రావు



**పాలేరు, జనవరి 20(నినాదం న్యూస్):** ఎప్పుడా అని ఎదురు చూస్తున్న ప్రకృతి పండుగ రానే వచ్చింది. ప్రతి ఏడాది మాదిరే నేడే నేలకొండపల్లి పట్టణానికి సమీపంలో ఉన్న బౌద్ధ స్తూపం వద్ద సిద్ధార్థ యోగ విద్యాలయంలో భారత జాతీయ ఆరోగ్య సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు సిద్ధార్థ యోగ విద్యాలయం, డాక్టర్ రామచంద్ర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కే వై రామచంద్ర రావు తెలిపారు. శనివారం సిద్ధార్థ యోగ విద్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుండి ప్రారంభమయ్యే సమ్మేళనం సాయంత్రం వరకు అనేక రకాల ప్రకృతి సందేశాలు, సమీక్షలు, ప్రకృతి పదార్థాల ప్రదర్శనలు, వివిధ క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలతో ఆద్యాంతం ప్రకృతి ప్రేమికులను అలరించేలా ఆనందించేలా కార్యక్రమాలను రూపొందించామన్నారు. ఈ సమ్మేళనానికి దేశవ్యాప్తంగా తొమ్మిది రాష్ట్రాల నుండి 3000 మంది ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. నేటి ఆధునిక జీవన విధానంలో వచ్చిన మార్పుల్లో భాగంగా మనిషి ఆరోగ్యాన్ని ఆదమరచి డబ్బే పరమావధిగా భావించి ఉరుకులు పరుగులతో యంత్రంలా మారిపోతున్నాడన్నారు. డబ్బు సంపాదనే జీవిత లక్ష్యం కాదని అంతకుమించిన ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ భావితరాల భవిష్యత్తును తీర్చిదిద్దాలన్నారు. గత 24 ఏళ్లుగా స్థానిక సిద్ధార్థ యోగ విద్యాలయం కేంద్రంగా ప్రకృతి వైద్యంతో అనేక రుగ్మతలను నయం చేయించిన ఘటనలు అనేక ఉన్నాయన్నారు. ఒక్క తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా కేరళ, తమిళనాడు, కర్ణాటక, చత్తీస్గడ్ వంటి అనేక రాష్ట్రాలు, సుదూర ప్రాంతాల నుండి కూడా వేలాదిమంది ప్రకృతి ప్రేమికులు అనేక రుగ్మతులతో తమ కేంద్రానికి వచ్చిన తర్వాత పొందిన ప్రకృతి వైద్యంతో అత్యంత సంతృప్తికరమైన ఆరోగ్య జీవనాన్ని కొనసాగిస్తున్నామని ఆనందంగా తమ అనుభవాలను వ్యక్తం చేస్తుండడం సంతోషకరమన్నారు. ఈ సమ్మేళనంలో వివిధ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రకృతి పరమైన పరిష్కారాలు ఏమున్నాయి? వాటిని ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడంపై చర్చించడం, ప్రతి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ప్రకృతి వైద్య కేంద్రాలను నెలకొల్పడంపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. తద్వారా ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు నిర్ణయాలు చేయడం, భవిష్యత్తులో ఈ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా మరింత లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లడంపై కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా వైద్యశాస్త్రంలో నిష్ణాతులైన వారు, సామాజిక అభివృద్ధిని కాంక్షించే మేధావులు తమ అనుభవాలను సందేశాల రూపంలో మనకు అందించేందుకు హాజరవుతున్నారన్నారు. మరి ముఖ్యంగా షుగర్, బిపి, క్యాన్సర్, గర్భసంచి వ్యాధులు, కిడ్నీ ఫెయిల్యూర్, లివర్ ప్లాంటేషన్ దశలో వచ్చి తమ జబ్బులను నయం చేసుకున్న అనేకమంది విజయం సాధించిన విజేతలు ఈ సమ్మేళనంలో బాగుపడిన తమ జీవితాలను అనుభవాలను తెలియజేస్తారన్నారు. మన అన్నదాతలు భారత గడ్డమీద పండిస్తున్న వంద రకాల భారత దేశవాళి వరి విత్తనాలు, కూరగాయల విత్తనాలు, ఆకుకూరల విత్తనాలను ప్రదర్శించడం జరుగుతుందన్నారు. భారత పురాతన మల్ల గేమ్ ప్రదర్శన, బాల బాలికలచే వివిధ సాంస్కృతిక కళా ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎర్ర బియ్యం నల్ల బియ్యం వంటి సహజ సిద్ధమైన పదార్థాలచే భోజనాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఇంటింటి ఉద్యమంలా ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలన్నారు. ప్రతి అమ్మ ఒక డాక్టర్ కావాలని నాడు మనకు వచ్చే ప్రతి చిన్న ఆరోగ్య సమస్యకు వంటింట్లో అమ్మ అందించే వాము, ఇంగువ, మెంతులు, జీలకర్ర, ఆముదాలు వంటి పదార్థాలను అందించి నయం చేసిందన్నారు. అటువంటి ప్రాచీన ప్రకృతి వైద్య పదార్థాలను, శాస్త్ర సాంకేతిక విజ్ఞానంతో భవిష్యత్తు తరాలకు అందించడమే లక్ష్యంగా చేసే కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు రాజారెడ్డి, శ్యాంసుందర్, ప్రసాద్, మధుసూదన్ రావు, వరప్రసాద్, అప్పారావు, పలువురు వాలంటీర్లు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు '2024' క్యాలెండర్ ఆవిష్కరణ





- ఎమ్మెల్యేను సన్మానించిన యూత్ నాయకులు..

**ఇల్లందు,జనవరి20(నినాదం న్యూస్):** మున్నూరు కాపు సంఘం ఇల్లందు 2024 సంవత్సరము నూతన క్యాలెండర్ ను శనివారం పట్టణంలోని అయితా ఫంక్షన్ హాల్ లో స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యతో పాటుగా ఆ సంఘ నాయకుల చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..మున్నూరు కాపు కులస్తులు అన్ని రంగాల్లో అందరితో సమానంగా అభివృద్ధి పథంలో పయనించాలని అన్నారు. అనంతరం మున్నూరు కాపు ఇల్లందు ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని హరిబాబు ఆధ్వర్యంలో యూత్ నాయకులు పెద్దినేని రామకృష్ణ,రాజశేఖర్, సాయిచంద్, రాహుల్, రాకేష్ ఎమ్మెల్యే కోరం కనకయ్యను గజమాలతో ఘనంగా సన్మానించారు.మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు,ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి వల్లాల ప్రసాద్,పట్టణ అధ్యక్షులు పింగళి నరేష్,పగడాల చందు, మాధవ్ సురేంద్రబాబు,దంతాల ఆనంద్, శ్రీనివాస్, రాజూరి మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## సురక్షిత ప్రయాణం మన అందరి బాధ్యత..





- ప్రతిఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలి
- నియమ నిబంధనలను పాటించాలి
- సంగం వెంకట పుల్లయ్య

**సత్తుపల్లి జనవరి 20 (నినాదం న్యూస్)**
సత్తుపల్లి మోటార్ వెహికల్ అధికారి సంఘం వెంకట పుల్లయ్య ప్రతినిత్యం తన కార్యాలయానికి వచ్చే వారికి రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. నిత్యం కొంత సమయం కేటాయించి వాహనం నడిపే విధానం దగ్గర నుంచి లైసెన్స్ తీసుకునే వరకు పలు సలహాలు, సూచనలు ఇస్తున్నారు. ఆటో డ్రైవర్లు, ట్రాక్టర్ డ్రైవర్లు, లారీ డ్రైవర్లు, బస్ డ్రైవర్లు పాటించాల్సిన నియమ, నిబంధనలను వివరిస్తూ, ప్రమాదాలు జరిగితే తక్షణం చేయవలసిన చర్యల గురించి కూడా తెలియజేస్తున్నారు. కుటుంబానికి మనం ఆధారంగా ఉంటున్నామని, రహదారిపై ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని మన అజాగ్రత్త మన కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తుందని వారికి అర్థమయ్యేలా తెలియజేస్తున్నారు. రహదారి భద్రతపై అవగాహన చాలా ముఖ్యమని అన్నారు. ఎందుకంటే ఇది మన రోడ్లపై క్షతగాత్రులను, మరణాల సంఖ్యను తగ్గించడంలో సహాయ పడుతుందని తెలిపారు. అతివేగంగా ప్రయాణం చేయటం వలన తోటి ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారుతుందని, అతివేగం ప్రాణానికి మూల కారణమని, శరీరంలో ఏ భాగం పోయినా ఆ బాధ జీవితాంతం మనల్ని వేధిస్తుందని ఇతరులపై ఆధార పడవలసిన పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడపటం చాలా ప్రమాదకరమని మనతోపాటు రహదారిపై ప్రయాణించే వారు కూడా ప్రమాదంలో భాగమై మరణించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. సెల్ ఫోన్ తో వాహనం నడపటం నేటి యువతలో ఫ్యాషన్ అయిందని, ఈ ప్రయాణం మరణాన్ని ఆహ్వానించటమేనని తెలిపారు. కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు కారు ముందు భాగంలో ఉండే ఎయిర్ బ్యాగ్స్ తెరుచుకొని ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. ప్రతి ఒక్కరూ వాహనం నడపడం నేర్చుకొని లైసెన్స్ కలిగి ఉండాలని లేనిపక్షంలో క్రిమినల్ కేసులతో యువత జీవితాలు నాశనం అవుతాయని తెలియజేశారు. సురక్షితంగా ఉండటానికి, వాహనం నడపడానికి సరైన మార్గాన్ని తెలుసుకోవాలని తెలిపారు. బస్సు వంటి పెద్ద వాహనాన్ని నడుపుతున్నప్పుడు ఒకరికి ఎంత స్థలం అవసరమో తెలుసుకోవడం సవాలుగా ఉంటుంది కాబట్టి సరైన అవగాహన కలిగి వుండాలని చెప్పారు. సమీపంలో అత్యవసర వాహనాల కోసం తగినంత స్థలాన్ని వదిలివేయాలని సూచించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు జీవితంలో మనం వేసే ప్రతి అడుగు ముందుచూపుతో వేయాలని తెలిపారు. అదేవిధంగా మనల్ని, మనతోపాటు ప్రయాణించే వారిని సురక్షితంగా ఉండటానికి మీ దృష్టిని వాహనం నడపటం పై శ్రద్ధ చూపాలని తెలియజేశారు. వాహనం నడపటానికి మనస్సుకు ఏకాగ్రత అవసరమని, మీ మెదడు అలసిపోయినట్లు అనిపించినప్పుడు విరామం తీసుకునేలా చూసుకోవాలని అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా డ్రైవింగ్ చేస్తున్నప్పుడు కళ్ళు, చేతులు, మనస్సు నుండి వేరుగా ఉండకూడదని సూచించారు. ఈ నియమాలను తప్పనిసరిగా పాటించాలని మిమ్మల్ని మీ కుటుంబాలని సురక్షితంగా ఉంచడానికి సహాయపడుతుందని వాహనదారులను కోరారు.

**కాకర్లపల్లిలో భద్రతా మాసోత్సవాలు..**

సత్తుపల్లి మండలం కాకర్లపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలో "రోడ్డు భద్రతా మాసోత్సవాలు" నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాయులకు, ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా సత్తుపల్లి మోటార్ వెహికల్ అధికారి సంగం వెంకట పుల్లయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకట పుల్లయ్య మాట్లాడుతూ ఈ రోజులలో అనేక ప్రమాధాలు నిర్లక్ష్యం వలన, సరైన జాగ్రత్తలు పాటించక పోవడం వలన జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు సక్రమంగా పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను గురించి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు, మిత్రులకు అవగాహన కల్పించాలని కోరారు. నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు గుర్చి అవగాహన కోసం పాఠ్యపుస్తకంలో పాఠ్యాంశంగా చేప్పడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా చదువుకునే పిల్లలు రహదారిపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించటం ముఖ్యమైన అంశమని పేర్కొన్నారు. వినాయకుడి లాగా మనకు ఒక 'తల' పోతే మరొక 'తల' రాదని తెలిపారు. ఈ కార్మక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు రాజేశ్వరరావు, సహపాధ్యాయులు రాంబాబు, సురేష్, మంగలి మోహన్, శేషాచార్యులు, సుదర్శనమ్మ, గోపి, రమాదేవి, సుజాత, నాగమ్మ, ఆర్టీవో సిబ్బంది కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## 108లో ప్రసవం



**ఆళ్లపల్లి, జనవరి 20 నినాదం న్యూస్:** మండల పరిధిలోని అనంతోగు గ్రామానికి చెందిన గర్భిణీ ,పొయిబోయిన యశోద పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో తన భర్త కిరణ్ 108 సమాచారం అందించారు సమాచారం అందుకున్న సిబ్బంది పుటాహుటిన ఆనంతోగు చేరుకొని గర్భిణీ యశోదను మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలకు తరలించే క్రమంలో పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో మార్గమధ్యలోని 108 సిబ్బంది పరమ భాగ్యమ్మ పైలట్ శ్రీ హర్ష ఈ ఆర్ సి పి గోపి సూచనల మేరకు ప్రసం చేశారు యశోద మగ శిశువుకు జన్మనిచ్చింది అనంతరం మండల కేంద్రంలో ప్రాథమిక వైద్యశాలకు తరలించారు.

## మహేష్ పార్థివ దేహానికి నివాళి



**ఇల్లందు,జనవరి20(నినాదం న్యూస్):** మున్సిపల్ పరిధిలోని 24వ వార్డు నివాసి,వీఆర్ఏ మహేష్ చీమల కొద్ది రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు.మరణవార్త విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ మహేష్ పార్థివ దేహానికి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించి భరోసా కల్పించారు.వార్డు కౌన్సిలర్ చీమల సుజాత,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శృతి,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన



**ఇల్లందు,జనవరి 20(నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఇల్లందు మండలంలోని రాగబోయినగూడెం పంచాయితీలో అవగాహన కల్పించారు.శనివారం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా ఆదేశాలతో సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా అధికారి శీలం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి బొమ్మెర ముత్యం కళాబృందం ఆటపాటలచే ప్రజలకు ఆరు గ్యారెంటీలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పమ్మి రవి,పాగి వెంకన్న, గురువయ్య,గోవింద్,వెంకట్,హుస్సేన్ పాల్గొన్నారు.

## పాఠశాల విద్యాకమిటీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల




**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 20 (నినాదం న్యూస్):** పాఠశాలలో విద్యా కమిటీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేశారు. శనివారం కోహిర్ మండలంలోని దిగ్వాల్ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో 10 వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల విద్యాపుగతికి కృషి చేయాలని, పిల్లలకు మొబైల్ పోకు టి.వి. లకు దూరంగా ఉంచి వారు చదువుకునేటట్లు చూడాలని, ఉదయం తమ పిల్లల్ని నిద్రలేపి చదివించాలని విద్యార్థులు ఉత్తను. ఫలితాలు సాధించే ందుకు సహకరించాలని ప్రధానోపాధ్యాయులు జాకీర్ హుస్సేన్ సూచించారు. సమావేశంలో "బేటీ బచావో - బేటి పడావో " కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లల చదువుకు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, కూతుర్ని కూడా కొడుకుతో సమానంగా చూడాలని, 18 సం నిండిన తరువాతనే ఆడపిల్లలకు వివాహాలు చేయాలని అవగాహన కల్పించారు. సమావేశం లో ప్రధానోపాధ్యాయులు జాకీకి హుసేన్ ప్రస్తుత ఎస్ఎంసి చైర్మెన్ నర్సిములు , వైస్ చైర్మెన్ తహసీమ్ అహ్మద్ తల్లి తండ్రుల సమక్షం లో పాఠశాల విద్యాకమిటి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎన్నికల నియమావళిని వివరించారు. చేటి బచావో - బేటిప క్వా కార్యక్రమంలోని రెండవ రోజులో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులతో సంతకాల సేకరణ నిర్వహించడం జరిగింది. పాఠశాల విద్యాకమిటి ఎన్నికలు 29-01-2024 సోమవారం రోజున నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికల్లో విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని పాఠశాల అభివృద్ధికి పాటుపడే మంచి విద్యాకమిటిని ఎన్నుకోవాలని కోరారు. కార్యక్రమం లో పాఠశాల విద్యాకమిటి అధ్యక్షులు నర్సిములు, ఉపాధ్యక్షులు తహసీమ్ అహ్మద్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీమతి విజయలక్ష్మి, శ్రీమహేశ్వర్ , శ్రీవసంతరాజు,హసీబుద్దీన్ వికార్, బద్రుద్దీన్, శ్రీమతి భార్గవి, శ్రీమతి లలత పాల్గొన్నారు.

# పరిమితికి మించిన వేగం పనికిరాదు

- రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత
- ఆర్టీవో రాచకొండ బాబు

**కోదాడ, జనవరి 20 (నినాదం న్యూస్)**
పరిమితికి మించిన వేగం పనికిరాదని,రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని హైదరాబాద్ ఆర్టీవో రాచకొండ బాబు అన్నారు.వాహనాలను నడిపే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను చాలా వరకు నియంత్రించవచ్చన్నారు.ముందుగా బయలుదేరు క్షేమంగా గమ్యం చేరు అనే నినాదంతో ఈ ఏడాది చేపట్టిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా కోదాడ ఆర్టీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన



కార్యక్రమంలోకానిస్టేబుళ్లు,విద్యార్థులు, డ్రైవర్‌లు, వాహనదారులు ఈ కార్యక్రమంలో పాల్గొని రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఆర్టీవో రాచకొండ బాబు మాట్లాడుతూ మద్యం తాగి నడపడం, సెల్‌ఫోన్ డ్రైవింగ్, ఓవర్‌టేక్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలతోనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఆలస్యంగా బయలుదేరి వేగంగా బండి నడిపి ప్రమాదాలకు గురికావడం కంటే ముందుగా బయలుదేరి క్షేమంగా గమ్యానికి చేరుకోవడం ముఖ్యమని చెప్పారు.ఫిబ్రవరి 14 వరకు కొనసాగనున్న రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థులు, డ్రైవర్లు, విద్యాసంస్థల ప్రతినిధులు,ఇతర అన్ని వర్గాలకు చెందిన వాహనదారుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందిస్తామన్నారు.

## బాల రాముని ప్రతిష్టాపన రోజు ఇంటింటా కాషాయజెండా ఎగరవేయాలి



**పరకాల, జనవరి 20 (నినాదం న్యూస్)**
శ్రీరాముడి జన్మభూమి లో శ్రీరామ కొత్త ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్యలో నిర్మించిన రామ మందిర శ్రీబాల రాముని ప్రతిష్ట మహోత్సవంలో 22వ తేదీ సోమవారం లో భాగంగా భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటి పై కాషాయ జెండా ఎగురవేస్తూ ఇంటి ఎదుట దీపాలంకరణ చేసి దీపావళి జరుపుకోవాలని బిజెపి జిల్లా నాయకులు పరకాల పురపాలక సంఘం 21వ కౌన్సిలర్ జయంత్ లాల్ అన్నారు. ఈ సందర్భంగా వారు 21 వ వార్డు పరిధిలో ప్రజలకు గడపగడపకు కాషాయ జెండా దీపావళి టపాసులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్యలో శ్రీ బాల రాముని ప్రతిష్ట మహోత్సవం రోజు 22 తేదీ సోమవారం ప్రతి ఒక్కరూ ఇంటి ఇంటికి దీపాలంకరణ చేసి కాషాయ జెండా ఎగరవేస్తూ టపాకాసులు కాల్చి సంబరాలు జరుపుకోవాలని వారికి ఇంటింటికి అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష



**కోదాడ, జనవరి 20 (నినాదం న్యూస్)**
కోదాడ పట్టణంలోని సిసి రెడ్డి పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలల్లో శనివారం జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా పకడ్బందీగా నిర్వహించినట్లు కోదాడ మండల విద్యాధికా సలీం షరీఫ్ తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో ఆరవ తరగతిలో ప్రవేశం పొందేందుకు ప్రస్తుత సంవత్సరం ఐదవ తరగతి లో ఉండి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ప్రవేశ పరీక్ష ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 వరకు నిర్వహించారు. బాలికల ఉన్నత పాఠశాలలో 201 మంది విద్యార్థులకు గాను 37 మంది గైర్హాజరు కాగా 164 మంది హాజరయ్యారు. అలాగే సెయింట్ జోసెఫ్ సీసీ రెడ్డి పాఠశాలలో 216 మంది విద్యార్థులకు గాను 36 మంది గైర్హజరుకాగా 180 మంది హాజరయ్యారు.

# మంత్రి సీతక్కను కలిసిన ఓపీఎస్‌లు

**కాటారం, జనవరి 20 (నినాదం న్యూస్)**
తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కను రాష్ట్ర ఓపీఎస్ సంఘం సభ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు.రాష్ట్రంలో 3000 మంది ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పంచాయతీ కార్యదర్శులుగా పనిచేస్తున్నామని అందులో 2000 మందిని మాత్రమే పర్మినెంట్ చేసి మిగతా 1000 మందిని పర్మినెంట్ చేయలేదని,అదేవిధంగా 1000 మందికి కూడా ఒక్కో జిల్లాలో ఒక్కో రకంగా జీతం అందుతుందని ఆ జీతం కూడా నెల నెలా రాక ఇబ్బందులు పడుతున్నామని ఓపీఎస్ లు సీతక్కకు విన్నవించుకున్నారు. ఓపీఎస్ లు ధర్నా చేపట్టిన సమయంలో కాంగ్రెస్ నేతలు మద్దతు తెలిపి అధికారంలోకి రాగానే న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి,కమిషనర్ సందీప్ కుమార్ సుల్తానియా దృష్టికి తీసుకొని వెళ్లి ఆదుకోవాలని కోరారు..దీనిపై మంత్రి సీతక్క సానుకూలంగా



స్పందించి పరిష్కారం అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు ఓపీఎస్ సంఘం బాధ్యులు తెలిపారు..ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఓపీఎస్ జిల్లా కమిటీ బాధ్యులు మాచర్ల సతీష్,రమేష్,రాకేష్,హేమంత్,దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ పట్టాలకు బ్యాంకు రుణాలు ఇవ్వాలి

- తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

**కాటారం, జనవరి 20 (నినాదం న్యూస్)**
ఆర్ఓఎఫ్ఆర్(పోడు) పట్టాలకు బ్యాంకు రుణాలు ఇవ్వాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సూదుల శంకర్ పోలం రాజేందర్ డిమాండ్ చేశారు. కాటారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆఫీస్ లో సమావేశమైన సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్వోఎఫ్ఆర్ అటవీ పట్టాలు ఇచ్చినప్పటికీ బ్యాంకు రుణాలు వర్తింపజేయడంలో వైఫల్యం చెందిందని తెలిపారు బ్యాంకు రుణాలు పోడు పట్టాలకు ఇవ్వకపోవడంతో రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అధిక వడ్డీలతో అప్పుల్లో కూరుకపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు, పోడు పట్టాలు పొందిన రైతులకు




బ్యాంకుల ద్వారా పంట రుణాలు ఇచ్చే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన పోరాటాలకు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దయ్యం వినోద్ కాల్వపల్లి కల్పన తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శ



**పరకాల, జనవరి 20 (నినాదం న్యూస్)**
పరకాల పురపాలక సంఘం పరిధిలో వివిధ కారణాల వలన మరణించిన ఒంటేరు సారమ్మ, కోయిల సుమలత, మాధాసి భార్గవి ల పార్థివ దేహాలకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యల శీను పూలమాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఒంటేరు శ్రవణ్,వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు,మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి, జిల్లా సేవదళ్ ఒంటేరు చందర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి,సీనియర్ నాయకులు గోనాథ్,బుర్ర రాజమౌళి, బొచ్చు కట్టయ్య,బొచ్చు బాబు,చంగల్,గూడెల్లి సదన్ కుమార్,ఒంటేరు రవికుమార్,గొట్టె రమేష్,బొచ్చు అనంత్, సంపత్,భిక్షపతి మరియు తదితరులు పాల్గొన్నారు.

# ముస్త్యాలపల్లి దర్గాను దర్శించుకున్న ఎమ్మెల్యే రేవూరి

**పరకాల, జనవరి 20 (నినాదం న్యూస్)**
నడికుడ మండలం ముస్త్యాలపల్లి గ్రామంలో ఘనంగా దర్గా (ఉర్సు) ఉత్సవాలు మొదలయ్యాయి...శనివారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్నారు . ఎమ్మెల్యేగా గెలిచి మొదటిసారిగా దర్గాకు వచ్చిన రేవూరి ప్రకాశ్ రెడ్డిని దర్గా పీఠాధిపతులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దర్గాను దర్శించుకుని చాదర్ కప్పి పీఠాధిపతులతో ప్రత్యేక ప్రార్థనలు చేసారు. ఈ సందర్భంగా శ్రీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా సర్వమత సన్నిధిగా పేరొందిన దర్గాను భక్తులు అధిక సంఖ్యలో హాజరై అవడం



సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం 22వ తేదీ సోమవారం సెలవు దినంగా ప్రకటించాలి

- కట్టగాని శ్రీకాంత్ గౌడ్



**పరకాల, జనవరి 20 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 22వ తేదీన సెలవు రోజుగా ప్రకటించాలని భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి కట్టగాని శ్రీకాంత్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు ఈ నెల 22వ తేదీ న అయోధ్య లో జరగబోయే రామమందిరం లో రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమం కోసం యావత్ ప్రపంచ ప్రజలందరు ఎదురుచూస్తున్న తరుణం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 22వ తేదీన సెలవు దినం గా ప్రకటించక పోవడం సిగ్గు చేటు వెంటనే సెలవు దీనంగా ప్రకటించాలి. అని డిమాండ్ చేశారు. దైవ కార్యక్రమంను ప్రజలందరూ భాగస్వాములయ్యేలా చూడాలని కోరారు. ప్రపంచ నలు దిశల అయోధ్య మందిరం ప్రాణ ప్రతిష్ట దైవ కార్యక్రమం కోసం ప్రజలందరు చూడటం చాలా సంతోషకరం అని కట్టగాని శ్రీకాంత్ గౌడ్ అన్నారు.

## ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిలో పండ్ల పంపిణీ



**పరకాల, జనవరి 20 (నినాదం న్యూస్)**
ప్రేమ కరణ సంస్థ చైర్మన్ బొచ్చు దిలీప్ జన్మదిన వేడుకలు పరకాల పట్టణంలోని ప్రభుత్వ సివిల్ హాస్పటల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. బర్త్డే సందర్భంగా ప్రభుత్వ సివిల్ హాస్పిటల్లో పేషెంట్లకు డాక్టర్ వరుణ్ మాధవ్ మరియు సుమన్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ చేయడం జరిగింది .. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బొచ్చు కృష్ణ. గుర్రం కిషన్. బొచ్చు శ్యామ్. బొచ్చు రమేష్. పైసా సతీష్. బొచ్చు సంపత్. బొచ్చు అనిల్. కార్తీక్ రాజశేఖర్ క్రాంతి కళ్యాణ్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## బాల రాముని ప్రాణ ప్రతిష్ట రోజున సెలవు ప్రకటించాలి

**చింతపల్లి, జనవరి 20 (నినాదం న్యూస్)**
అయోధ్యలో ఈ నెల 22న బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ప్రభుత్వ సెలవు ప్రకటించాలని మండల బజరంగ్దళ్ అధ్యక్షుడు ప్రదీప్ కోరారు. కేంద్రంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ 500 సంవత్సరాలుగా ప్రజలు ఎదురు చూస్తున్న మహోన్నత కార్యక్రమం ఈ నెల 22న ఆవిష్కృతం కానుందని అన్నారు.ఈ అద్భుతమైన కార్యక్రమాన్ని తిలకించడానికి ప్రభుత్వం ఈ నెల 22 న అన్ని విద్యాసంస్థలు,ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ప్రకటించాలని ఆయన కోరారు.

## 22 నుండి నూతన మున్సిపల్ కార్యాలయంలో పుర సేవలు

- కమిషనర్ శేషు..

**పరకాల, జనవరి 20 (నినాదం న్యూస్)**
మున్సిపల్ చైర్ పర్సన్ అనిత రామకృష్ణ ఆదేశాల మేరకు పరకాల పట్టణ కేంద్రంలోని వెల్లంపల్లి రోడ్డు జర్నలిస్టుల కాలనీ పక్కన నూతన పురపాలక సంఘ కార్యాలయంలో ఈనెల 22వ తేదీ సోమవారం నుండి పురసేవలు నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ శేషు పత్రిక ముఖంగా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన పురపాలక సంఘ భవనం పట్టణ ప్రజలకు సేవలు అందించుటకు అందుబాటులోకి వచ్చినందున మున్సిపల్ చైర్ పర్సన్ అనిత రామకృష్ణ మున్సిపల్ కార్యాలయం నుండి పట్టణ ప్రజలకు కార్యకలాపాలు నిర్వహించుటకు ఆదేశించడం జరిగింది. వారి ఆదేశానుసారంగాకావున తేది:22. సోమవారం రోజు నుండి పరకాల పట్టణములోని వెల్లంపల్లి రోడ్డు నందు గల నూతన మున్సిపల్ కార్యాలయము నుండి పట్టణ ప్రజలకు సేవలు అందిస్తూ, కార్యకాలాపాలు నిర్వహించడం జరుగుతుంది అని కమిషనర్ శేషు తెలియజేశారు.

# నిఖిలకే...మా మద్దతు

- ఆమె మా నూతన మున్సిపల్ చైర్ పర్సన్
- డబ్బులకు, ప్రలోభాలకు గురి కాలేదు
- అభివృద్ధి కొరకే మా ఆరాటం, పోరాటం
- చైర్మన్ వైస్ చైర్మన్ అసమర్ధత వలనే అవిశ్వాస తీర్మానానికి సిద్ధమయ్యాం
- టిఆర్ఎస్ అసమ్మతి కౌన్సిలర్లు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, జనవరి 20 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర రాజకీయాలలో పెను మార్పులు సంభవిస్తున్నాయి. ముఖ్యంగా మున్సిపాలిటీలోని అసమ్మతి కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ లపై అవిశ్వాస తీర్మానానికి తెర లేపుతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మున్సిపాలిటీలో సైతం మున్సిపల్ చైర్మన్ లపై అవిశ్వాస తీర్మానం నెగ్గి ఆ పీఠాన్ని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు దక్కించుకున్న విషయం విదితమే.అదే అవిశ్వాస సెగ సూర్యాపేట మున్సిపాలిటీకి సైతం తాకడం, క్యాంపు రాజకీయాలకు తెర లేపడం, సొంత పార్టీ లోనే అసమ్మతి కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్ పేరు మాళ్ళ అన్న పూర్ణ పై తిరుగు బాటు బావుటా ఎగుర



వేయడం.

**కొండపల్లి నిఖిలకే మా మద్దతు**

31వ వార్డు టిఆర్ఎస్ కౌన్సిలర్ కొండపల్లి నిఖిల దిలీప్ రెడ్డి కే మా మద్దతు ఉంటుందని, ఆమెనే మా నూతన మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్ను కుంటామని అసమ్మతి కౌన్సిలర్లు కరాకండిగా చెబుతున్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్ అసమర్ధత విసిగి పోయామని ఏ రోజు మమ్ములను కౌన్సిలర్ గా గుర్తించలేదని వాపోయారు.

**అభివృద్ధి కొరకే మా ఆరాటం**

వార్డు ప్రజలు నమ్మకంతో మమ్ములను కౌన్సిలర్లుగా గెలిపించారని వార్డు



అభివృద్ధి కొరకు అవిశ్వాస తీర్మానాన్ని పెడుతున్నామని డబ్బులకు ప్రలోభాలకు లొంగబోమని అభివృద్ధి కొరకే మా ఆరాటమని చెబుతున్నారు.

**అభివృద్ధి తక్కువ అవినీతి ఎక్కువ**

ఎస్సీ మహిళను మున్సిపల్ చైర్మన్ గా కౌన్సిలర్లు అందరం ఏకతాటిపై నిలబెడితే నాలుగు సంవత్సరాల కాలంలో అభివృద్ధి తక్కువ అవినీతి కి ఎక్కువగా పాల్పడ్డారని ప్రతి ఒక్క కౌన్సిలర్ ను ఇబ్బందులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జనవరి 27వ తారీకు అవిశ్వాస తీర్మానం నెగ్గి నూతన మున్సిపల్ చైర్ పర్సన్ గా కొండపల్లి నిఖిల దిలీప్ రెడ్డిని ఎన్ను కుంటామని స్పష్టం చేశారు. ఏది ఏమైనప్పటికీ స్వపక్షమే విపక్షంగా మారి అవిశ్వాసం తీర్మానం పెట్టడం పట్ల జిల్లా వ్యాప్తంగా చర్చనడుస్తుంది. రాజకీయాలు ఎప్పుడు ఎలా మలుపు తిరుగు తాయో అన్న నానుడికి అర్ధం వచ్చే విధంగా సూర్యాపేట రాజకీయాలు వేడెక్కడం గమనార్హం.

## పెండింగ్‌లో ఉన్న పనుల్ని త్వరతగతిన పూర్తి చేయాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి జిల్లా ప్రతినిధి, జనవరి 20 (నినాదం న్యూస్)**
పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో మంజూరు అయి పెండింగ్ లేదా ప్రోగ్రెస్ లో ఉన్న పనుల్ని త్వరతగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో జరుగుతున్న పనులపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 'మన ఊరు మన బడి'లో భాగంగా పెండింగ్ లో ఉన్న పనుల్ని త్వరగా పూర్తి చేయాలన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మరమ్మతులకు సంబంధించి 13 పనులు మంజూరు కాగా 11 పూర్తయ్యాయని అధికారులు కలెక్టర్ కు చెప్పగా మిగిలిన పనుల్ని కూడా త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. జాతీయ ఆరోగ్య మిషన్ 15 వ ఆర్థిక సంఘం కింద 62సబ్ సెంటర్లు మంజూరయ్యాయయని.. వాటికి సంబంధించి భూ సేకరణలో సమస్యలుంటే పరిష్కారం దిశగా ఎమ్మార్వో లకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ఎంఎన్ఆర్జీఎస్ కింద మంజూరైన 100 గ్రామ పంచాయతి భవనాలు, ఎస్టీఎస్డీఎఫ్ కింద మంజూరైన 21 గ్రామ పంచాయతి భవానాలు తొందరగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. అదేవిధంగా నిర్మాణ దశలో ఉన్న డబల్ బెడ్ రూమ్ పనుల్ని కూడా త్వరగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. ఎస్డీఎఫ్ గ్రాంటు కింద ఇంకా ప్రారంభం కాని పనుల్ని ఇపుడే గ్రౌండ్ చేయవద్దని సూచించారు. కాగా, సమావేశానికి హాజరు కాని ఇద్దరు ఎడ్యుకేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇంజనీరింగ్ ఏఈలకు షోకాస్ నోటీసులు జారి చేసారు. ఈ సమావేశంలో పంచాయతి రాజ్ ఈఈ మల్లయ్య, డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## రామభక్తిని చాటిచెప్పిన నారాయణ విద్యా సంస్థలు




**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 20 (నినాదం న్యూస్)**
అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ఆర్మూర్ నారాయణ విద్యార్థులు రామ భక్తిని చాటిచెప్పారు. శనివారం ఆర్మూర్ లోని పాఠశాల ఆవరణలో విద్యార్థులు శ్రీరామ అనే అక్షరంగా కూర్చున్నారు. రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా రామ భక్తిని ఈ విధంగా చాటిచెప్పిన ఆర్మూర్ నారాయణ పాఠశాల విద్యార్థులను జీఎం గోపాల్ రెడ్డి , ఏజీఎం శివాజీ పటేల్, ప్రధానోపాధ్యాయులు రాజని కుమారి , ఉపాధ్యాయులు అభినందించారు.

## కొచ్చి సైకియాట్రిక్ మహాసభలో పాల్గొన్న డా.విశాల్ ఆకుల



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 20 (నినాదం న్యూస్)**
ఇండియన్ సైకాట్రిక్ సొసైటీ స్థాపించి 75 సంవత్సరాల పూర్తి అయిన సందర్భంగా వార్షిక మహాసభలు కేరళ రాష్ట్రం లోని కొచ్చి లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన పరిశోధనలు గురించి చర్చించడం జరిగింది. ఈ జాతీయ మహాసభలకు ప్రొఫెసర్, న్యూరో సైకియాట్రిస్ట్ డాక్టర్ విశాల్ ఆకుల కు ఆహ్వానం అందింది. డాక్టర్ విశాల్ ఆకుల బృందం డాక్టర్ అరబింద బ్రహ్మ, డాక్టర్ కిషన్, డాక్టర్ ఫణికాంత్ తెలంగాణ నుండి పాల్గొన్నారు. ఆన్‌లైన్ గేమ్‌లు, ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల పిల్లలలో పెద్దలలో ఎలాంటి మానసిక సమస్యలు, ఎలా ఉండాలి, చికిత్స విధానాలు ఎలా ఉంటాయి అని యువ వైద్యులకు వివరించారు. అనంతరం సభ నిర్వాహకులు డాక్టర్ విశాల్ బృందం ను ప్రశంస పత్రం తో సత్కరించారు.

## తీదేడులో శ్రీరాముని అక్షింతల పంపిణీ



**చింతపల్లి, జనవరి 20 (నినాదం న్యూస్)**
మండలంలోని తీదేడు గ్రామంలో శ్రీరాముని అక్షింతల పంపిణీ కోసం మండల కేంద్రంలోని శివాలయములో శనివారం ఆ గ్రామ సర్పంచ్ జితేందర్ రెడ్డి ఉపసర్పంచ్ రమణారావులు అక్షింతలను తమ తలపై పెట్టుకుని తీదేడు గ్రామానికి తీసుకెళ్లారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సురేష్, మాజీ సర్పంచ్ డి. శ్రీనివాస్ యాదవ్ , కొర్వి గిరి, అశోక్ చారి తదితరులు పాల్గొన్నారు.

# చట్టాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలి

- న్యాయ చైతన్య సదస్సులో జిల్లా జడ్జి కె.సునీత

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 20 (నినాదం న్యూస్)**
చట్టాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా జడ్జి కె.సునీత హితవు పలికారు. అప్పుడే తాము ఏ పని చేయవచ్చు, ఏది చేయకూడదు అనే విషయాలు తెలుస్తాయని అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ధర్పల్లి మండలం దుబ్బాక గ్రామంలో నిర్వహించిన న్యాయ చైతన్య సదస్సుకు జిల్లా జడ్జితో పాటు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ ఎస్.కల్మేశ్వర్ తదితరులు విచ్చేసి ప్రజలకు చట్టాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ, పౌరులకు రాజ్యాంగం ద్వారా అనేక హక్కులు కల్పించబడ్డాయని అన్నారు. అయితే హక్కులతో పాటు ప్రతి ఒక్కరు తమ బాధ్యతలను సైతం గుర్తెరిగి వాటిని సక్రమంగా నిర్వర్తించినప్పుడే సమాజంలో చక్కటి పరిస్థితులు నెలకొంటాయని, అన్ని రంగాల్లో సత్వర అభివృద్ధి సాధ్యమవుతుందని సూచించారు. ముఖ్యంగా తాము ఏది చేయాలి, ఏది చేయకూడదు అనే విషయాలపై ప్రతి పౌరుడు పరిపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. పల్లెలు దేశానికి పట్టుగొమ్మలు అయినందున గ్రామస్థులు కలిసికట్టుగా ఐకమత్యంతో ఉంటూ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని హితవు పలికారు. ఈ దిశగా జిల్లాలోని ఆయా ప్రాంతాలలో గ్రామాభివృద్ధి కమిటీలు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. అయితే కొన్ని వీడీసీలు అనుసరిస్తున్న తీరుతో చెడ్డపేరు వస్తోందన్నారు. ఎవరైనా సరే చట్టానికి లోబడి పని చేస్తే ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఉండదని, చట్టాన్ని అతిక్రమించిన సందర్భాలలో చట్టపరంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఉత్పన్నం అవుతాయన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం, విక్రయాలు, చిన్నారులపై అఘాయిత్యాలు వంటి వాటికి కఠిన శిక్షలు ఉంటాయనే విషయం తెలుసుకోవాలని సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరు ఎదుటివారిని గౌరవించాలని, ఈ దిశగా పిల్లలకు చిన్ననాటి నుండే సత్ప్రవర్తనతో మెలిగేలా తల్లిదండ్రులు హితబోధ చేయాలని హితవు పలికారు. తద్వారా వారు బాధ్యతగల పౌరులుగా ఎదిగి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉంటారని అన్నారు. ఏవైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చని సూచించారు. ఈ సంస్థ ద్వారా అవసరమైన వారికి ఉచితంగానే న్యాయ సేవలు కూడా అందించబడతాయని తెలిపారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ గ్రామాల ప్రగతి కోసం, ప్రజల శ్రేయస్సును కాంక్షిస్తూ గ్రామాభివృద్ధి కమిటీలు తీసుకునే నిర్ణయాలపై ఎవరికీ ఎలాంటి అభ్యంతరాలు ఉండవని స్పష్టం చేశారు. ఈ దిశగా కృషి చేసే గ్రామ కమిటీలకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామన్నారు. గ్రామ కమిటీల తోడ్పాటుతో అన్ని హంగులను సంతరించుకుని ప్రగతి బాటలో పయనించిన అనేక గ్రామాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. అయితే ఇటీవలి కాలంలో పలు గ్రామాభివృద్ధి కమిటీలు బహిష్కరణ వేటు వేస్తున్నాయని, జరిమానాలు విధిస్తున్నాయని కొంతమంది జిల్లా న్యాయస్థానంతో పాటు, హైకోర్టును ఆశ్రయించారని, తమ దృష్టికి కూడా ఈ తరహా ఫిర్యాదులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఈ తరహాలో



చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం సమంజసం కాదని, చట్ట ఉల్లంఘన చర్యలు ఎంతమాత్రం హర్షణీయం కాదని హితవు పలికారు. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, వారి బాగోగుల కోసం గ్రామాభివృద్ధి కమిటీలు కృషి చేయాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలి తప్ప, ఎవరికివారు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి పద్మావతి, ట్రైనీ ఐ.పీ.ఎస్ చైతన్య, అదనపు డీసీపీ జయరాం, ఏసీపీ విజయసారథి, ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఎం.పీ.పీ సారిక, సర్పంచ్ వెంకటేష్, తహసీల్దార్ మాలతీ, ఎంపీడీఓ లక్ష్మణ్, గ్రామస్థులు, గ్రామ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

ప్రత్యేక ఓటర్ల నమోదు తీరుతెన్నుల పరిశీలన

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 20 (నినాదం న్యూస్)**
ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం కొనసాగుతున్న నేపథ్యంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు-చేర్పులకు వీలుగా పోలింగ్ బూత్ ల పరిధిలో క్షేత్రస్థాయిలో చేపడుతున్న చర్యలను పరిశీలించారు. డిచ్పల్లి మండలంలోని ఖిల్లా డిచ్పల్లి, బీబీపూర్, ధర్పల్లి మండలం రామడుగు పాఠశాలల్లో గల పోలింగ్ స్టేషన్లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఓటర్ల నమోదు, జాబితా నుండి పేర్ల తొలగింపు, మార్పులు-చేర్పుల కోసం చేపడుతున్న చర్యలు, అనుసరిస్తున్న పద్ధతులను అడిగి తెలుసుకుని, సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. 2024 జనవరి 01 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారిని గుర్తిస్తూ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేయించాలని బీ.ఎల్.ఓలకు సూచించారు. ప్రత్యేక ఓటరు నమోదు సందర్భంగా ఎంత మంది కొత్త ఓటర్లు పేర్లు నమోదు చేసుకున్నారు, ఈ కార్యక్రమం గురించి ముందస్తుగా గ్రామాలలో టాంటాం ద్వారా ప్రజలకు సమాచారం తెలియజేశారా, మృతి చెందిన ఓటర్ల పేర్లను విచారణ జరిపిన పక్కాగా నిర్ధారణ చేసుకున్న మీదట జాబితా నుండి తొలగించారా, ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులకు సంబంధించిన నిర్ణీత



దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉన్నాయా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆదివారం కూడా ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం కొనసాగుతుందని, యువ ఓటర్లు సద్వినియోగం చేసుకునేలా చూడాలని హితవు పలికారు. 18 ఏళ్ళు నిండిన వారందరు తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా చూడాలన్నారు. ప్రత్యేక నమోదు కార్యక్రమం సందర్భంగా వచ్చిన దరఖాస్తులను ఏ ఒక్కటి కూడా తప్పిపోకుండా వెంటదివెంట ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఓటరు తుది జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. కలెక్టర్ వెంట సంబంధిత మండలాల తహశీల్దార్లు, బూత్ లెవెల్ సూపర్వైజర్లు, అధికారులు ఉన్నారు.

## వనపర్తి కలెక్టరేట్‌లో భూసేకరణ ఫైల్స్ మాయం

- రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన జాయింట్ కలెక్టర్
- ఆరుగురు ఔట్సోర్సింగ్ సిబ్బందిపై కేసులు నమోదు చేసిన పోలీసులు

**వనపర్తి జిల్లా ప్రతినిధి, జనవరి 20 (నినాదం న్యూస్)**
వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాకు సంబంధించిన భూ సేకరణ ఫైల్స్ మాయమయ్యాయి. ఇందుకు సంబంధించి ఫైల్స్ మాయం అయినట్లు జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ) తిరుపతిరావు శుక్రవారం వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ లో ఆరుగురు ఔట్సోర్సింగ్ సిబ్బందిపై ఫిర్యాదు చేసినట్లు రూరల్ ఎస్సై నాగన్న తెలిపారు. ఫైల్స్ కు సంబంధించిన పూర్తి సమాచారం కోసం జాయింట్ కలెక్టర్ తిరుపతి రావు ను ఫోన్ ద్వారా సంప్రదించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

## శ్రీరాముడి ప్రతి ఇంటిపై ఎగరవేయాలి



**చింతపల్లి, జనవరి 20 (నినాదం న్యూస్)**
అయోధ్యలో శ్రీ బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట ఈనెల 22న జరగనున్నందున మండల కేంద్రంలోని ప్రతి ఇంటిపై శ్రీరాముడి పతాకాన్ని ఎగురవేయాలని స్థానిక షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ్య కోరారు. మండల కేంద్రంలోని ప్రతి ఇంటికి శనివారం శ్రీరాముడి జండాలు , ప్రమిదలు, క్యాలెండర్,బాబా ప్రసాదం ,శ్రీ సాయి సన్నిధి నుండి పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మహెూన్నత ఉత్సవాన్ని ప్రతి ఒక్కరు తమ అదృష్టంగా భావించి ఇంటిపై జెండాను కట్టి , 22 వ తేదీ సాయంత్రం దీపాలు వెలిగించి శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆశీర్వాదం పొందాలని ఆయన కోరారు.

## అనుమతి లేని అల్ఫోర్స్ జూనియర్ కళాశాల అడ్మిషన్లు తీసుకోవద్దు

- డిఐఈవోకు విద్యార్థి సంఘాల వినతి

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 20 (నినాదం న్యూస్)**
ఆల్‌ఫోర్స్ జూనియర్ కళాశాలకు నిజామాబాద్‌లో అనుమతులు లేవని, నిర్మాణ దశలో ఉన్నటువంటి కమర్షియల్ బిల్డింగ్‌లో విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్న ఆల్ ఫోర్స్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం డిఐఈవో రఘురాజ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ వెంటనే జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రఘురాజ్ స్పందించి అడ్మిషన్లు జరగకుండా చూడాలని దాంతోపాటు విద్యార్థులు తల్లిదండ్రులు మోసం చేస్తున్నటువంటి విద్యాసంస్థల పై క్రిమినల్ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ ముబారక్ నగర్, వినాయక్ నగర్ లో కమర్షియల్ భవనాలను చూపిస్తూ అదే ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాల తప్పుడు ప్రచారం చేస్తూ రోడ్డుకు ఇరువైపులా పెద్ద పెద్ద తప్పుడు



ర్యాంకుల ఓడింగులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఎలాంటి అనుమతులు లేకుండా ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలకు అనుమతులు ఉన్నాయని చెప్పి అబద్ధపు ప్రచారాలు చేస్తున్నటువంటి అల్ఫోర్స్ మేనేజ్మెంట్ పైన చర్యలు తీసుకోవాలన్నారు. లేకపోతే జిల్లా వ్యాప్తంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అందులో నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్, టీవీయూవీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లాల్ సింగ్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, పీడీఎస్ యూ జిల్లా కార్యదర్శి గణేష్, ఎఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం, టీఎస్ ఎఎఫ్ నాయకుడు మహేష్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి మహేష్ ,సహకార దర్శి సందీప్ పాల్గొన్నారు.

## ఓటరు నమోదు ప్రత్యేక క్యాంపెయిన్లను విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, జనవరి 20 (నినాదం న్యూస్)**
నేడు, రేపు నిర్వహిస్తున్న ఓటరు నమోదు ప్రత్యేక క్యాంపెయిన్ లను విజయవంతం చేసేందుకు బి.ఎల్. ఒ లు, సూపర్వైజర్లు, రెవెన్యూ సిబ్బంది కలిసికట్టుగా పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు.శనివారంనిర్వహించిన ప్రత్యేక క్యాంపెయిన్ సందర్భంగా గోపాలపేట, రేవల్లి మండలాల పరిధిలోని పలు పోలింగ్ స్టేషన్లను కలెక్టర్ సందర్శించారు. తాడిపర్తి



లోని 250, 251, 252 పోలింగ్ కేంద్రాలు, గోపాల్ పేట గ్రామంలోని 262-267 పోలింగ్ కేంద్రాలు, రేవల్లి మండల పరిధిలోని 277, 278 పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఆయా కేంద్రాల పరిధిలో కొత్తగా ఎన్రోల్ చేసుకున్న ఓటర్ల ఫారంలను, జాబితాలను పరిశీలించారు. అదేవిధంగా, చనిపోయిన ఓటర్ల తొలగింపు వివరాలను, డబల్ ఓట్లకు సంబంధించిన వివరాలను పరిశీలించి ఏమైనా లోపాలు ఉంటే సత్వరమే పూర్తి చేయాలనీ ఆదేశించారు. ఓటర్ల జాబితాకు సంబంధించి ఫోటోల పరంగా, భౌగోలిక పరంగా ఉన్న ఎర్రర్స్ తొలగించి ఆన్లైన్ లో తక్షణమే అప్డేట్ చేయాలని అధికారులకు సూచించారు. కేశంపేట గ్రామంలోని ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో బోర్డు పరీక్షల గురించి సూచనలు చేసారు. కేశం పేట ప్రాథమికోన్నత పాఠశాలలో వంటశాలను తనిఖీ చేసారు. ఈ సందర్భంగా గోపాలపేట తహసీల్దార్ శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ యాదయ్య, బీఎల్వో శివకుమార్, రేవల్లి తహసీల్దార్ లక్ష్మి పాల్గొన్నారు.

# గ్రేడ్ వన్‌లో వనపర్తి సింగిల్ విండో సొసైటీ

- సింగిల్ విండో అధ్యక్షులు వెంకట్రావు

**వనపర్తి జిల్లా ప్రతినిధి, జనవరి 20 (నినాదం న్యూస్)**
ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని వనపర్తి సింగిల్ విండో సొసైటీ గ్రేడ్ వన్ లో ఉందని సింగిల్ విండో అధ్యక్షులు వెంకట్రావు అన్నారు శనివారం రోజు సింగిల్ విండో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వనపర్తి సింగిల్ విండో నుండి గతంలో ఎల్టి లోన్లు పంట రుణాలు రైతులకు ఇవ్వడంతో రైతులు సకాలంలో చెల్లించడం పట్ల వనపర్తి సొసైటీ గ్రేడ్ వన్ సొసైటీ కింద ఉందని అన్నారు ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సహకారంతో ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు వనపర్తి సింగిల్ విండో సొసైటీ గ్రేడ్ వన్ రావడానికి రైతులు తీసుకున్న లోన్లు రికవరీ చేయడం పట్ల సొసైటీ లాభదాయకంగా ఒక కోటి నలభై లక్షలు మిగులు బడ్జెట్ కింద రావడంతో గ్రేడ్ వన్ స్థాయికి వచ్చిందని ఆయన అన్నారు గతంలో రైతులు తీసుకున్న రుణాలకు రుణమాఫీ కాగా మిగిలిన కొత్త రుణాలు ఇవ్వడం జరుగుతుందని వనపర్తి సొసైటీ ద్వారా రుణమాఫీకి అర్హులుగా ఉన్నవారు గతంలో లిస్టు ఇచ్చిన 1267 మంది రైతులు అర్హులుగా ఉన్నారని ఆరు కోట్ల 95 లక్షల 74,916 రూపాయలు గాను 964 మంది రైతులకు రుణమాఫీ నాలుగు కోట్ల 77 లక్షల ఇరవై ఒక వెయ్యి 600 రూపాయలు మాఫీ రావడం జరిగిందన్నారు 309 మంది రైతులకు ఇంకా రెండు కోట్ల 18 లక్షల 53000 రావాల్సిందన్నారు రుణమాఫీ అయిన వారికి తిరిగి అప్పు ఇవ్వనున్నట్లు వారిలో 532 మంది లోన్ ఇవ్వనున్నట్లు నాలుగు కోట్ల నాలుగు లక్షల 71 900 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు కొత్త లోన్లకు 94 లక్షల 43 వేల వేల రుణం ఇవ్వడం జరుగుతుందని వారిలో 162 మంది దరఖాస్తు చేసుకున్నారని అన్నారు వీరిలో 35 మంది కి నాలుగు లక్షల 99 వేలు దాకా ఇంకా అర్హతలో ఉన్నారని వారికి రుణాలు ఇచ్చేందుకు సొసైటీ తగిన చర్యలు తీసుకుంటుంది అన్నారు ఎల్టి లోన్ల కింద 22 మంది రైతులకు 81 లక్షల 75000 ఇవ్వడం జరిగిందని అన్నారు అలాగే గతంలో మంత్రి సహకారంతో చిమనగుంట గ్రామ శివారులో ఐదు ఎకరాల లావాని భూమి సొసైటీకి ఇవ్వడంతో పరిశ్రమ పెట్టుకోవడానికి నాబార్డ్ నుంచి లోన్ సౌకర్యం కల్పించారని అందుకు నాబార్డు నుంచి తక్కువ వడ్డీతో ఒక కోటి 60 లక్షల రూపాయలతో రెండు గోదాములు రెండు షెటర్లు మంజూరు కావడం జరిగిందన్నారు పాలకవర్గం కృషి వల్ల వనపర్తి సొసైటీ రైతులకు వెన్నంటూ ఉందని అన్నారు అలాగే వరి కొనుగోలు కేంద్రాలు సొసైటీ ద్వారా ఏడు సెంటర్లు ఉన్నాయని చిట్యాల అంకురు చిమనగుంటపల్లి పెద్దగూడెం చందాపూర్ సవాయిగూడెం



కడుకుంట్ల సెంటర్ల ద్వారా ఒక లక్ష 90 వేల బ్యాగులు వరి ధాన్యాన్ని సేకరించామని దాదాపు 80 వేల క్వింటాలు కొనుగోలు జరిగిందని చెప్పారు అలాగే రైతులకు వరి కొనుగోలు చేసిన రైతులకు డబ్బులు సకాలంలో అందించడం జరిగిందని మొన్న పండుగ సందర్భంగా అక్కడక్కడ రైతులకు డబ్బులు పడలేదని మాట్లాడడం కరెక్ట్ కాదన్నారు రైతులకు ఇచ్చే ధాన్యం కొనుగోలు డబ్బులు కొనుగోలు జరిగిన తర్వాత రైతుల నుండి ఓటిపి చెప్పడం ఆలస్యం కావడం పట్ల జాప్యం జరిగిందని తెలిపారు సొసైటీ పై తప్పుడు ఆరోపణలు చేసిన వారి విజ్ఞతకే వదిలేస్తామని అన్నారు కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ రాజు డైరెక్టర్లు బాలయ్య సొసైటీ సీఈవో గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్, బీజేపీ మధ్యే పోటీ

- కాంగ్రెస్ సొంతంగా ఇక్కడ గెలిచింది లేదు
- ప్రతిపక్షం పాత్ర సమర్థవంతంగా పోషిస్తాం
- బిఆర్ఎస్ ను ఎవరు చిల్చలేరు మేమంత కలిసే ఉన్నాం
- కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్



**కరీంనగర్, జనవరి 20 (నినాదం న్యూస్)**
కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం రోజున గంగుల కమలాకర్ మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూరానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచేది బీఆర్ఎస్ పార్టీయే తప్పకుండ బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుంది. మా అభ్యర్థి వినోద్ కుమార్ విజయం సాధిస్తారని తెలిపారు. వచ్చే ఎన్నికల లో కరీంనగర్ లో బీజేపీ, బీఆర్ఎస్ మధ్యే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ. కాంగ్రెస్ కు మాకు పోటీ లేదు ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో ఇంకా తెలియదు. ఇక్కడ ఒక సంప్రదాయం ఉన్నది పొన్నం ప్రభకర్ తరువాత మేము గెలిచాం మళ్ళీ బీజేపి గెలిసింది కాబట్టి ఇప్పుడు మేమే గెలుస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. 2014 లో మోడీ ప్రభుత్వంలో కరీంనగర్ లో బీఆర్ఎస్ గెలిచింది మోది మాయ బిజెపి గాలి ఉన్నపుడు కూడ మేము గెలిచాం. కాంగ్రెస్ కు పొన్నం ప్రభాకర్ తరవాత కాంగ్రెస్ కు ఓటు బ్యాంకు రాలేదు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ మూడవ స్థానానికే పరిమితం అయిందని చెప్పారు. కరీంనగర్లో కాంగ్రెస్ సొంతంగా ఇక్కడ గెలిచింది లేదు. ఆనాడు ఎమ్మెస్సార్ కూడా బీఆర్ఎస్ సపోర్ట్ తో గెలిచారు. మాకు రెండు సార్లు ప్రజలు అధికారం ఇచ్చారు. ఇప్పుడు కాంగ్రెస్ కు అధికారం ఇచ్చారు. ఆ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన అవసరం మాకు లేదు. ప్రజా తీర్పును శిరసావహిస్తం. ప్రజా తీర్పును గౌరవిస్తాం. మేము మళ్ళీ అధికారం లో వచ్చే విధంగా ప్రతిపక్ష పాత్రను సమర్ధవంతంగా పోషిస్తాం. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి మేము పోరాడుతాం. 1999లో చంద్రబాబు అధికారం లోకి వచ్చిన నెల రోజుల్లోనే ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభించింది. దానితో ఆ ప్రభావం స్థానిక సంస్థల ఎన్నికలపై పడింది. దానితో కరీంనగర్ లో కార్పొరేషన్ ఎన్నికలలో విజయం సాధించమన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నది అలాగే, ప్రభుత్వ తీరును బట్టి ప్రభావం ఉంటుందని తెలిపారు. మేము ఉమ్మడి జిల్లా లో అవిశ్వాసా లు పెట్టిన కరీంనగర్ లో మాత్రం ఆది జరగదన్నారు. కార్పొరేషన్ లో మేము పాలనలో ఉన్నాం మా కార్పొరేటర్స్ అందరం మేయర్ మేము ఉన్నాం కాబట్టి మమ్ములను బీఆరెస్ ను ఎవరూ చీల్చలేరు. మేమంతా కలిసే ఉంటాం. అన్నారు. భూ కబ్జాల విషయంలో చట్టపరంగా ఎవరు తప్పు చేసినా శిక్ష అనుభవించలిసిందే చట్టం తన పని చేస్తదాన్నారు. మా పాలనలో ఎంతో అభివృద్ధి చేశాం ఈ 45 రోజుల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి నిలిచిపోయింది. చెప్పారు. ఈ నెల 21వ తేదీన కార్యకర్తలతో నియోజవర్గ స్థాయి సమావేశం. 24 న పార్లమెంటు స్థాయి సోషల్ మీడియా సమావేశం ఏర్పాటు. చేసుకొని మా కార్యకర్తలకు అండగా ఉంటాం అన్నారు. ముఖ్య అతిథిగా కేటీఆర్ రానున్నారని తెలిపారు కరీంనగర్ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల విషయంలో రాజకీయాలు అవసరం లేదు. ప్రభుత్వం తరపున చేస్తామంటే స్వాగతిస్తాం బ్రహ్మోత్సవాలను భక్తి పరంగా చేయండి మిగిలిపోయిన అన్ని దేవాలయాలు పనులు కూడా పూర్తి చేసి తమ భక్తిని చాటాలన్నారు.

## అయోధ్య మందిరానికి సైకిల్ యాత్ర



**వెల్గటూర్, జనవరి 20 (నినాదం న్యూస్)**
అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా కరీంనగర్ నుండి అయోధ్యకు కరీంనగర్ యువకులు ఆదిత్య,వంశీ సైకిల్ యాత్ర చేపట్టారు. అయోధ్యకు ఎలాగైనా వెళ్ళాలని,చారిత్రక కార్యక్రమాన్ని చెరిగిపోని గుర్తుగా జీవితాంతం గుర్తించుకోవాలని కరీంనగర్ యువకులు వంశీ,ఆదిత్య సాహస యాత్రకు పూనుకున్నారు. శుక్రవారం కరీంనగర్ లో ఎంపీ బండి సంజయ్ జెండా ఊపి ప్రారంభించిన సైకిల్ యాత్ర శనివారం ఉదయం వెల్గటూర్ కి చేరుకుంది. రాముడి పై అచంచల భక్తితో ఐక్యతా సందేశం ఇవ్వడానికే సాహస యాత్రకు పూనుకున్నామని యువకులు తెలిపారు. సుమారు 20 రోజులు ప్రయాణం చేసి 1200 కిలోమీటర్ల దూరంలో ఉన్న అయోధ్యకు చేరుకుంటామని,వసతి,బసకు కావాల్సిన ఏర్పాట్లు చేసుకున్నామని శ్రీరాముని నామ స్మరణతో యాత్ర కొనసాగిస్తున్నామని అన్నారు.

## బొడిగ గాలన్న మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి, జనవరి 20 (నినాదం న్యూస్)**
మాజీ ఎమ్మెల్యే బోడిగ శోభ భర్త బొడిగా గాలన్న అనారోగ్యంతో మృతి చెందగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గాలన్న భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శోభక్కకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట జడ్పిటిసి పుల్కం అనురాధ-నర్సయ్య, నాయకులు బండపల్లి యాదగిరి, వీర్ల నర్సింగారావు, పుల్కం గంగన్న, కర్ర విద్యాసాగర్ రెడ్డి, సత్తు కనకయ్య, గంగాధర శంకర్, గుజ్జుల బాపురెడ్డి, గడ్డం అంజయ్య, వేముల భాస్కర్, బెజ్జంకి కళ్యాణ్, తడగొండ హనుమంతు, తడగొండ నర్సింగ్ బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అందరం కలిసికట్టుగా పని చేద్దాం

- హుజురాబాద్ నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడిపిద్దాం
- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, జనవరి 20 (నినాదం న్యూస్)**
హుజురాబాద్ పట్టణ మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి అధికారులందరితో సమీక్ష సమావేశం నిర్వహించిన హుజురాబాద్ నియోజకవర్గం లోని అన్ని ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు అందరు సహకరిస్తే కలిసికట్టుగా పనిచేసి హుజురాబాద్ నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం హుజరాబాద్ లోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మొదటి రివ్యూ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని అన్ని విభాగాల్లో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు ఏ సమస్య వచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎలాంటి అధికార ఒత్తిడిలకు లొంగకుండా అధికారులు, ఉద్యోగులు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని అన్నారు. ఒక్కో విభాగంతో ప్రతినెల రివ్యూ ఏర్పాటు చేసుకుందామని, అందులో సమస్యలను చర్చించుకుందాం అని అన్నారు. జనరల్ బాడీ సమావేశంలో కూడా సభ్యులు లేవనెత్తిన అంశాలను కూడా పిన్ చేయాలని అన్నారు. ప్రజల అన్ని సమస్యలను పరిష్కరించేలా అధికారులు ఉండాలని వారికి తన వంతు సహకారం తప్పక ఉంటుందని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు మెదలాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డిఓ రాజు, ఎమ్మార్వో విజయ్ కుమార్ లతోపాటు రెవెన్యూ, మండల పరిషత్, అగ్రికల్చర్, విద్యుత్, హెల్త్, ఐసిడిఎస్, వెటర్నరీ,మున్సిపల్, దేవాలయ, ఆర్ అండ్ బి, ఆర్టీసీ పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, విద్య ఫారెస్ట్ ఎక్సైజ్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## గ్రూప్స్ ఉచిత శిక్షణకు గడువు పొడిగింపు

**జగిత్యాల, జనవరి 20 (నినాదం న్యూస్)**
కరీంనగర్ బీసీ స్టడీసర్కిల్ లో గ్రూప్-1,2,3,4 ఫౌండేషన్ కోర్సుకు ఉచిత శిక్షణ కు దరఖాస్తులు ఈ నెల 24 వరకు గడువు పొడిగించినట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు వెబ్ సైట్ bcstudycircle.cgg.gov.inలో ఈ నెల 24లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. డిగ్రీ అర్హత కలిగిన ఉమ్మడి కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలకు చెందిననిరుద్యోగయువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.5లక్షలకు మించరాదన్నారు. దరఖాస్తుతో పాటు ఎస్ఎస్సీ, ఇంటర్, డిగ్రీ, లేటెస్ట్ కుల, ఆదాయ ధ్రువపత్రాలుఆధార్ కార్డ్, ఫొటోలను ఆన్లైన్ అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థిల ఎంపిక రిజర్వేషన్, డిగ్రీలో వచ్చినమార్కుల ఆధారంగా ఉంటుందని అన్నారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నెంబర్ : 0878 - 2268686 లో మరియు బీ.సి. స్టడీ సర్కిల్ నూతన భవనము,కరీంనగర్ కార్యాలయం ఆఫీసు వెళ్లల్లో సంప్రదించాలని సూచించారు.

## లారీలు నిలుపుటకు పార్కింగ్ స్థలం ఇవ్వాలి

- ఎమ్మెల్యేను కోరిన లారీ అసోసియేషన్



**జగిత్యాల, జనవరి 20 (నినాదం న్యూస్)**
జగిత్యాల పట్టణ లారీ అసోసియేషన్ సభ్యులు శనివారం జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. లారీలు నిలుపుకోవడానికి పార్కింగ్ స్థలం విషయంలో సమస్య ఉందని, పార్కింగ్ స్థలం కేటాయించాలని కోరగా స్పందించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లి సమస్యను పరిష్కారానికి కృషి చేస్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దేశాయ్,లారీ అసోసియేషన్ అధ్యక్షులు కలీం,అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భవన ప్రారంభోత్సవాన్ని వాయిదా వేయాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరిన ఎన్ఎస్‌యుఐ నాయకులు



**కరీంనగర్, జనవరి 20 (నినాదం న్యూస్)**
శాతవాహన యూనివర్సిటీలో భవన ప్రారంభోత్సవమును వాయిదా వేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరిన ఎన్.ఎస్.యు.ఐ నాయకులు,శాతవాహన విశ్వవిద్యాలయం పరిపాలనా భవనం మొదటి అంతస్తు నిర్మాణంపై క్వాలిటీ కంట్రోల్ తనిఖీ చేయుట, భవన ప్రారంభోత్సవంను వాయిదా వేయాలని కోరుతూ నేడు కరీంనగర్ జిల్లా ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు మునిగంటి అనిల్ ఆధ్వర్యంలోని పలువురు ఎన్ ఎస్ యు ఐ నాయకులు, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్. మల్లేష్ పదవీకాలం మే నెలతో ముగుస్తున్న సమయంలో అసంపూర్తిగా, నాసిరకంగా నిర్మాణం చేసిన పరిపాలనా భవనం ప్రారంభించడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారని, ఈ నిర్మాణం సీపీడబ్ల్యూ సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్ వారిచే కాకుండా లోకల్ ఏజెన్సీ తెలంగాణ స్టేట్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్, కరీంనగర్ కాంట్రాక్టర్ చే గత ప్రభుత్వపు పెద్దల సిఫారసుచే నిర్మాణం చేపట్టి ఈ నిర్మాణం పూర్తిగా నాసిరకంగా చేశారని దీనిపై అనేక అనుమానాలు ఉన్నందున సంబంధిత శాఖాధికారులచే క్వాలిటీ కంట్రోల్ తనిఖీ అనంతరమే భవనం ప్రారంభం చేయాలని, అప్పటివరకు వాయిదా వేయాలని లేదా కొత్త వీసీ ల నియామకం అనంతరం చేయాలని దీనిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ద్వారా కోరడం జరిగింది కోరుతూ లేఖ ప్రతిని ఉన్నత విద్యా ముఖ్య కార్యదర్శి, సెక్రటేరియేట్, హైదరాబాద్ రావడం జరిగిందని చెప్పారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన తుమ్మేటి సమ్మిరెడ్డి



**జమ్మికుంట, జనవరి 20 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెంకు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు జమ్మికుంట మాజీ ఉప సర్పంచ్,మాజీ కౌన్సిలర్ పొనగంటి శంకరయ్య ఇటీవల మృతి చెందగా జమ్మికుంట మార్కెట్ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పర్మార్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుని ఫోటోకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు తల్లి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. దశధిన కర్మకు హాజరై గుర్తురాలి ఫోటోకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మీరెడ్డి జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ యం.డి.సలీం, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ చిన్నింటి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ చాలీసా పారాయణం

**చొప్పదండి, జనవరి 20 (నినాదం న్యూస్)**
పట్టణంలోని పోచమ్మ గుడి వద్ద గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం ఆలయ కమిటీ సభ్యుల పిలుపుమేరకు సాయి మహిళా సేవా సమితి సభ్యులు దండ లావణ్య ఆధ్వర్యంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ చాలీసాలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బొడిగే వెంకన్న, బుసారపు రవీందర్, సిరిపురం శ్రీమాన్, బోడిగే సాయి కృష్ణ, సాయి మహిళా సేవా సమితి సభ్యులు దండే లావణ్య, దుస లావణ్య,దండే జమున,కటకం రమాదేవి,బ్రమనపల్లి లత, దుస శారద, భారతి, విజయ, ఇప్పనపల్లి విజయ లక్ష్మి, కొత్తపల్లి మంజుల, భక్తులు దూస రాము, దండే లింగన్న, కటకం మల్లికార్జున్ పాల్గొన్నారు.


## పాలకవర్గాన్ని అభినందించిన పాపయ్యపల్లి సర్పంచ్ వజ్జపల్లి ఆగయ్య



**జమ్మికుంట, జనవరి 20 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మండలంలోనీ పాపయ్యపల్లి గ్రామ సర్పంచ్ వజ్జపల్లి ఆగయ్య గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని అభినందనలు తెలిపి సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. పాపయ్యపల్లి గ్రామం ఒకప్పుడు ఉమ్మడి గ్రామ పంచాయతీ అయిన బిజిగిరి షరీఫ్ లో ఉన్న పాపయ్యపల్లి గ్రామాన్ని అప్పుడు ఉన్న ప్రభుత్వ 2018 లో గ్రామాల పునర్విభజనలో భాగంగా పాపయ్యపల్లి గ్రామాన్ని గ్రామ పంచాయతీ ఏర్పాటు చెందన్నారు. నూతన గ్రామపంచాయతీ మొట్ట మొదటిసారిగా అవకాశం కల్పించి నన్ను గ్రామ సర్పంచిగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పాకవర్గం గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు తోపాటు గ్రామంలో వార్డుల్లో సిసి రోడ్లు నిర్మించుకున్నామని తెలిపారు. గ్రామాన్ని పరిపాలించే అవకాశం ప్రజలు ఇచ్చారని ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉన్నామని తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి చేయాలంటే ఏ గ్రామమైన ఆ గ్రామం పాలకవర్గ సహాయ సహకారాలు సూచనలు ఉండడం వల్లే ఆ గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుండెకారి రాము ,గుండెకారి సరోజన, మీసాల శంకర్, ఆరెపల్లి స్వరూప, వజ్జపల్లి రాజు, తొర్నే సంజీవరావు, సూరం రవీందర్ ,శనిగరపు స్రవంతి, పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్, తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాలకు కేంద్ర పథకాలు తెల్పడమే వికసిత్ భారత్ లక్ష్యం

- బీజేపీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి



**జమ్మికుంట, జనవరి 20 (నినాదం న్యూస్)**
బీజేపీ కేంద్ర ప్రభుత్వం ప్రజల అభ్యున్నతి సంక్షేమం కోసం నిర్వహించే క్రార్యక్రమాలు అమలు చేస్తున్న పథకాల విషయంపై ప్రజల్లో అవగాహన కల్పించెందుకు ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని చివరి రోజు ఇల్లందకుంట మండల కేంద్రంలోని బోగంపాడు, పాతర్లపల్లి గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని, గ్రామాల్లో అట్టడుగు స్థాయి వర్గాల ప్రజలకు కూడా అర్థమయ్యేలా వివరించి, పూర్తి అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బోగంపాడు సర్పంచ్ జిల్లెల తిరుపతి రెడ్డి,పాతర్లపల్లి సర్పంచ్ రామ్ మల్లయ్య, ఎంపీటీసీ ఎక్కటి సంజీవ రెడ్డి,నాయకులు నర్ర మల్లారెడ్డి, నర్ర మధుకర్ రెడ్డి, సామ జైపాల్,జగన్ రెడ్డి,గణపతి రెడ్డి,కాసం శ్రీనివాస్ రెడ్డి వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.


## 26వ డివిజన్‌లో పర్యటించిన మేయర్ యాదగిరి సునీల్ రావు



**కరీంనగర్, జనవరి 20 (నినాదం న్యూస్)**
గత 4 సంవత్సరాలుగా మా పాలకవర్గం పరిపాలనలో కరీంనగర్ నగరం అభివృద్ధి పరంగా అనేక మార్పులు వచ్చాయని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ అభివృద్ధి లో భాగంగా శనివారం రోజు 26 వ డివిజన్ లో మేయర్ యాదగిరి సునీల్ రావు పర్యటించారు. స్థానిక కార్పోరేటర్ నక్క పద్మ కృష్ణతో కలిసి నగరపాలక సంస్థ కు చెందిన 9 లక్షల నిధులతో ఎస్ డబ్లీజీ డ్రైనేజీ పైపులైన్ పనులకు భూమీ పూజ చేసి పనులు ప్రారంబించారు. చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, కరీంనగర్ నగర ప్రజలు మా పాలకవర్గం చేసిన అభివృద్ధి పట్ల హర్షం వ్యక్తం చేస్తూ,చేసిన అభివృద్ధి పనులను ఆశీర్వదిస్తున్నారని అన్నారు. దానికి నిదర్శనం మొన్న జరిగిన శాసనసభ ఎన్నికలే కారణం అన్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో మళ్లీ మా నాయకులు గంగుల కమలాకర్ ను ఎమ్మెల్యే గా ఆశీర్వదించారని అన్నారు. కరీంనగర్ నగర అభివృద్దే మా ప్రధాన లక్యంగా మా పాలకవర్గం పని చేస్తుంద న్నారు. రాబోయే సంవత్సర కాలం పాటు కూడ కరీంనగర్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెస్తామని హామీ ఇచ్చారు. డివిజన్ వారిగా ఉన్న సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తు వస్తున్నట్లు తెలిపారు. శివారు ప్రాంతాలు, విలీన గ్రామాల అభివృద్ధి విషయంలో చాలా కార్యక్రమాలు చేపట్టామన్నారు. వేల కోట్ల నిధులు తెచ్చి నగరాన్ని సమాంతరంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. శివారు, విలీన గ్రామాల డివిజన్ లలో దశలవారిగా అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. విలీన గ్రామాల డివిజన్ల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు తెచ్చి అబివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలో ప్రజలకు ప్రతి రోజు నల్లా నీరు అందిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో నగరపాలక సంస్థ ప్రజలకు 24 గంటల మంచి నీరు అందించేందుకు చర్యలు తీస్కుంటున్నట్లు తెలిపారు. పాయిలెట్ ప్రాజెక్టు కింద హౌజింగ్ బోర్డు ప్రాంతాన్ని తీసుకొని ప్రతి రోజు నీరు అందించేందుకు ప్రాజెక్టును మార్చి మాసంలో ప్రారంభం చేస్తామన్నారు. బారత దేశంలో మొదటి సారిగా 24 గంటలు నీరు అందించే నగరంగా కరీంనగర్ నగరపాలక సంస్థ మారుతుందన్నారు.

## ఈ క్యాన్సర్ యువతలో ఎక్కువ వస్తుందట

### పరిశోధనలో కీలక అంశాలు.. లక్షణాలు ఏమిటి?



ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ కేసులు ప్రతి సంవత్సరం వేగంగా పెరుగుతున్నాయి. ఇప్పుడు యువత కూడా క్యాన్సర్ బాధితులుగా మారుతున్నట్లు అమెరికన్ క్యాన్సర్ సొసైటీ పరిశోధనలో వెల్లడైంది. యువతలో పెద్దప్రేగు క్యాన్సర్ పెరుగుతోంది. 50 ఏళ్లలోపు వారు ఎక్కువగా ఈ క్యాన్సర్ బాధితులుగా మారుతున్నారు. గత 10 సంవత్సరాలలో, పెద్దప్రేగు క్యాన్సర్ రోగుల సంఖ్య దాదాపు 20 రెట్లు పెరిగింది. సరైన ఆహారపు అలవాట్లు, చెదిరిన జీవనశైలి ఈ వ్యాధి వ్యాప్తికి ప్రధాన కారణాలు. క్యాన్సర్ జర్నల్ ఫర్ క్లినిషియన్స్‌లో ప్రచురించిన పరిశోధనలో పెద్దపేగు క్యాన్సర్ పెరగడానికి ఫాస్ట్ ఫుడ్ ప్రధాన కారణమని పేర్కొంది. ఫాస్ట్ ఫుడ్ తినే ట్రెండ్ కూడా నిరంతరం పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. చిన్నవయసులోనే ఫాస్ట్‌ఫుడ్‌ను వినియోగిస్తున్నారు. దీంతో ఈ క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయి. పరిశోధనలో, అనేక ఆసుపత్రుల క్యాన్సర్ విభాగాలకు వచ్చే రోగుల డేటా సేకరించింది. క్యాన్సర్ ఓపోడీకి వచ్చే చాలా మంది రోగులు 50 ఏళ్లలోపు వారేనని, వారిలో పెద్దపేగు క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని వెల్లడైంది. చాలా మంది రోగులు క్యాన్సర్‌ను ఆలస్యంగా గుర్తించడం జరుగుతుంది. కారణం ఈ క్యాన్సర్ గురించిన సమాచారం ప్రజల్లో కొరవడడమే. అటువంటి పరిస్థితిలో ప్రజలు పెద్దప్రేగు క్యాన్సర్ గురించి సమాచారాన్ని కలిగి ఉండటం చాలా ముఖ్యం.


**పెద్దప్రేగు క్యాన్సర్ లక్షణాలు ఏమిటి?**

ఆసుపత్రులకు వచ్చే రోగులలో చాలా మందికి పెద్దపేగు క్యాన్సర్ లక్షణాల గురించి తెలియదని పరిశోధనలు చెబుతున్నాయి. అటువంటి పరిస్థితిలో, ఈ క్యాన్సర్ గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. పెద్దపేగు క్యాన్సర్ లక్షణాలు ఏమిటో తెలుసుకుందాం.

మలం నుండి రక్తస్రావం
దీర్ఘకాలిక మలబద్ధకం సమస్య
ఎల్లప్పుడూ బలహీనంగా ఉండటం
జీర్ణక్రియలో సమస్యలు

**ప్రమాదంలో ఉండే వ్యక్తులు**

క్యాన్సర్ జర్నల్ ఫర్ క్లినిషియన్స్ చేసిన ఈ పరిశోధన ప్రకారం ఫాస్ట్ ఫుడ్ ఎక్కువగా తినేవారికి, ఆల్కహాల్ తీసుకునే వారికి పెద్దప్రేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో ఈ వ్యక్తులు ఫాస్ట్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. పెద్దపేగు క్యాన్సర్ పెరగడానికి పిజ్జా, బర్గర్లు తదితర ఫాస్ట్ ఫుడ్స్ ప్రధాన కారణమని ఆంకాలజిస్ట్ డాక్టర్ వినీత్ తల్వార్ చెబుతున్నారు. ఈ ఆహారంలో పిండి ఉంటుంది. ఇది సులభంగా జీర్ణం కాదు. దీని వల్ల ప్రజలు మలబద్ధకంతో బాధపడుతున్నారు. దీర్ఘకాలిక మలబద్ధకం ప్రేగులను ప్రభావితం చేస్తుంది. కొంత సమయం తర్వాత పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదం పెరుగుతుంది. నెలకు ఒకటి లేదా రెండు సార్లు ఫాస్ట్ ఫుడ్ తినడం వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదని, అయితే వారానికి రెండు మూడు సార్లు ఫాస్ట్ ఫుడ్ తింటుంటే భవిష్యత్తులో పెద్దపేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని డాక్టర్ వినీత్ చెబుతున్నారు.



# పిల్లల్లో థైరాయిడ్ లక్షణాలను ఎలా గుర్తించాలి?

థైరాయిడ్ సమస్య కేవలం పెద్దల్లో మాత్రమే వస్తుంది అనుకుంటే మాత్రం పొరపాటే. పిల్లల్లో సైతం ఈ సమస్య కనిపిస్తుంది. అయితే ఇటువంటి సమస్య పిల్లలో చాలా అరుదుగా కనిపిస్తుంది. థైరాయిడ్ గ్లాండ్ పిల్లల ఎదుగుదలలో సహాయ పడుతుంది. పిల్లలు పెరుగుతున్న సమయంలో ఈ హార్మోన్ ఎంతో అవసరమని నిపుణులు అంటున్నారు. అయితే థైరాయిడ్ సమస్యను ముందుగానే గుర్తించి.. చికిత్స తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. పిల్లల్లో థైరాయిడ్ లక్షణాలు ఎలా ఉంటాయి? వాటిని ఎలా గుర్తించాలో ఇప్పుడు చూద్దాం.

**హైపో థైరాయిడిజం పిల్లల్లో ఉంటే..**

థైరాయిడ్‌లో రెండు రాకాలు ఉంటాయి హైపో థైరాయిడిజం, హైపర్ థైరాయిడిజం. తక్కువ హార్మోన్లని ఉత్పత్తి చేస్తే దాన్ని హైపోథైరాయిడిజం అంటారు. ఇది నవజాత శిశు ల్లో కనిపించే సాధారణమైన సమస్య. పిల్లల్లో ఈ సమస్య వస్తే.. మల బద్ధకం, శక్తి తగ్గి పోవడం, పొడి చర్మం, అలసట, చలి, కండరాల నొప్పులు వంటివి కనిపిస్తాయి.

**హైపర్ థైరాయిడిజం లక్షణాలు ఉంటే..**

అదే పిల్లలో హైపర్ థైరాయిడిజం లక్షణాలు ఉంటే.. విపరీతమైన ఆకలి, బరువు తగ్గడం, నిద్ర సమస్యలు, తట్టుకోలేనంత చలి, కండరాలు బలహీనంగా ఉండటం, అతి సారం, అధిక చెమట పట్టడం, గుండె వేగంగా కొట్టుకో వడం, ఏకాగ్రతలో ఇబ్బంది, నిద్ర సమస్యలు వంటివి కనిపిస్తా యి. ఇలాంటి లక్షణాలు పిల్లల్లో కనిపిస్తే వెంటనే మీరు వైద్యుని వద్దకు తీసుకెళ్లడం మంచిది. పిల్లల పరిస్థితిని బట్టి వైద్యులు థైరాయిడ్ స్థాయిలను చెక్ చేస్తారు. టెస్టుల ద్వారా వాటిని నిర్ధారణ చేస్తారు. అయితే ఆహారా ల ద్వారా థైరాయిడ్ సమస్యను కొంత మేర తగ్గించుకోవచ్చు. పిల్లల్లో తేడాలను మొదట్లోనే గుర్తిస్తే చికిత్స త్వరగా అందించ వచ్చు. ఆలస్యం చేస్తే.. సమస్య పెరిగి శరీరంలో అనేక మార్పు లు చేటు చేసుకుంటాయి. పిల్లల్లో వచ్చే మార్పులను అప్పుడ ప్పుడూ గమనించడం మంచిది. థైరాయిడ్ సమస్యలు ఉన్న పిల్లలకు అయోడిన్, కాల్షియం, విటమిన్ డి ఉన్న ఆహారాలను ఖచ్చితంగా ఇవ్వాలి. అలాగే యాపిల్, ఆరెంజ్, ఓమేగా 3 ఫ్యాటీ యాసిడ్ ఫుడ్స్, పైనాపిల్, బెర్రీలు, వాల్ నట్స్, చేపలు, గుడ్లు వంటి ఆహారాలు ఇవ్వడం వల్ల కొంత మేర థైరాయిడ్ ప్రాబ్లమ్స్‌ని అదుపు చేయవచ్చు.



## అవని

### నడక వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి? నడకను ఎలా పెంచాలి?



ఉదయాన్నే చురుకైన నడక అయినా, మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత నడక అయినా చాలా ప్రయోజనాలు ఉన్నాయి. మనం వేసే ప్రతి అడుగు మనల్ని ఆరోగ్యకరమైన శరీరం, మనస్సు ప్రశాంతంగా ఉండేలా చేస్తుంది. ప్రస్తుతం జీవన శైలిలో మార్పులు రావడం కారణంగా చాలా మందికి రకరకాల అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. కానీ ప్రతిరోజు క్రమం తప్పకుండా వాకింగ్ చేస్తుంటే ఎన్నో అనారోగ్య సమస్యలను దూరం చేయవచ్చంటున్నారు నిపుణులు. ఇది హృదయ సంబంధ వ్యాధులు, అధిక రక్తపోటు , మధుమేహం లేదా కీళ్ల నొప్పులు వంటి సమస్యలను దూరం చేస్తుంది. ఇప్పుడున్న కాలంలో చాలా మంది వ్యాయామాలకు దూరమవుతున్నారు. గంటల తరబడి సీట్లలో కూర్చోవడం, తిన్న తర్వాత ఎలాంటి వాకింగ్ లేకపోవడం వల్ల ప్రతి ఒక్కరు బద్ధకస్తులుగా మారిపోతున్నారు. దీంతో వారికి అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. జీవనశైలిలో మార్పులు చేసుకుంటూ ప్రతి రోజు కొంత నడక నడిచినట్లయితే ఆరోగ్యం అదుపులో ఉంటుంది.

**మీ రోజువారీ నడకను మెరుగుపరచడానికి మార్గాలు**

మీరు ప్రతిరోజూ ఎంత సమయం నడవాలో ముందుగానే నిర్ణయిం చుకోండి. ప్రతిరోజూ మీ నడక సమయాన్ని కొద్దికొద్దిగా పెంచుకోండి. ఇది మీ శరీరం నడకకు అలవాటు పడటానికి సహాయపడుతుంది.

మీ దినచర్యలో అప్పుడప్పుడు కొంచెం నడవడం అలవాటు చేసుకోండి. ఎక్కువ సేపు కూర్చోవడానికి బదులు చుట్టూ తిరగండి.

పెడోమీటర్ లేదా ఫిట్‌నెస్ ట్రాకర్‌తో మీరు ప్రతిరోజూ ఎంత నడిచారో ట్రాక్ చేయండి. ఇది మరుసటి రోజు మరింత నడవడానికి మిమ్మల్ని ప్రేరేపిస్తుంది. వీలైనప్పుడల్లా ఎలివేటర్లకు బదులుగా మెట్లు ఎక్కడం, దిగడం ప్రాక్టీస్ చేయండి. మెట్లు ఎక్కడం మీ శరీరంలోని అనేక భాగాలకు వ్యాయామం అవుతుంది.


మీరు నడవడానికి సమయం కేటాయించలేకపోతే, ఫోన్‌లో మాట్లాడుతూ నడుస్తూ మాట్లాడండి. ఇంట్లో లేదా కార్యాలయంలో ఫోన్‌లో ఉన్నప్పుడు వేగంగా నడవండి.

మీ రోజువారీ షెడ్యూల్‌లో నడవడానికి స్థలాన్ని కేటాయించండి. ఉదయం లేదా సాయంత్రం లేదా భోజనం తర్వాత నడవడం అలవాటు చేసుకోండి.

ప్రతిరోజూ కొత్త ప్రదేశాలకు నడవండి. ఇది మీకు విసుగు కలిగించదు. కొత్త రోడ్లు, పార్క్, సరస్సు పెరుగుదలతో స్థలాన్ని మారుస్తూ ఉండండి.

## మార్కెట్

### అయోధ్య రామమందిరం కోసం డబ్బును విరాళంగా ఇస్తే పన్ను ఆదా చేయవచ్చా?



దేశంలో ప్రతి ఒక్కరి లావాదేవీలపై ఆదాయపు పన్ను శాఖ నిఘా ఉంచుతుంది. ఎవరు ఎలాంటి లావాదేవీలు చేస్తున్నారో పరిశీలిస్తుంది. ఇన్‌కమ్ ట్యాక్స్ నిబంధనల ప్రకారం ఎక్కువ లావాదేవీలు చేసిన వారు ఆదాయపు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. మరి కొందరు ఆలయాలకు విరాళాల రూపంలో డబ్బును సమర్పించుకుంటారు. మరి అలాంటికి ఆదాయపు పన్ను చెల్లించాల్సి ఉంటుందా? ఒక వ్యక్తి డబ్బును విరాళంగా ఇవ్వడానికి పేమెంట్ గేట్‌వేని ఉపయోగిస్తుంటే చెల్లింపు పూర్తయిన వెంటనే విరాళం రసీదు జారీ చేయబడుతుంది. ఎవరైనా డిమాండ్ డ్రాఫ్ట్, చెక్ వంటి ఇతర పద్ధతుల ద్వారా విరాళం ఇస్తున్నట్లయితే వివరాలను ధృవీకరించిన తర్వాత అయోధ్య రామమందిర్ ట్రస్ట్ ద్వారా రసీదు జారీ అవుతుంది. విరాళం రసీదుని డౌన్‌లోడ్ చేసుకోవడానికి 15 రోజుల తర్వాత వెబ్‌సైట్‌ను తనిఖీ చేయవచ్చు. అయోధ్య రామమందిర విరాళం హెల్ప్‌లైన్ ఏజెంట్ ప్రకారం.. చెల్లింపు గేట్‌వేని ఉపయోగించిన వారికి మాత్రమే తక్షణ విరాళం రసీదు జారీ చేస్తారు. వెరిఫికేషన్ తర్వాత ఇతర పద్ధతులను ఉపయోగించే వారికి రసీదు జారీ చేస్తారు. వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయబడుతుంది. శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వెబ్‌సైట్ ప్రకారం.. కేంద్ర ప్రభుత్వం 2020-2021 ఆర్థిక సంవత్సరం నుండి "శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం" చారిత్రక ప్రాముఖ్యత కలిగిన ప్రదేశంగా ప్రసిద్ధ ప్రజా ప్రార్థనా స్థలంగా నోటిఫై చేసింది. శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్రంలోని ఆలయ పునర్నిర్మాణం, మరమ్మత్తు కోసం చేసిన విరాళంలో 50% ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 80%+ (2) కింద మినహాయింపు పొందేందుకు అర్హమైనది.

### ఎన్‌పీసీఐతో గూగుల్ దోస్తీ.. ఇకపై విదేశాల్లోనూ యూపీఐ సేవలు

భారతదేశంలో డిజిటల్ పేమెంట్స్ గణనీయంగా పెరిగాయి. ఆన్‌లైన్ పేమెంట్స్ ఈ స్థాయిలో పెరగడానికి ఎన్‌పీసీఐ లాంచ్ చేసిన యూపీఐ సర్వీసులు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ప్రత్యక్ష నగదు చలామణీని తగ్గించేందుకు తీసుకొచ్చిన ఈ సిస్టమ్ సూపర్ హిట్ అయ్యింది. అయితే తాజాగా గూగుల్ ఇండియా డిజిటల్ సర్వీసెస్ (పి) లిమిటెడ్, ఎన్‌పీసీఐ ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్ (ఎన్ఐపిఎల్), నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ అయిన యూపీఐ సర్వీసులను ఇతర దేశాలకు విస్తరించడానికి అవగాహన ఒప్పందం (ఎంఓయూ)పై సంతకం చేసింది. గూగుల్ ఇండియన్, ఎన్‌పిసిఐ మధ్య సంతకం చేసిన అవగాహనా ఒప్పందానికి మూడు కీలక లక్ష్యాలు ఉన్నాయి. ఆ లక్ష్యాలతో పాటు ఎంఓయూ చేయడం వల్ల కలిగే లాభాలను ఓ సారి చూస్తాం.


## మార్కెట్‌లో తక్కువ ధరకే సూపర్ కార్స్

### స్టన్నింగ్ లుక్‌తో అమేజింగ్ ఫీచర్స్



టాటా పంచ్ ప్రస్తుతం భారతదేశంలో విక్రయిస్తున్న అత్యంత ప్రజాదరణ పొందిన కార్లలో ఒకటి. ఈ కారు చిన్నది అయినప్పటికీ మంచి గ్రౌండ్ క్లియరెన్స్ కలిగి ఉంది. ఇది భారతీయ రోడ్లకు చాలా ఆచరణాత్మక వాహనంగా ఉంటుంది. టాటా పంచ్ 1.2 లీటర్ల పెట్రోల్ ఇంజన్‌తో వస్తుంది. ఈ కారు 5 స్పీడ్ మాన్యువల్ లేదా ఏఎంటీకు జత చేసి వస్తుంద. ఈ కారు ధర రూ. 5.99 లక్షలు (ఎక్స్-షోరూమ్). టాటా పంచ్ కూడా సీఎన్‌జీ ఎంపికతో వస్తుందిజ డ్యూయల్-ట్యాంక్ టెక్నాలజీ కారణంగా మీ లగేజీకి కూడా స్థలం ఉంటుంది. హ్యుందాయ్ ఎక్స్టర్ టాటా పంచ్ ప్రత్యక్ష పోటీదారుగా ఉంది. ఇది హ్యుందాయ్ గ్రాండ్ ఐ 10 నియోస్ ఆధారంగా రూపొందించారు. ఈ కారు 1.2 లీటర్ల పెట్రోల్ ఇంజన్‌తో పని చేస్తుంది. 5 స్పీడ్ మాన్యువల్ లేదా ఏఎంటీ జత చేశారు. సన్‌రూఫ్, డాష్ క్యామ్, యాంబియంట్ లైటింగ్ వంటి ఫీచర్లతో వచ్చే ఈ కారు ధర రూ. 6.12 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఎక్స్‌టర్ సీఎన్‌జీ ఎంపికలో కూడా లభిస్తుంది. టాటా టియాగో ఒక అద్భుతమైన వాహనం. 1.2 లీటర్ల పెట్రోల్ ఇంజన్‌తో వచ్చే ఈ కారు 5 స్పీడ్ మాన్యువల్ లేదా ఏఎంటీ జత చేసి వస్తుంది. టియాగో ధర రూ. 5.59 లక్షలు. అలాగే ఈ కారు డ్యూయల్ ట్యాంక్ టెక్నాలజీతో పాటు సీఎన్‌జీ ఎంపిక కూడా ఉంది. ఇది ఇతర పోటీదారుల మాదిరిగా కాకుండా సామగ్రిని పెట్టుకోవడానికి స్థలం ఉండది. హ్యుందాయ్ గ్రాండ్ ఐ 10 నియోస్ ఒక అద్భుతమైన సిటీ కారు. ఇది ఒకరికి అవసరమైన అన్ని ఫీచర్లతో వస్తుంది. హ్యుందాయ్ తన అన్ని వేరియంట్లలో 6 ఎయిర్ బ్యాగ్లతో వస్తుంది. గ్రాండ్ ఐ10 నియోస్ 1.2 లీటర్ల పెట్రోల్ ఇంజన్‌తో మాన్యువల్ లేదా ఏఎంటీతో జత చేసి వస్తుంది. ఈ కారు ధర రూ. 5.84 లక్షలుగా ఉంటుంది. మారుతి సుజుకి వ్యాగన్ ఆర్ భారతదేశంలో అమ్మకానికి ఉన్న అత్యంత ప్రజాదరణ పొందిన కార్లలో ఒకటి. టాల్-బాయ్ డిజైన్ దాని స్థలం, ప్రాక్టికాలిటీ కారణంగా ప్రతి ఒక్కరూ ఇష్టపడతారు. వ్యాగన్ ఆర్ దాని టాప్ వేరియంట్లలో 1.0 లీటర్ల పెట్రోల్ లేదా 1.2 లీటర్ల పెట్రోల్ ఇంజన్ ఎంపికతో 5 స్పీడ్ మాన్యువల్ లేదా ఏఎంటీతో జత చేసి వస్తుంది. వ్యాగన్ ఆర్ ధర రూ. 5.55 లక్షలుగా ఉంది.

## గృహ రుణాలపై భారీగా పెరిగిన వడ్డీ రేట్లు..



వివిధ బ్యాంకుల్లో ఇంట్రెస్ట్ రేటు ఎలా ఉందంటే..? భారతదేశంలో సొంతింటి కలను నిజం చేసుకోవాలనుకునే వారికి బ్యాంకులు షాకిచ్చాయి. దేశంలోని అనేక బ్యాంకులు జనవరి 2024లో తమ రుణ రేట్లను సర్దుబాటు చేశాయి. ప్రత్యేకంగా మార్జినల్ కాస్ట్-బేస్డ్ లెండింగ్ రేట్లను సవరించడంతో వడ్డీ రేట్లు తగ్గాయి. ఇంచుమించు అన్ని బ్యాంకులు తక్కువ వడ్డీకే గృహ రుణాలను అందిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏయే బ్యాంకులు ఎంత శాతం వడ్డీకు రుణాలిస్తున్నాయో? ఓసారి తెలుసుకుందాం.

**ఐసీఐసీఐ బ్యాంక్**

ఐసీఐసీఐ బ్యాంక్ వెబ్‌సైట్ ప్రకారం జనవరి 1 నుంచి దాని ఎంసీఎల్ఆర్ రేటును 10 బేసిస్ పాయింట్లు పెంచింది. ఓవర్‌నైట్ రేటు మునుపటి 8.5 శాతం నుంచి 8.6 శాతానికి సర్దుబాటు చేశారు. ఒక నెల ఎంసీఎల్ఆర్ ఆధారిత రుణ రేటు మునుపటి 8.5 శాతంతో పోలిస్తే ఇప్పుడు 8.6 శాతం వద్ద ఉంది. అదనంగా మూడు నెలల రేటు 8.55 శాతం నుంచి 8.65 శాతానికి సవరించారు. ఆరు నెలల రేటు 8.90 శాతం నుంచి 9 శాతానికి, ఒక సంవత్సరం రేటు మునుపటి 9 శాతం నుంచి 9.10% వద్ద ఉంది.

**పంజాబ్ నేషనల్ బ్యాంక్**

పీఎన్‌బీ వెబ్‌సైట్ ప్రకారం జనవరి 1 నుంచి బ్యాంక్ తన రుణ రేట్లను కొద్దిగా పెంచింది. ఓవర్‌నైట్ రేటు ఇప్పుడు 8.25 శాతం నుంచి ఒక నెల రేటు 8.30 శాతానికి పెంచింది. మూడు నెలల రేటు 8.40 శాతం, ఆరు నెలల రేటు 8.60 శాతం, ఒక సంవత్సరం రేటు 8.70 శాతానికి చేరింది.

**యస్ బ్యాంక్**

యస్ బ్యాంక్ వెబ్‌సైట్‌లోని సమాచారం ప్రకారం కొత్త రేట్లు జనవరి 1 నుంచి అమలులోకి వస్తాయి. ఓవర్‌నైట్ రేటు 9.2 శాతం ఉండగా ఒక నెలకు ఎంసీఎల్ఆర్ ఆధారిత రుణ రేటు 9.45 శాతంగా ఉంది. మూడు నెలల రేటు 10 శాతం, ఆరు నెలల రేటు 10.25 శాతం, ఒక సంవత్సరం రేటు 10.50 శాతంగా ఉంది.

**బ్యాంక్ ఆఫ్ ఇండియా**

బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్‌లోని సమాచారం ప్రకారం బ్యాంక్ ఓవర్‌నైట్ పదవీకాలంలో 5 బేసిస్ పాయింట్లు పెరిగింది. ఇది జనవరి 1 నుండి అమలులోకి వచ్చింది. ఓవర్‌నైట్ రేటు ఇప్పుడు 8 శాతానికి చేరింది. ఒక నెలకు ఎంసీఎల్ఆర్ ఆధారిత రుణ రేటు 8.25 శాతం కాగా, మూడు నెలల రేటు 8.40 శాతం, ఆరు నెలల రేటు 8.60 శాతం, ఒక సంవత్సరం రేటు 8.80 శాతంగా ఉంది.

**బ్యాంక్ ఆఫ్ బరోడా**

బ్యాంక్ ఆఫ్ బరోడా జనవరి 12 నుంచి తన ఎంసీఎల్ఆర్‌ను సర్దుబాటు చేసింది. ఓవర్‌నైట్ ఎంసీఎల్ఆర్ మునుపటి 8 శాతం నుంచి 8.5 శాతానికి పెరిగింది. ఒక నెల ఎంసీఎల్ఆర్ 8.3 శాతం వద్ద మారలేదు. అయితే మూడు నెలల ఎంసీఎల్ఆర్ కూడా 8.4 శాతం వద్ద స్థిరంగా ఉంది. ఆరు నెలల ఎంసీఎల్ఆర్ మునుపటి 8.55 శాతం నుంచి 5 బేసిస్ పాయింట్లు స్వల్పంగా పెరిగి 8.60 శాతానికి చేరుకుంది. ఒక సంవత్సరం ఎంసీఎల్ఆర్ ఇప్పుడు 8.80 శాతానికి చేరుకుంది.

**కెనరా బ్యాంక్**

కెనరా బ్యాంక్ కూడా జనవరి 2024 నుంచి వివిధ కాలాల్లో బ్యాంక్ తన రుణ రేట్లను 5 బేసిస్ పాయింట్లు పెంచింది.

## ఈ పథకంలో వందల్లో పెట్టుబడితో లక్షల్లో రాబడి..?

### ప్రభుత్వ గ్యారెంటీతో వచ్చే పథకం వివరాలివే..!



పదవీ విరమణ తర్వాత ఎలాంటి ఆర్థిక సమస్యలు ఎదురుకాకూడదనే ఆశతో ప్రతి ఒక్కరూ కష్టపడి సంపాదించిన డబ్బును చిన్న మొత్తాలను పొదుపు చేస్తారు. అయితే ఈ లక్ష్యాన్ని సాధించడానికి, మీ పొదుపులను మార్గంలో పెట్టుబడి పెట్టవలసిన అవసరం ఉంది. మీరు కూడా భారీ నిధులను కూడబెట్టు కోవాలనుకుంటే మీరు పబ్లిక్ ప్రావిడెంట్‌పథకంలో పెట్టుబడి పెట్టవచ్చు. పీపీఎఫ్ పథకంలో పెట్టుబడి దీర్ఘకాలంలో లాభదాయకమైన ఒప్పందంగా ఉంటుంది. భారీ వడ్డీతో పాటు, మీ డిపాజిట్లపై ప్రభుత్వం కూడా హామీ ఇస్తుంది. ఇందులో పెట్టుబడి పెట్టడం ద్వారా వచ్చే రాబడి పూర్తిగా పన్ను రహితంగా ఈ పథకంలో చక్రవడ్డీ ప్రయోజనం కూడా అందుబాటులో ఉంది. దీనితో పాటు మీరు ఆదాయపు పన్ను సెక్షన్ 80 సీ కింద పీపీఎఫ్‌లో పెట్టుబడిపై పన్ను మినహాయింపు పొందవచ్చు.

పెట్టుబడి ఇలా

పెట్టుబడిదారులు కేవలం రూ. 500తో పీపీఎఫ్‌లో పెట్టుబడి పెట్టడం ప్రారంభించవచ్చు. అయితే ఒక సంవత్సరంలో గరిష్టంగా రూ. 1.5 లక్షల పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పథకంలో మెచ్యూరిటీ వ్యవధి 15 సంవత్సరాలు అంటే మీరు ఈ కాలానికి పెట్టుబడి పెట్టవచ్చు. కానీ మీరు మెచ్యూరిటీ తర్వాత కూడా పెట్టుబడిని కొనసాగించాలనుకుంటే మీరు పీపీఎఫ్ ఖాతాను 5 సంవత్సరాలు పొడిగించవచ్చు. అయితే దీని కోసం మెచ్యూరిటీ పూర్తి కావడానికి ఒక సంవత్సరం ముందు దరఖాస్తు చేసుకోవాలి.

నెలకు రూ. 5000 పెట్టుబడితో లాభం ఇలా

పెట్టుబడిదారుడు ప్రతి నెలా కేవలం రూ. 5000 ఆదా చేయడం ద్వారా రూ. 42 లక్షల నిధిని ఎలా కూడబెట్టుకోగలడు. దీన్ని లెక్కించే ముందు ఈ పథకంలో పెట్టుబడిపై 7.1 శాతం వడ్డీ ఇస్తారు. నెలకు రూ. 5000 డిపాజిట్ చేయడం ద్వారా ఒక సంవత్సరంలో రూ.60,000 పీపీఎఫ్ ఖాతాలో జమ చేస్తారు. అంటే 15 సంవత్సరాల్లో జమ చేసిన మొత్తం రూ.9,00,000 అవుతుంది. మీరు డిపాజిట్ చేసిన మొత్తంపై నిర్ణయించిన వడ్డీ రేటు ప్రకారం వడ్డీ రూ. 7,27,284, అంటే అప్పటి వరకు మీ డిపాజిట్ చేసిన ఫండ్ రూ.16,27,284. ఇప్పుడు మీరు ఈ ఫండ్‌ని 5-5 సంవత్సరాలు పొడిగిస్తే, మీ మొత్తం డిపాజిట్ చేసిన ఫండ్ కూడా తదనుగుణంగా పెరుగుతుంది. అంటే 10 ఏళ్లు అంటే 25 ఏళ్ల తర్వాత పొడిగిస్తే మీరు డిపాజిట్ చేసిన మొత్తంపై వడ్డీతో కలిపి మొత్తం రూ.42 లక్షల వరకు ఉంటుంది. ఈ 25 సంవత్సరాల కాలంలో మీరు పొందే వడ్డీ ఆదాయం రూ. 26,00,000 కంటే ఎక్కువగా ఉంటుంది.

రుణ సౌకర్యం

పీపీఎఫ్ స్కీమ్‌లో మీరు ఒకేసారి లేదా వాయిదాలలో పెట్టుబడి పెట్టే సదుపాయాన్ని పొందుతారు. ఈ పథకం ద్వారా అత్యవసర ఫండ్ ఉపసంహరణ కూడా ఒక సంవత్సరం మెచ్యూరిటీతో చేయవచ్చు. అయితే పెట్టుబడిదారులు మొత్తంలో 50 శాతం కంటే ఎక్కువ విత్‌డ్రా చేయలేరు. దీని కోసం నిర్దేశించిన షరతు ప్రకారం పెట్టుబడి వ్యవధి 6 సంవత్సరాలు పూర్తి కావాలి. మీరు 3 సంవత్సరాల పాటు పెట్టుబడి పెట్టిన తర్వాత మాత్రమే దీని కింద రుణం కూడా తీసుకోవచ్చు. మీరు పోస్టాఫీసుతో సహా దేశంలోని దాదాపు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల్లో పీపీఎఫ్ ఖాతాను తెరవవచ్చు. దీని కోసం భారతీయ పౌరుడిగా ఉండటం అవసరం.

# అనస్తీషియా వైద్యుడు... అడ్డగోలు వసూలు

- ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రిలో అవినీతి మత్తు
- మామూల్లు ఇస్తేనే మత్తుమందు ఇస్తా

**మంథని జనవరి 20 (నినాదం న్యూస్):**
స్వాతంత్ర్యం వచ్చి ఏళ్ళు గడుస్తున్నా పేదోడికి మాత్రం ఇంకా ఉచిత వైద్యం అందుకునే స్వేచ్ఛ స్వతంత్రం మాత్రం కానరానట్లుంది. నూతనంగా ఏర్పాటు చేసిన మాతా శిశు ఆసుపత్రిలో పేదలకు ఉచితంగా వైద్యం అందించేందుకు ఏర్పాటుచేసిన ప్రభుత్వ దావకానలో మత్తుమందు ఇచ్చే డాక్టర్ మామూళ్ల మత్తులో జోగుతున్నారు. మంథని మాత శిశు ఆసుపత్రిలో అక్రమ సంపాదన లక్ష్యంగా మత్తు డాక్టర్ మోహన్ రావు వ్యవహరిస్తున్నారు. వైద్యున్ని దేవుడుగా కొలిచే పేద ప్రజలు తన బాధ్యతను ధర్మంగా నిర్వహించాల్సిన వైద్యుడే డబ్బే పరమావధిగా వ్యవహరిస్తున్నాడు. ప్రసవం కోసం ఆసుపత్రికి వచ్చే పేద మహిళలు అని కనికరం




లేకుండా నిండు గర్భిణీలను చూడకుండా సుఖ ప్రసావం జరగాలంటే మత్తు ఇంజక్షన్ కోసం డబ్బులు ఇస్తేనే ఇంజక్షన్ ఇస్తానని దర్జాగా చెబుతుంటారు. మహిళల ఆపరేషన్ థియేటర్లోకి వెళ్ళాక మహిళల భర్తలతో బేర సారాలాడుతూ వైద్యాన్ని అమ్ముకుంటున్నాడు. మత్తు ఇంజక్షన్ ఇవ్వాలంటే తను అడిగినంత డబ్బు ఇవ్వాలని డిమాండ్ చేస్తాడు. మత్తు డాక్టర్ మాస్టర్ మైండ్ తో ఫోన్ పే గూగుల్ పే వద్దు అని నగదురుపేనా తీసుకుంటాడు. రాష్ట్ర ప్రభుత్వాలు మారిన లంచాలకు మరిగిన మత్తు డాక్టర్ వ్యవహార శైలిలో ఎలాంటి మార్పు లేకుండా అక్రమ సంపాదన ధ్యేయంగా దూసుకుపోతున్నాడు. చివరికి బాధితుడు ఫిర్యాదు చేయడంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. వేలుగులోకి రాని సంఘటన మరెన్నో ఉంటాయని స్థానికంగా చర్చించుకుంటున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని సామాన్యులకు ఉచితంగా వైద్యం అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉందని ప్రజలు వేడుకుంటున్నారు.

## నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

### -జి. వెంకటేశ్వర రెడ్డి



**రామగిరి జనవరి 20 ( నినాదం న్యూస్ ):**
శనివారం ఆయన రామగుండం-3 ఏరియాలోని ఓ.సి.పి-1, ఓ.సి.పి-2 ఉపరితల గనులను సందర్శించి నడుస్తున్న పనులను పరిశీలించారు.వారికి ఆర్జీ-3 జీ. ఎం శ్రీ ఎన్. సుధాకర రావు ఏరియాలో ఉత్పత్తి లక్ష్యాలను సాధించుట కొరకు తీసుకుంటున్న చర్యలను, చేపడుతున్న ప్రణాళికల గురించి వివరించారు.డైరెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించినటువంటి బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అలాగే మట్టి వెలికితీత(ఓ బి) ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని, అందుకు కావలసిన ప్రణాళికలను రూపొందించుకోవాలని, తగిన చర్యలను చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారులు ఎన్. రాధాకృష్ణ, కె. రాజేందర్, ప్రాజెక్ట్ ఇంజనీర్లు ఆర్ శ్రీనివాస్, ఎం. నాగరాజు, మేనేజర్లు ఉదయ్ హరిజన్, కె.వి. రామారావు ఇతర అధికారులు ఉన్నారు.

## బాలిక సంరక్షణపై సమావేశం



**ధర్మారం జనవరి 20 ( నినాదం న్యూస్) :**
మండలంలోని నంది మేడారం ప్రభుత్వ పాఠశాలలో శనివారం రోజు పేరెంట్స్ టీచర్స్ సమావేశం జరిగింది ఈ సమావేశంలో విద్యార్థుల పుస్తక పఠనం, విద్యార్థి ప్రగతి అనే విషయాలపై ప్రదర్శన నిర్వహించారు. లింగ బేధం సమానత్వం అనే అంశాలను వివరించారు బాలిక సంరక్షణ పై ప్రతిజ్ఞ చేయించారు అనంతరం విద్యా కమిటీ ఎన్నికలు నోటిఫికేషన్ పేరెంట్స్ లిస్టు విడుదల చేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజారామ్ ఉపాధ్యాయురాలు శ్రీదేవి మరియు విద్యార్థు ల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కనీస వేతనాల జీవోలు సవరించి నెలకు 26 వేలు ఇవ్వాలి

### -సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు



**సుల్తానాబాద్, జనవరి 20 (నినాదం న్యూస్):**
కనీస వేతనాల జీవోలు సవరించి నెలకు 26 వే లు వేతనం చెల్లించాలనిఅనిసిఐటియు జిల్లా కా ర్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు ప్రభుత్వాన్ని డి మాండ్ చేశారు.ఈ మేరకు రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ సమావేశం పూసల పెద్దమ్మ ఆల యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సిఐ టియు జిల్లా కార్యదర్శి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రైస్ మిల్లులో పనిచేస్తున్న కార్మికు ల కనీస వేతనాల జీవోలను గత పది సంవత్స రాల నుండి సవరించకుండా గత ప్రభుత్వం కాల యాపన చేసిందని, దీనితో రైస్ మిల్లు కార్మికుల వేతనాలు సరిపోక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని,ఇప్పుడు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్ర భుత్వమైన కనీస వేతనాల జీవోలను సవరించి నెలకు 26 వేలు వేతనం గా ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా వలస కార్మికులను నిరోధిం చి, స్థానికులకు ఉపాధి కల్పించాలని అన్నారు, పని భద్రత కల్పించాలని,చట్టం ప్రకారం పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు అమలు చేయాలని అన్నా రు, అదేవిధంగా కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, గత కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చే యాలని,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల మీద రాబోయే రోజుల్లో జాతీయ స్థాయిలో అన్ని కార్మిక సంఘా లు దేశవ్యాప్త ఉద్యమానికి సిద్ధం అయ్యాయని, ఆ పోరాటంలో రైస్ మిల్లు ఆపరేటర్ కార్మికులం దరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చే శారు.ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అ ధ్యక్షులు కట్టెకోల రాజు, అధ్యక్షులు తాండ్ర అం జయ్య,నాయకులు నమ్మాన్ల బ్రహ్మచారి, పూసా ల సంపత్, బండారి స్వామి,బండారి తిరుపతి, వెంకటేష్,శేఖర్, శంకర్,రాజమౌళి, తిలక్,రవీం దర్,రాజేశం పాల్గొన్నారు.

## తెలుగు బోధించే ఉపాధ్యాయుని నియమించాలని వినతి




**మంథని జనవరి 20(నినాదం న్యూస్) :**
మంథని మండలం ఎక్లాస్ పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాద్యాయున్ని నియమించాలని విద్యకమిటి అధ్యకుడు సమ్మయ్య శనివారం ఏం ఈ ఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ పాఠశాల లో 2018 నుండీ తెలుగు బోధించే వాళ్లు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. త్వరలో పదవ తరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో తెలుగు సబ్జెక్ట్ లో వెనుకబడే ప్రమాదం ఉందన్నారు. వెంటనే ఉపాద్యాయున్ని నియమించాలని కోరారు.

## డిజిటల్ విద్య ద్వారా బోధనతో పరిజ్ఞానం

**రామగిరి జనవరి 20 (నినాదం న్యూస్)**
రామగిరి రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో లెర్నింగ్ ఇంటరాక్టివ్ ప్యానల్(డిజిటల్ పెద్ద టీవీ) ను శనివారం ఆమె ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేగోలపు సదానందం అధ్యక్షతన ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశం జరగగా, ముఖ్య అతిథిగా సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు హాజరయ్యారు. పాఠశాల ప్రగతి, విద్యార్థుల అభ్యసనపై సమగ్రంగా చర్చించి, భవిష్యత్ ప్రణాళికలను రూపొందించడం జరిగింది. బాల్య వివాహాల నిషేధంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది. పాఠశాల విద్యార్థులచే నిర్వహించిన సృజనాత్మక కృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి మన ఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు ఇంటరాక్టివ్ లెర్నింగ్ ప్యానెల్ మంజూర్ అయ్యిందని సర్పంచ్ తెలిపారు నూతన పాఠశాల యాజమాన్య కమిటీ ఎలక్షన్ కు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. జనవరి 26 గణతంత్ర దినోత్సవ సందర్భంగా పిల్లలకు బహుమతులు అందజేయుటకు కావలసిన రూ,5వేల నగదును అందించుటకు ముందుకు వచ్చిన శ్రీ విశ్వేశ్వర యూత్ అసోసియేషన్ సభ్యులకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు పాఠశాల ప్రతి గదిలో గోడ గడియారంను బిగిస్తామని సర్పంచ్ పల్లె ప్రతీమ పీవీరావు హామీ ఇచ్చారు ఈ



కార్యక్రమంలో పాఠశాల ఎస్.ఎం.ఎస్ వైస్ చైర్మన్ కొమలత, ఎస్ఎండీసీ మెంబర్ పీవీరావు, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర పై అవగాహన సదస్సు

**సుల్తానాబాద్, జనవరి 20 (నినాదం న్యూస్):**
వికాసిత భారత్ సంకల్పయాత్ర పై అవగాహన సదస్సు సుల్తానాబాద్ లో నిర్వహించారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆవిష్కరిం చిన వికాసిత భరత్ సంకల్ప యాత్రలో భాగంగా ప్రచార రథంలో ఎల్ఈడి స్క్రీన్ ద్వారా పథకా ల వీడియోలను ప్రజలు వీక్షించారు. ఈ కార్య క్ర మానికి బిజెపి నాయకులు జాడి బాలరెడ్డి ము ఖ్య అతిథిగా హాజరై కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి న సంక్షేమపథకాలనుప్రజలకు వివరించారు. తె లంగాణలో బీమా సురక్ష,బీమాయోజన,ద్వారా రెండు లక్షల ఇన్సూరెన్స్,పీఎంసహాయనిధి ద్వా రా రైతులకు సంవత్స రానికి 6వేల రూపాయ లు అందిస్తున్నారు. ఉపాధి హామీ పథకం ద్వా రా నేరుగా వారి ఖాతాలో కూలి వేతనం జమ అవుతున్నాయి.ఆయుష్మాన్భారత్ పథకం ద్వా రా ఐదు లక్షల రూపాయలు ఉచితంగా వైద్య సదుపాయం ప్రధాన మం త్రి మోడీ అందిస్తున్నా రు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ నిర్వహ ణ ప్రధానమంత్రి నిధులతో కొనసాగుతున్నాయి . పీ ఎం విశ్వకర్మ యోజన ద్వారా అర్హులైన 18 కులస్థులకు వృత్తి పనులు చేసుకోవడానికి మూ డు లక్షల రూపాయలు వారి ఖాతాలలో జమ అ వుతుంది అని,కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజ లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా వివిధ శాఖలకు చెందిన వైద్య శాఖ అధికారులు డాక్టర్.చంద్ర శేఖర్,డాక్టర్.శ్రీజ,ఉద య,సిందుజ,నోడల్ అధి కారి హరికృష్ణ వ్యవ సాయశాఖ అధికారులు



ప్రజలకు అవగాహన క ల్పించి క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కా ర్యక్రమములో బిజెపి పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు,జూలపల్లి మండల అధ్యక్షులు మహే ష్ పటేల్,ప్రధాన కార్యదర్శులు గజబింకర్ పవ న్,గుడ్ల వెంకటేష్, ఉపాధ్యక్షులు ఎనగందుల సతీష్, చిట్టవేని సదయ్య, కొమురయ్య,మనో హర్,అశావర్కర్స్ సరస్వతి,శారద,రమాదేవి, స్వప్న, సుగుణ, రమా,వసంత,కోమల,సుజాత, స్వరూప,స్వప్న, రమా,మరియమ్మ అధిక సం ఖ్యలో ప్రజలు పాల్గొన్నా రు.

## మానేరు వాగును సందర్శించిన మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్ల బృందం

**సుల్తానాబాద్, జనవరి 20 (నినాదం న్యూస్):**
గట్టపల్లి మానేరువాగును మున్సిపల్ కమిషనర్ తాటి మల్లికార్జున్ గౌడ్ తోపాటు కౌన్సిలర్ల కూ కట్ల గోపి,గాజుల లక్ష్మి రాజమల్లు,అనమాల అ రుణ బాబురావు లు సందర్శించారు. ఈ మేరకు శనివారం మండలంలోని గట్టేపల్లి గ్రామంలోని సుల్తానాబాద్ మున్సిపాలిటీ త్రాగునీరు అందిం చే మానేరు వాగును కమిషనర్ మల్లికార్జున్ కౌ న్సిలర్ల కూకట్ల గోపి,గాజుల లక్ష్మిరాజమల్లు, అ రుణ బాబు రావు బృందం సందర్శించి పైప్ లైన్ లీకేజీలను పరిశీలించారు. ఈ సందర్భంగా వా రు మాట్లా డుతూ పట్టణాన్ని పట్టిపీడిస్తున్న త్రా గునీటి సమస్యను తీర్చడమే లక్ష్యంగా మానేరు వాగును సందర్శించామని,రాబోయే వేసవి కా లం దృశ్య ప్రజలు త్రాగునీటి కి ఇబ్బందులు లే కుండా ఇప్పటినుండే ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చే సి,పైప్ లైన్ మరమ్మత్తులు చేయడం జరుగు తుందని పేర్కొన్నారు.



### మహిళా సాధికారతకు

## ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలి

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- జాతీయ మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా అధికారుల సంతకాల సేకరణ
- మహిళా సాధికారత గోడ ప్రతులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**సుల్తానాబాద్,జనవరి 20 (నినాదం న్యూస్):**
ప్రతి మహిళ సాధికారత సాధించే అంశంలో ప్ర తి ఒక్కరూ తమ వంతు మద్దతు అందించాల ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్అన్నారు. స మీకృత జిల్లా కలెక్టరేట్ లో ఈ నెల 24న నిర్వ హించు జాతీయ బాలికాదినోత్సవం సందర్భంగా మహిళా, శిశు,వికలాంగుల,వయోవృద్ధుల సంక్షే మ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ లు జే. అరు ణశ్రీ, శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పాల్గొని త మ వంతు పూర్తి మద్దతు తెలుపుతూ సంతకం చేశారు. అనంతరం మహిళా సాధికారత, బాలి కా దినోత్సవం, బేటి బచావో బేటి పడావో గోడ ప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సంతకా ల సేకరణ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికా రి రౌఫ్ ఖాన్,డి.ఆ ర్.డి. ఓ.




శ్రీధర్,డి.పి. ఓ. చం ద్రమౌళి,కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్,తహశీల్దార్లు, ఇతర జిల్లా అధికా రులు, డి.హెచ్.ఈ. డబ్ల్యూ. కో ఆర్డినేటర్ ద యా అరుణ, జెండర్ స్పెషలిస్ట్ జే.సుచరిత, సి.హెచ్. స్వప్న, ఫైనాన్స్ లిటరసీ స్పెషలిస్ట్ ఎస్.సంధ్యా రాణి, అకౌంటెంట్ ఎం. స మత, తదితరులు పాల్గొని సంతకాలు చేశారు.

## పగిలిన పైప్ లైన్ చెరువుల వలె మారిన పంట పొలాలు

- నష్టపోయిన రైతులని ఆదుకోవాలి
- సర్పంచ్ గంట పద్మ వెంకటరమణారెడ్డి



**రామగిరి జనవరి 20 (నినాదం న్యూస్):**
రామగిరి మండలం, కల్వచర్ల గ్రామంలోని 2 టిఎంసి ఎల్లంపల్లి పైప్ లైన్ పగలడంతో విచ్చలవిడిగా నీరు పంట పొలాల్లోకి చేరి రైతుల పంట పొలాలకు నష్టం జరిగిందని రైతులు వాపోయారు పంట పొలాలను సర్పంచ్ గంట పద్మ వెంకటరమణారెడ్డి సందర్శించి సంబంధిత డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు ఫోన్ ద్వారా తెలియజేశారు పంట పొలాలకు నష్టం జరిగిందని వాటికి నష్టపరాలు ఇవ్వాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ని కోరారు వెంటనే పైప్ లైన్ మరమ్మతులు చేసి నష్టపోయిన రైతుల ని ఆదుకోవాలని సర్పంచ్ కోరారు.

## ఈస్గాం శివ మల్లన్న ఆలయ శుద్దీకరణ



**సిర్పూర్, జనవరి 20(నినాదం న్యూస్):**
భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు సిర్పూర్ నియోజకవర్గం కాగజ్ నగర్ మండలంలోని పురాతన ఈస్గాం శివ మల్లన్న ఆలయంలో శనివారం ఉదయం ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, భాజపా కార్యకర్తలు ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ జనవరి 22వ తేదీన అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరుగనుందని, అంతకు పూర్వమే అన్ని ఆలయాల్లో శుద్ధికరణ నిర్వహించాలని మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు.జనవరి 22వ తేదీ అయోధ్య నగరిలో జరిగే విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని ప్రజలందరూ టీవీల్లో ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించాలని, అదే రోజు సాయంకాలం పూట ఐదు దీపాలను శ్రీరామ జ్యోతులుగా వెలిగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా భాజపా అధ్యక్షులు డా.కొత్తపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ధోనీ శ్రీశైలం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారయణ, మండల అధ్యక్షులు రణ్వీర్ బిశ్వాస్, ఎంపిటిసి బికాస్ ఘరామి, సర్పంచ్ లు పుల్ల అశోక్, దోతుల శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి సమీర్ గుప్తా, మాజీ ఎంపిటిసి అమనగంటి సాంబయ్య, పిర్సింగుల తిరుపతి, లోనారె రవీందర్, తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసులకే ఎంపీ టికెట్లు ఇవ్వాలి

**ఆదిలాబాద్ జనవరి 20(నినాదం న్యూస్):**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసీలలో 9 తెగలకు మాత్రమే ఆదిలాబాద్ ఎంపీ టికెట్ ని కేటాయించాలని ఇతర రాష్ట్రాలకు ఎన్ని వలస వచ్చిన లంబాడాలకు టికెట్లు కేటాయిస్తే , ఆదివాసుల ప్రతాపం చూపిస్తామని అన్ని రాజకీయ పార్టీలకు హెచ్చరిస్తున్నామని తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య, ఉమ్మడి జిల్లా కార్యదర్శి మంద మల్లేష్ అన్నారు. నిర్మల్ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇప్పటికే అన్ని శాఖలలో వలసవాద లంబాడ ల పెత్తనం తో ఆదివాసులు తీవ్రనష్టం జరుగుతుందని, ఎస్టీ జాబితా వలస వాద లంబాడలను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. బిజెపి,కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఆదివాసీలకు టికెట్లు కేటాయించుకుంటే తగిన బుద్ధి చెబుతామన్నారు. అమాయక ఆదివాసులను ఆసరా చేసుకొని లంబాడాలు దోసుకుంటున్నారని, ముధోల్ ఏరియా నుండి ఎంపి టికెట్ కు ప్రచారం చేసుకుంటున్నా వలసవాది మహారాష్ట్రకేని లంబాడాలను తీసుకువచ్చి తండాలు ఏర్పాటు చేసి ఎస్టీ సర్టిఫికెట్లు ఇప్పించిన సందర్భాలు ఉన్నాయని, తండాలు తయారుచేసి ఓటు బ్యాంకు పెంచుకుంటూ, రాజకీయంగా బలపడేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అలాంటి వారికి టిక్కెట్లు ఇవ్వొద్దని రాజకీయ పార్టీలకు తెలియజేస్తున్నమన్నారు. ఆదివాసి తెగలల్లో గోండు, నాయక్ పోడు, కోలాం,కోయ,తోటి, ప్రధాన్,అంధ్,మన్నేవార్,చెంచు, ఎవరికి ఇచ్చిన ఉమ్మడిగా సపోర్ట్ చేసి గెలిపించుకుంటామని, లంబాడాలకి ఇస్తే మాత్రం తిరుగుబాటు చేయక తప్పదని అన్నారు. ఈ సమావేశంలో తుడుందెబ్బ నిర్మల్ జిల్లా అధ్యక్షులు సాకి లక్ష్మణ్. వర్కింగ్ ప్రెసిడెంట్ సుంచు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శిలు సురపు సాయన్న, బొసని రాజేశ్వర్, రాజుల నారాయణ, సభ్యులు పోతురాజు శ్రీనివాస్, లోలం గంగాధర్, సుంకరి సాయన్న, ప్రవీణ్, భీమేష్,వెంకురు శ్రీనివాస్, లింగల శ్రీనివాస్ ఉన్నారు

# సర్కారు వైద్యంపై.. నినాదం నిఘా





- పల్లె దవఖానాలను తనిఖీ చేసిన డిఎంహెచ్వో మాలతి
- నినాదం కథనంతో ఉలిక్కిపడ్డ వైద్య బృందం
- నినాదం వార్తతో వైద్యుడికి మెమోజారీ

కారేపల్లి, జనవరి 20 (నినాదం న్యూస్): కారేపల్లి : వేళల్లో జీతాలు.. తాము వచ్చినప్పుడే వైద్యం అంటూ నిర్లక్ష్య ధోరణితో అవలంబిస్తున్న పల్లె దవఖానాలపై నినాదం నిఘా వేసింది. మండలంలోని ప్రభుత్వ వైద్యశాలలో లోటుబాట్లపై నినాదం వరుస కథనాలు రాసి, కథనాలతో నిజం నిగ్గు తేల్చడంతో జిల్లా వైద్యాధికారులు పల్లె దవఖానాలపై కన్నేశారు.

ఆది నుంచి అంతంత మాత్రమే..

సర్కారు వైద్యం దూర ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు అందడం లేదని తెలిసిన సర్కారు పల్లె పల్లెనా పల్లె దవాఖాన అవకాశాలను ఏర్పాటు చేసింది. లక్ష్యం ఘనంగా ఉన్న అమలులో మాత్రం కొన్ని పల్లె దావఖాన ల వైద్యులు నిర్లక్ష్యంతో అబాసుపాల వుతుంది. లక్ష్యం నెరవేరకపోవడంతో వేల నుంచి మొదలు లక్షలు ప్రభుత్వం ఖర్చు చేస్తూ ఉండటంతో వాటి ఫలాలు నిరుపేద ప్రజలకు అందడం లేదు. వీటన్నిటిని పరిగణలోకి తీసుకున్న కారేపల్లి నినాదం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. నిర్లక్ష్యపు ధోరణి అవలంబిస్తున్న పల్లె దావఖాన లపై కథనాలు ఇచ్చింది. ఈ కథనాలతో జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారుల బృందం దవఖానాల పనితీరుపై తనిఖీలు చేపట్టింది..

**నిర్లక్ష్యం వహిస్తే సస్పెండ్ చేస్తాం: డిఎంహెచ్వో మాలతి..**

ఈనెల 20న పల్లె దవాఖానాకు జ్వరం వచ్చిందా అనే కథనాన్ని నినాదం ఇవ్వటంతో వివరాలు పరిశీలించిన డిఎంహెచ్వో మాలతి శనివారం కారేపల్లి పీహెచ్సీ, గాంధీనగర్, బస్వాపురం పల్లె దవఖానాలను తనిఖీ చేపట్టారు. పల్లె దావఖాన బస్వాపురం వైద్యుడు రంజిత్ పై డీఎంహెచ్ఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయపాలన పాటించకుండా ఏ ఒక్క వైద్యులు నిర్లక్ష్యం వహించిన సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. ఉదయం, సాయంత్రం సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. నినాదం లో వచ్చిన కథనంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సాయంత్రం ముందుగానే తాళం వేసి వెళ్ళటంపై రంజిత్ కు మేమో జారీ చేసినట్లు మండల వైద్యుడు సురేష్ కుమార్ తెలిపారు..

# రహదారి నిబంధనలు తప్పకుండా పాటించాలి

- నేటి నుండి జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు
- పటాన్చెరువు డిఎస్పి పురుషోత్తం రెడ్డి




**సంగారెడ్డి ప్రతినిధి జనవరి 24 (నినాదం న్యూస్):** రహదారి నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని పటాన్చెరువు డిఎస్పి పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా రహదారి భద్రత నిబంధనలు పాటించండి హీరో అవ్వండి అనే నినాదంతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమాన్ని పటాన్చెరు డిఎస్పి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పీ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ రహదారిపై ప్రయాణం చేసేటప్పుడు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. సిటు బెల్ట్, హెల్మెట్ ధరించాలని అన్నారు. ఆర్టీఏ రాజ్ మొహమ్మద్ మాట్లాడుతూ వాహన చోదకులు రోడ్డు ప్రయాణం గురించి అవగాహన కల్పించడానికి భద్రతా మాసోత్సవాలు చేపట్టినట్లు తెలిపారు. తల్లితండ్రులు,కాలేజి లెక్చర్లు, ప్రిన్సిపాల్ పిల్లలకు రోడ్డుపై ప్రయాణం పై తగిన అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు సహకరించాలని తెలిపారు.కార్యక్రమంలో పటాన్చెరు ఆర్టిఏ రాజ్ మహమ్మద్ ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ రెడ్డి ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నికల హడావుడి

- శనివారం ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన అధికారులు
- ఈ నెల 29న ఎన్నికలు..
- గ్రామాలలో రాజకీయ రంగు పులుముకోనున్న ఎన్నికలు...?



**కోదాడ,జనవరి 20 (నినాదం న్యూస్) :** ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల నిర్వహణ కమిటీ ఎన్నికల హడావిడి ప్రారంభమైంది. ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించడంతో విద్యాశాఖ అధికారులు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఈ మేరకు శనివారం నోటిఫికేషన్ జారీ చేసారు. ఈ నెల 29న ఎన్నికలను నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వ యాజమాన్యంలో నిర్వహిస్తున్న అన్ని పాఠశాలలకు స్థానిక సంస్థలు, ప్రభుత్వ, మోడల్ స్కూల్స్, కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలు, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలు, అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఈ ఎన్నికలు నిర్వహించనున్నారు. 1వ తరగతి నుండి 8వ తరగతి చదివే విద్యార్థుల తల్లిదండ్రులచే ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం పాఠశాల యాజమాన్య కమిటీలకు ఈ నెల 29న ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో జిల్లావిద్యాశాఖ అధికారులు సైతం ఆయా మండలాల ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. శనివారం ఉదయం 10గంటలకు నోటిఫికేషన్ జారీ చేసి ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల నోటీస్ బోర్డులపై తల్లిదండ్రులజాబితాను మద్యాహ్నం 2 గంటలకు ప్రదర్శించారు. 22, 23నజాబితాలపై అభ్యంతరాలను స్వీకరిస్తారు. ఉదయం 9 గంటల నుండిసాయంత్రం 4 గంటల వరకు అభ్యంతరాల ఫిర్యాధులను అందజేయాల్సి ఉంటుంది. ఈ నెల 24న తల్లిదండ్రుల తుది జాబితాను, ఉదయం 11గంటలకు ప్రదర్శిస్తారు. ఈ నెల 29న ఎస్ఎంసి సభ్యుల ఎన్నిక, నూతన ఎస్ఎంసిల ఏర్పాటు ఉదయం 7 గంటల నుండి మద్యాహ్నం 1 గంటలవరకు జరుగుతుంది. అదే రోజున నూతన ఎస్ఎంసి సభ్యులచే చైర్మన్ వైస్ చైర్మన్ల ఎన్నిక జరుగుతుంది. మద్యాహ్నం 2 గంటలకు ఎస్ఎంసితొలి సమావేశాన్ని నిర్వహించాలని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. దీంతో విద్యాశాఖ అధికారులు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. పాఠశాలల్లో విద్య ముగించుకున్న విద్యార్థుల తల్లిదండ్రులే ఇంకా కమిటీల్లో కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో నూతన కమిటీల ఎన్నికలకు ప్రభుత్వం చర్యలు చేపట్టిం ది. ఇదిలా ఉండగా 1-8తరగతుల్లో ప్రతి తరగతి నుండి ముగ్గురు సభ్యులను విద్యార్థుల తల్లిదం డ్రులు ఎన్నుకుం టారు. ఇద్దరు మహిళ లు తప్పనిసరిగా ఉండాలి.ఎన్నిక ఏకగ్రీ వం కాకపోతే చేతులెత్తే పద్ధతిలో ఎన్నిక నిర్వహిస్తారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సభ్యుడి గా ఉంటాడు. అంతే కాకుండా స్థానిక కార్పోరేటర్, వార్డు సభ్యులు, అంగన్వాడీ కార్యకర్త, హెల్త్ వర్కర్,మహిళా సమాఖ్య అధ్యక్షులు, స్వచ్ఛంధ సంస్థల నుండి ముగ్గురికి తక్కువకాకుండా ఎంఈవో కోఆప్షన్ మెంబరన్ను ఎంపిక చేస్తారు. ప్రైమరీ పాఠశాలల్లో 15 మంది, అప్పర్ ప్రైమరీ పాఠశాలల్లో 21 మంది సభ్యులు ఉంటారు. ఎన్నికై న సభ్యులు చైర్మన్, వైస్ చైర్మన్లను ఎన్నుకుం టారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఓటింగ్ నిర్వహిస్తారు. కేవలం పాఠశాల అభివృద్ధిలో భాగంగా నిర్వహించే ఎన్నికలు కాబట్టి రాజకీయాలకు తావు లేకుండా పాఠశాల అభివృద్ధికి దోహదాపడే వ్యక్తుల కు అవకాశం ఇస్తే బాగుంటుందని యువత అంటున్నారు.

## లైవ్ టెలికాస్ట్‌తో
# శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట

**చింతపల్లి ,జనవరి 20 ( నినాదం న్యూస్):** శ్రీరాముని జన్మభూమి అయోధ్య నగరంలో ఈ నెల 22న జరగనున్న శ్రీ బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు తిలకించడానికి బజరంగ్ దళ్ కమిటి,శివాలయం కమిటీ ఆధ్వర్యంలో ప్రొజెక్టర్ ద్వారా లైవ్ టెలికాస్ట్ చేయడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు బజరంగ్దళ్ మండల అధ్యక్షుడు సోమరాజు ప్రదీప్ తెలిపారు.మండల కేంద్రంలో శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈ నెల 22 సోమవారం రోజున ఉదయం 10.00 గంటలకు శివాలయం వద్ద లైవ్ టెలికాస్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయం వద్ద శ్రీ సీతారామచంద్రులకు విశిష్ట అభిషేకం షోడశోపచార పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం 1.00 గంటకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు.అన్నదాత వైష్ణవ్ మనోహర్-యశోద, ప్రోజెక్టర్ లైవ్ టెలికాస్ట్ దాత ఎర్ర.సుశీల వెంకటయ్య,భీనమోని వెంకటయ్య-లింగమ్మ దంపతులచే పెండల్స్ ,లైటింగ్ ఏర్పాటు చేయడానికి సహకరించిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పూర్తిగా దాతల సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో బాగంగా ఈ నెల 23న ఉదయం 8.00 గంటలకుశివాలయం నుంచి ఎక్స్ రోడ్డు వరకు నిర్వహించనున్న బైక్ ర్యాలీ కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## దళిత వాడల్లో పర్యటించిన టిపిసిసి కార్యదర్శి పెర్క శ్యామ్

**మంచిర్యాల ప్రతినిధి జనవరి 20 (నినాదం న్యూస్):** రానున్న ఎంపి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా జైపూర్ మండలంలోని దళిత వాడల్లో పెద్దపల్లి పార్లమెంట్ నాయకులు,టిపిసిసి కార్యదర్శి పెర్క శ్యామ్ శుక్రవారం రాత్రి విస్తృతంగా పర్యటించారు.చెన్నూరు నియోజకవర్గం,జైపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో దళిత కాలనికి వెళ్లి స్థానిక ప్రజలతో చర్చించి స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తు ఏమైనా సమస్యలు ఉంటే తనకు నేరుగా తెలిపినట్లైతే సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.స్థానికంగా ప్రజల మధ్య ఉండే వ్యక్తిగా పేరుగాంచిన యువ నాయకుడైన పెర్క శ్యామ్ కు కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపి గా అవకాశం ఇవ్వాలని ఆయనను బలపరుస్తు పెద్ద ఎత్తున నినాదలు చేసారు.ఈ సందర్భంగా రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఆయన గెలుపుకు అందరం కృషి చేస్తామన్నారు.




# అందాల ఆరబోతలో కృతిసనన్



హిందీ పరిశ్రమలో ఇప్పుడు అగ్ర నటీమణుల్లో వున్న కృతి సనన్ అందాల ఆరబోతలో ముందున్నది. తన అందచందాలతో కుర్రాకరును పిచ్చెక్కిస్తోంది. మొదటి సినిమా తెలుగు సూపర్ స్టార్ మహేష్ బాబు పక్కన '1: నేనొక్కడినే' సినిమాలో కథానాయికగా నటించింది. కృతి సనన్ ఆ తరువాత మరొక్క తెలుగు సినిమా మాత్రమే చేసింది. తరువాత హిందీ పరిశ్రమకి వెళ్ళిపోయింది. గత సంవత్సరం కృతి సనన్ హిందీ సినిమాలు మూడు విడుదలయ్యాయి. అందులో అల్లు అర్జున్, త్రివిక్రమ్ కాంబినేషన్ లో వచ్చిన 'అల వైకుంఠపురంలో' సినిమాని హిందీలో 'షెహ జాద' అనే పేరు మీద రీమేక్ చేశారు. ఇందులో కార్తీక్ ఆర్యన్ కథానాయకుడు. ఈ సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర నడవలేదు. తరువాత తెలుగు నటుడు ప్రభాస్ తో పాన్ ఇండియన్ సినిమాగా 'ఆదిపురుష్' లో సీతామాతగా కృతి సనన్ చేసింది. కానీ ఈ సినిమాకి వచ్చినన్ని విమర్శలు ఇంకే సినిమాకీ రాలేదేమో అనిపిస్తుంది. తరువాత 'గణపత్' అని ఇంకో సినిమా విడుదలైంది. టైగర్ ష్రాఫ్ ఈ సినిమాలో రెండు పాత్రల్లో కనపడితే, కృతి సనన్ కథానాయికగా నటించింది. ఇందులో లెజెండరీ నటుడు అమితాబ్ బచ్చన్ ఒక ప్రత్యేక పాత్రలో కనిపిస్తారు. అయినా ఈ సినిమా కూడా బాక్స్ ఆఫీస్ దగ్గర చతికల బడింది. కానీ సంతోషకరమైన వార్త ఏంటంటే, గత సంవత్సరం జాతీయ అవార్డు అందుకుంది



## విజయ్ సరసన తృప్తి దిమ్రి ?

లైగర్ డిజాస్టర్ తర్వాత రౌడీ హీరో విజయ్ దేవరకొండ ఓ సాలిడ్ సక్సెస్ కోసం ఎంతగానో ప్రయత్నిస్తున్నాడు. గత ఏడాది వచ్చిన 'ఖుషి' ఆ రేంజ్ సక్సెస్ ని అందించలేకపోయింది. ఫ్యామిలీ లవ్ ఎంట్టంల్గ÷నర్ గా రూపొందిన ఈ చిత్రం బాక్స్ ఆఫీస్ వద్ద ఫరవాలేదనిపించింది. కానీ రౌడీ హీరో నుండి ఫ్యాన్స్ మాత్రం బ్లాక్ బస్టర్ ఆశిస్తున్నారు. అందుకే ఈసారి పవర్ఫుల్ పోలీస్ పాత్రతో ప్రేక్షకులు ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. విజయ్ దేవరకొండ ప్రస్తుతం రెండు సినిమాలకు కమిట్ అయ్యాడు. అందులో జెర్సీ మూవీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి ప్రాజెక్ట్ ఒకటి. ఇందులో విజయ్ దేవరకొండ కానిస్టేబుల్ పాత్రలో కనిపించనున్నాడు. ఇక ఈ సినిమాలో విజయ్ దేవరకొండ సరసన శ్రీ లీలను హీరోయిన్గా తీసుకున్నారు. ఎప్పుడో మొదలవ్వాల్సిన ఈ మూవీ షూటింగ్ శ్రీ లీల వల్లే ఆలస్యం అయ్యింది. శ్రీలీలా వరుస సినిమా షూటింగ్స్ తో బిజీగా ఉండడంతో ఈ ప్రాజెక్టు కోసం డేట్స్ కేటాయించలేకపోయింది. దాంతో ఈ ప్రాజెక్టు సెట్స్ పైకి వెళ్లకుండా వాయిదా పడుతూ వచ్చింది. ఈ క్రమంలోనే విజయ్ దేవరకొండ సినిమా నుంచి శ్రీలీల తప్పుకుందని, తన ప్లేస్‌లో రష్మిక మందనని తీసుకున్నారని ఆ మధ్య వార్తలు వచ్చాయి. కానీ అందులో ఎలాంటి వాస్తవం లేదని మూవీ టీం క్లారిటీ ఇచ్చింది.

## పెళ్లి చేసుకోబోతున్న సొనారికా

సొనారిక భడోరియా 'మహాదేవ్' అనే పౌరాణిక సీరియల్ లో శివుడు భార్య పార్వతి పాత్రలో కనిపించి టీవీ ప్రేక్షకులకు ఎంతో సుపరిచితం అయింది. ప్రతి ఇంట్లోనూ ఆమె పేరు తెలియని వారుండరు అంటే అతిశయోక్తి కాదు, ఎందుకంటే ఆ పౌరాణిక సీరియల్ అంతగా విజయం సాధించింది. ఆ తరువాత సొనారిక తెలుగు సినిమా ప్రేక్షకులకి కూడా పరిచయం అయింది. మంచు విష్ణు, రాజ్ తరుణ్ నటించిన 'ఈడో రకం ఆడో రకం' సినిమాలో సొనారిక ఒక కథానాయకురాలిగా నటించింది. అంతకు ముందు నాగ శౌర్య కథానాయకుడిగా నటించిన 'జాదూగాడు' సినిమాతో కథానాయకురాలిగా తెలుగు తెరకి పరిచయం అయింది. బెల్లంకొండ శ్రీనివాస్ కథానాయకుడిగా నటించిన 'స్పీడున్నోడు' సినిమాలో కూడా కథానాయకు రాలిగా నటించింది. కానీ ఆ తరువాత ఎందుకో ఆమెకి తెలుగులో అంతగా అవకాశాలు రాలేదు, మళ్ళీ ముంబై వెళ్ళిపోయింది. 2022లో సోనారిక తన ప్రియుడు, వ్యాపారవేత్త అయిన వికాస్ తో నిశ్చితార్థం చేసుకుంది, కానీ వివాహం ఎప్పుడు చేసుకుంటుంది అనే విషయం మాత్రం అప్పుడు చెప్పలేదు. అయితే ఇప్పుడు తాజా సమాచారం ప్రకారం, ఆమె తన వివాహం ఫిబ్రవరి 18న చేసుకోబోతున్నట్టుగా తెలుస్తోంది. అప్పుడెప్పుడో నిశ్చితార్థం చేసుకున్న సోనారిక పెళ్లి ఇప్పుడు చేసుకోవాలని అనుకోవడం ఆసక్తికరం. అయితే వాళ్ళిద్దరి సామాజిక మాధ్యమాల్లో ఈ ఇద్దరూ కలిసి వున్న ఫోటోలు చాలానే పోస్ట్ చేస్తున్నారు.







